ముహూర్తం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయణం, హేమంత ఋతువు, మార్గశిరమాసం; తిథి: అమావాస్య తె.5.52 వరకు; నక్షత్రం: మూల మ.3.12 వరకు, అనంతరం పూర్వాషాఢ; అమృతకాలం: ఉ.8.24 నుండి 10.15 వరకు; వర్జ్యం: మ.1.30 నుండి 3.12 వరకు, తదుపరి రా.1.35 నుండి 3.19 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.36 నుండి 8.04 వరకు; రాహుకాలం: ఉ.9.00 నుండి 10.30 వరకు; యమగండం: మ.1.30 నుండి 3.00 వరకు

Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com — Journalism first!

సంపుటి: 63 • సంచిక: 357 • శనివారం 5 జనవరి 2019 • విజయవాడ * పేజీలు: 14 • వెల: 5.00 • Published from: Vijayawada | Kurnool | Hyderabad | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Suryapet | Anantapur | Nellore | Nizamabad




ఎన్ఐఏకు కోడి కత్తి కేసు

• హైకోర్టు ఆదేశం

అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనేత వై.ఎస్. జగన్మోహనరెడ్డిపై విశాఖ విమానాశ్రయంలో జరిగిన కోడి కత్తి దాడి కేసు దర్యాప్తు బాధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ)కు అప్పగిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దాడి కేసు దర్యాప్తు బాధ్యతలను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఎకు అప్పగించాలంటూ వైఎస్సార్‌సీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచారించింది. జస్టిస్ ఎస్వీ భట్, జస్టిస్ కొంగర విజయలక్ష్మితో కూడిన ధర్మాసనం జగన్ కేసు విచారణ చేపట్టగా కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఎకు అప్పగించినట్లు పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1న 2వ పేజీలో...

ఆ ముగ్గురే అడ్డుపడుతున్నారు!



తూర్పుగోదావరి జిల్లాలో జన్మభూమి- మా వూరు కార్యక్రమంలో సీఎం

అరాచకాలు సహించను

• డీప్ వాటర్ పోర్టు అధినేతకు నోటీసులివ్వాలని సీఎం ఆదేశాలు • ముక్కుపిండి పన్ను బకాయిలు వసూలు చేయాలని హుకుం • కేవీరావుకు వత్తాసు పలికిన అధికారులను వదిలేది లేదని హెచ్చరిక 3

ఐనా నష్టం లేదు!

• బీజేపీకి డిపాజిట్లు రావు • మోడీ, కేసీఆర్ ఇద్దరూ జగన్ జపం చేస్తున్నారు • రాష్ట్రంపై మోడీ కక్ష • కేంద్రంపై పవన్ పోరాడాలి • తూర్పుగోదావరి జిల్లా జన్మభూమిలో ముఖ్యమంత్రి చంద్రబాబు

కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి: దేశాన్ని దివాళా తీయించిన మోడీ నాయకత్వంలో బిజెపికి రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. ఏపీతో ఏ విషయంలోనూ పోటీపడలేని కేసీఆర్ తనకేదో గిఫ్ట్ ఇస్తానంటున్నారంటూ ఎగతాళి చేశారు. కోడికత్తి పార్టీకి మద్దతిస్తూ మోడీ, కేసీఆర్ ఇద్దరూ జగన్ జపం చేస్తున్నంత మాత్రాన తెలుగుదేశం పార్టీకి 2వ పేజీలో...

సునామీలతోనూ వ్యాపారమే!

సీపోర్ట్స్ అధినేత కేవీరావు అక్రమాలపై ఇండియా ఎ హెడ్ జాతీయ ఛానల్ ఓ ప్రత్యేక కథనాన్ని ప్రసారం చేసింది. దీనికి దేశ వ్యాప్తంగా వివిధ వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. 3



మీకు సిగ్గు లేదా? ఫినిష్షైపోతారు!

• కాన్వాయ్‌కి అడ్డుతగిలిన బీజేపీ నాయకులకు చంద్రబాబు చివాట్లు 2లో



శుక్రవారం అమరావతిలో జిల్లాల సమీక్షా సమావేశంలో జనసేన అధినేత పవన్

"నేను ప్రవాహం లాంటి వాడిని.. నన్ను ఎవరూ ఆపలేరు.. పుట్టిన ప్రతి ఒక్కరు రెండు రకాలుగా మనుగడ సాధించవచ్చు.. మొదటిది తనకు ఇష్టమైన రీతిలో తిని తిరిగి మరణించడం.. రెండోది మనతోటి వారికి సాయపడుతూ సంఘానికి ఉపయోగపడుతూ సేవ చేస్తూ మరణించడం.. నాకు రెండోది ఇష్టం."

– జిల్లాల నేతలు, కార్యకర్తలతో పవన్

వచ్చీ రాగానే ఎమ్మెల్యేలంటే ఎలా..!

కష్టపడండి.. గుర్తింపు వస్తుంది!

• కులాలతో రాణించలేం • ప్రజలకు దగ్గరైతేనే విజయం వరించేది • వ్యక్తిగతంగా రాణించేవారిని తప్పకుండా గుర్తిస్తాం • కనీసం 10వేల ఓట్లు తెచ్చుకునే సత్తా ఉన్నా చాలు... పార్టీ అక్కున చేర్చుకుంటుంది • తూర్పుగోదావరి, నెల్లూరు జిల్లాల సమీక్షా సమావేశంలో పవన్‌కల్యాణ్

అమరావతి, ఆంధ్రప్రభ : రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యేలు, ఎంపీలు అయిపోదాం అనుకుంటే సాధ్యమయ్యే పని కాదనీ, పార్టీ కోసం పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. పార్టీ కోసం పని చేసే వారికి తప్పక గుర్తింపు వస్తుందనీ, గుర్తింపు వస్తే పదవులు వాటంతట అవే వస్తాయని చెప్పారు. పదవులు అంటే ఎమ్మెల్యే, ఎంపీలే కాదు.. పార్టీ పదవులు, పార్టీ అధికారంలోకి వస్తే నామినేటెడ్ పదవులు సైతం అందుబాటులో ఉంటాయని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారికి ఇవన్నీ దక్కుతాయని అన్నారు. జిల్లాల వారీ సమీక్షా సమావేశాల్లో భాగంగా శుక్రవారం విజయవాడలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లాల నాయకులు, కార్యకర్తలతో విడివిడిగా సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ 'పేరు ప్రఖ్యాతులు.. డబ్బు ఉన్నంత మాత్రాన పార్టీలు స్థాపించి వాటిని విజయవంతంగా నడిపించలేం.. బాధ్యత.. సమాజం కోసం 3వ పేజీలో...



కొలువుల జాతర

• నెలాఖరులోగా మరో 14 నోటిఫికేషన్లు
• 1500 పోస్టుల భర్తీకి చర్యలు
• పంచాయతీ సెక్రటరీలకు 56వేల దరఖాస్తులు
• ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయభాస్కర్ వెల్లడి

అమరావతి, ఆంధ్రప్రభ : డిసెంబర్‌లోపు ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు 21 నోటిఫికేషన్లు ఇచ్చి, తద్వారా 3,255 ఉద్యోగాలను భర్తీ చేశామని, ఈ నెలాఖరులోగా మరో 14 నోటిఫికేషన్లు 2వ పేజీలో...

కడప గడప

ఎవరి సొంతం?!




• కొనసాగుతున్న వైకాపా హవా
• గట్టిపోటీకి తెదేపా వ్యూహం
• 4 సెగ్మెంట్లలో సై అంటున్న జనసేన
• హేమా హేమీల పోటీ రసవత్తరం

అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్ర రాజకీయాల్లో సీమ జిల్లాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. అందులో కడప జిల్లా స్థానం విశిష్టమైనది. ఈ జిల్లా దశాబ్దంపాటు రాష్ట్ర రాజకీయాలను శాసించింది. 2004 నుండి 2009 వరకు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి ఈ జిల్లా నుండే ప్రాతినిథ్యం వహించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేతగా ఈ నియోజకవర్గం నుండే ప్రాతినిథ్యం వహిస్తూ వస్తున్నారు. ఆది నుండి 3వ పేజీలో...



బరి-ఫైరి

తిరువూరు పోరు... తిరకాసుల తీరు!









• ఒకప్పుడు కాంగ్రెస్‌కు పెట్టని కోట • గత ఎన్నికల్లో వైకాపా పాగా • ఫ్యాన్ స్పీడ్‌కు కళ్లెం వేసేందుకు తెదేపా వ్యూహం • గెలుపోటములు ప్రభావితం చేయనున్న జనసేన

కృష్ణా, ప్రభ న్యూస్ బ్యూరో : రాష్ట్ర చరిత్రలో ఈ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. అదేమంటే ఇది జనరల్ నియోజకవర్గంగా ఉన్నప్పుడు తండ్రి, కొడుకులు ఇద్దరూ చెరోపార్టీలో ఉండి పోటీపడి రాష్ట్రరాజకీయాల్లో చరిత్రసృష్టించారు. కాంగ్రెస్ నాయకుడు పేట బాపయ్య కాంగ్రెస్ పక్షాన, ఆయన కుమారుడు పేట రామారావు అవిభక్త సీపీఐ పక్షాన పరస్పరం పోటీ పడ్డారు. తొలి ఎన్నికలలో కొడుకుదే విజయం అయినప్పటికీ ఆ తర్వాత కొడుకును ఓడించి బాపయ్య శాసనసభకు ఎన్నికయ్యారు. బాపయ్య రెండోసారి కూడా ఎమ్మెల్యేగా విజయం 3వ పేజీలో...

ఆ ముగ్గురే అడ్డుపడుతున్నారు!
ఐనా నష్టం లేదు!



(మొదటిపేజీ తరువాయి)

నష్టమేమీ లేదంటూ పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించిన చంద్రబాబు కాకినాడ జెఎన్‌టియు ఆవరణలో భారీ బహిరంగసభనుద్దేశించి ప్రసంగించారు. అక్కడే ఆయన జన్మ భూమి కార్యక్రమాల్ని నిర్వహించారు. పలు అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోతోందంటూ మోడీ చేసిన ప్రకటనల్ని తప్పుబట్టారు. తగినన్ని వనరులు లేకున్నా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు తమ ప్రభుత్వం గీటురాయిగా నిల్చిందన్నారు. తామే ఓడిపోతే పెద్దనోట్ల రద్దు వంటి చర్యల్తో దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన మోడీ పరిస్థితేంటంటూ నిలదీశారు.

మోడీ, జగన్, కెసిఆర్‌లు రాష్ట్రాభివృద్ధికి అడ్డంపడుతున్నారంటూ చంద్రబాబు దుయ్యబెట్టారు. రాష్ట్రానికి హోదా ఇవ్వలేదు.. దుగజారజపట్నం పోర్టు నిర్మించలేదు. స్టీల్ ప్లాంట్ కేటాయించలేదు. రైల్వే జోన్‌కు మోకాలడ్డుతున్నారు. ఆఖరకు వెనుకబడ్డ ప్రాంతాలకు చట్టప్రకారం ఇవ్వాల్సిన నిలు కూడా నిలిపేశార.ు దీనిపై హైకోర్టు నిలదీసినా జవాబు చెప్పలేని దుస్థితిలో కేంద్రముందంటూ చంద్రబాబు దుయ్యబెట్టారు. విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని అమలు చేయడంలేదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పట్ల మోడీ వ్యక్తిగత కక్ష ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందితే జాతీయస్థాయిలో గుజరాత్ వెనుకబడుతుందన్న కక్ష మోడీలో వ్యక్తమౌతోందన్నారు. 2014లో రాష్ట్రవిభజన చేసి కేంద్రం తీవ్ర ఆవేదన మిగిల్చిందన్నారు. అప్పులు, లోటుబడ్జెట్‌తోనే తాము పాలన ప్రారంభించామన్నారు. 24 వేల కోట్ల రైతు రుణమాఫీ పూర్తి చేశామన్నారు. 10వేల కోట్లు డ్వాక్రా సంఘాలకిచ్చామన్నారు. భారీ నీటి పారుదల ప్రాజెక్టుల్ని సకాలంలో పూర్తి చేస్తున్నామన్నారు. విభజన హామీల అమలు కోసం తమ ఎమ్‌పిలు పార్లమెంట్‌లో పోరాటం చేస్తే వార్ని సస్పెండ్ చేశారన్నారు. మరికొందరు ఢిల్లీలో ధర్నాలకు దిగితే వార్ని జైల్లోకి నెట్టారన్నారు ఇదేం న్యాయమంటూ చంద్రబాబు ప్రశ్నించారు.

ప్రజాస్వామ్య విశ్వాసాల్లో కూడా మోడీ చొరబడుతున్నాన్నారు. త్రిబుల్ తలాక్ పేరిట భార్యాభర్తల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారన్నారు. మనిషికి మనిషికి మధ్య కుటుంబానికి కుటుంబానికి మధ్య స్పర్ధలు పెంచుతూ వారి రాజకీయ ప్రయోజనాల్ని కాపుడుకుంటున్నారన్నారు. ఇలాంటి విధానాల్ని పూర్తిగా అడ్డుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

కేంద్రంపై పవన్ పోరాటం చేయాలి

గతంలోనే పవన్‌కళ్యాణ్ ఫ్యాక్ట్‌ఫైండింగ్ రిపోర్ట్‌లో కేంద్రం నుంచి రాష్ట్రానికి 75 వేల కోట్లు బకాయిలు రావాలని నిర్ధారించిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. ఈ మేరకు నిధుల సాధన కోసం పవన్ కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వానికనుకూలంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆదరణ పథకంలో నేరుగా లబ్దిదార్లకు ఇళ్లకెళ్ళి పనిముట్లు పంపిణీ చేస్తున్నామన్నారు.

తనకెలాంటి ఆశలు, ఆకాంక్షల్లేవని చంద్రబాబు స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం నిత్యం విలాసాలకతీతమన్నారు. తన భావితవితం రాష్ట్ర ప్రజలకే అంకితమన్నారు. పేదరికమే తన కులమన్నారు. కులం, మతాల ప్రాతిపదికన ఓట్లు అడిగే నైజం తమకు లేదన్నారు. సమాజాన్ని విడదీస్తే అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అన్నివర్గాల్తోనూ రాష్ట్రానికి దేశంలోనే నెంబర్ వన్ తీర్చిదిద్దుతున్నామన్నారు. నిన్న మొన్నటి వరకు తెలుగుదేశం ఎమ్మెల్యే, ఎమ్‌పిలపై ఐటి, ఇడి అధికారులు దాడులకు పాల్పడ్డారన్నారు అలా తమను భయపెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పుడునేరుగా మోడీనే ఎదురుదాడికి దిగారన్నారు. తెలుగుదేశం ఓడిపోతోందంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. మొన్నటి వరకు కోడికత్తి డ్రామాలాడిందన్నారు. ఇప్పుడుజగన్‌పై మోడీ సిబిఐ కక్షపెట్టారన్నారు. దీంతో జగన్ మోడీకి ఊడిగం చేస్తున్నారన్నారు. ఎంతమందికలిసి ఎన్ని కుట్రలు పన్నినా తాము భయపడేదిలేదన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఇప్పటికే కాకినాడలో యాంకరేజ్ పోర్టుతో పాటు డీప్‌వాటర్ పోర్టులున్నాయి. కొంజిలోకోన గ్రామసమీపంలో జిఎమ్‌ఆర్ మరో పోర్టు నిర్మిస్తోందని చంద్రబాబు చెప్పారు. దీనిపై 2300కోట్ల పెట్టుబడులొస్తాయన్నారు. దీని ద్వారా 2వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు గతంలో కేంద్రమే పెట్రో కెమికల్ కారిడార్ ఏర్పాటు చేస్తామంది. కానీ ఆ తర్వాత ఒఎన్‌జిసి ఆయిల్ రిఫైనరీని ప్రతిపాదించింది. రాజకీయ ప్రయోజనాల కారణంగా ఇవేవీ కార్యరూపం దాల్చలేదు. కేంద్రం రిఫైనరీ నిర్మిస్తుందన్న ఆశల్లేవు. దీంతో రాష్ట్రమే హల్దియా రిఫైనరీస్‌తో ఒప్పందానికొచ్చిందన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో హల్దియా 63వేల కోట్లు పెట్టుబడులు పెడుతోందన్నారు. రాష్ట్రం 13,900కోట్లు తమ వంతు వాటాగా అందిస్తామన్నారు. దీని నిర్మాణం పూర్తయింతే కాకినాడ ఆర్థిక పరిస్థితి సంపూర్ణంగా మారిపోతుందన్నారు. ప్రత్యక్షంగా 5వేలు, పరోక్షంగా లక్షమందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా పైప్‌లైన్ నిర్మిస్తామన్నారు. వాటి నుంచి వాహనాలు, ఇళ్ళకు నేరుగా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. మన సముద్రంలో లభిస్తున్న చమురు, గ్యాస్‌లను దూరానున్న గుజరాత్‌కు తరలించుకుపోతున్నారన్నారు. స్థానిక అవసరాలకు ఏమాత్రం కేటాయించడంలేదన్నారు. ఓ పక్క రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. మరోవైపు ఒఎన్‌జిసి నష్టాల్లో కూరుకుపోతోంది.. అయినా ఇక్కడి చమురు సంపదను రాష్ట్రానికి లేదా ఒఎన్‌జిసికి ఇవ్వడంలేదన్నారు. వీటితో పాటు సామర్లకోట నుంచి రాజానగరం వరకు 30కిలోమీటర్ల పొడవునా 300కోట్లతో జరగనున్న ఎడిబి రోడ్ల విస్తరణ పనులకు కూడా సిఎమ్ శ్రీకారం చుట్టారు.

ఆరోగ్య బీమా రెట్టింపు

ప్రస్తుతం ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ క్రింద వ్యక్తికి రెండున్నర లక్షల వరకు ప్రయోజనం కల్పిస్తున్నారు. దీన్ని వచ్చే ఏడాది నుంచి ఐదులక్షలకు పెంచనున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఈ పథకం క్రింద 1200రకాల రోగాలకు వైద్య చికిత్సలందిస్తున్నామన్నారు. విదేశీ విద్యార్థుల పథకం గ్రాంట్‌ను 15లక్షలకు పెంచుతున్నామన్నారు. ప్రతి ఇంటికి స్మార్ట్ ఫోన్ అందిస్తామన్నారు. ఐవిఆర్‌ఎస్ ద్వారా ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని వర్గాల్నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, అమర్ నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కొండబాబు, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, లక్ష్మీశివకుమారి, నాయకులు నామన రాంబాబు, ఎస్‌సీ ఎస్‌టీ కమిషన్ ఛైర్మన్ కారం శివాజీ, కలెక్టర్ కార్తికేయమిశ్రా వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సకాలంలో పోలవరం

పోలవరం ప్రాజెక్టును తాము సకాలంలో పూర్తి చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఇప్పటికే 64శాతం పనులు పూర్తయ్యాయన్నారు. రైతుల ఆదరణ, ఆనందాన్ని చూసి పోలవరం భవిష్యత్తు తెలుసుకుంటున్నారన్నారు. గత 20ఏళ్ళ చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఏలేరులో 25 టిఎమ్‌సిల నీటి నిల్వలుంచామన్నారు. రాష్ట్రంలో 15లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎమ్ఓయులు కుదుర్చుకున్నామన్నారు. 32లక్షల ఉద్యోగాల్ని సృష్టిస్తున్నామన్నారు.

మీకు సిగ్గులేదా? ఫినిషైపోతారు!

కాన్వాయ్‌కి అడ్డుతగిలిన బీజేపీ నాయకులకు చంద్రబాబు చివాట్లు

కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌ని శుక్రవారం కాకినాడలో బిజెపి నాయకులు అడ్డుకున్నారు. ఎస్పీ కార్యాలయంలో హెలిపాడ్ నుంచి ప్రత్యేక బస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాగమల్లి తోట జంక్షన్ మీదుగా జెఎన్‌టియు గ్రౌండ్‌కు విచ్చేస్తున్నారు. ఆ సమయంలో నాగమల్లి తోట వద్ద కొందరు బిజెపి నాయకులు సీఎం డౌన్ డౌన్ అంటూ కాన్వాయ్‌కు అడ్డుతగిలారు. పోలీసులు అప్రమత్తమై వారిని పక్కకు నెట్టివేసినా వారు నినాదాలు ఇస్తూనే ఉన్నారు. ఈ దశలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన బస్సు ఆపించి కిందకు దిగారు. మైకు తీసుకుని ఏంటి ఇది అంటూ ప్రశ్నించారు. ఈ గడ్డమీద ఉన్నారు, మీకు సిగ్గుందా మీ మోడీ ఏం చేసాడు అంటూ నిలదీశారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి ఆంధ్రప్రదేశ్ ను మోడీ ముంచేసాడు. మీకు సిగ్గుందా, ఏ మొహం పెట్టుకుని ఉన్నారు అంటూ వారిని ప్రశ్నించారు. మహిళా కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న దూసుకు వచ్చే ప్రయత్నం చేయగా సిగ్గు లేదా ఎలా మోడీని సమర్థిస్తున్నావని సీఎం నిలదీశారు. గుర్తుపెట్టుకోండి రాష్ట్రం మోడీ చేతిలో మోసపోయింది. ఈ గడ్డ మీద ఉండి ఈ తప్పుడు నినాదాలు చేస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు.

ఎన్ఐఏకు కోడి కత్తి కేసు



(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని ఎన్ఐఏ పోలీసులకు కేసు నమోదు చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకురాగా ఆమోదిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత విచారణ సమయంలో జగన్ తరుపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏ చట్టం కింద విచారణ జరపాలని కోర్టును కోరారు. ఆలస్యం జరిగితే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని విషయాన్ని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలోనే కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకొంది. గత డిసెంబర్‌లో జరిగిన విచారణ సమయంలో ఎన్ఐఏ దర్యాప్తుకు కేంద్ర ప్రభుత్వ వైఖరి వెల్లడి చేయని పక్షంలో తామే తగిన నిర్ణయం తీసుకుంటామని జనవరి 4కి వాయిదా వేసింది. దీంతో కేంద్ర హోంమంత్రిత్వశాఖ డిసెంబర్ 31న ఎన్ఐఏ విచారణకు ఆదేశించింది, కేసు నమోదు చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఎన్ఐఏ దర్యాప్తుకు ఆదేశిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తాము అప్పీలుకు వెళ్లనున్నందున గడువు కోరుతూ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టును కోరారు. గతేడాది అక్టోబర్ 25న హైదరాబాద్ వెళ్లేందుకు విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకున్న జగన్‌పై ఫ్యూజన్ రెస్టారెంట్ కార్మికుడు జనిపల్లి శ్రీనివాసరావు కోడికత్తితో దాడి చేయడం తెలిసిందే. కేసు నమోదు చేసిన విశాఖపట్టణం పోలీసులు దర్యాప్తులో భాగంగా నిందితుడు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలోనే విచారణ బాధ్యతలను ఎన్ఐఏకు ఇవ్వాలంటూ వైఎస్ఆర్‌సీపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. కేసు ప్రధాన విచారణాధికారిగా మహ్మద్ సాదిక్ ఖాన్‌ను నియమించారు.

కుట్ర బహిర్గతం తథ్యం

దేశంలోనే అత్యున్నత దర్యాప్తు సంస్థగా పేరొందిన ఎన్ఐఏ విచారణ చేపట్టడంతో జగన్‌పై దాడి కేసులోని కుట్ర బయట పడనుందని న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. కోర్టు తీర్పు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్ఐఏ చట్టంలోని సెక్షన్ 3(2) ప్రకారం ఈ తరహా ఘటనలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వివరాలను అందజేసి దర్యాప్తు చేయాలంటూ ఎన్ఐఏను కోరాల్సి ఉంటుందన్నారు. షెడ్యూలు ఆఫెన్స్ కిందికి వస్తే సెక్షన్ 6 ప్రకారం కేంద్ర ప్రభుత్వమే దర్యాప్తు చేయాలని ఆయన తెలిపారు. ఇందుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వమే దర్యాప్తు చేయడాన్ని తాము హైకోర్టులో సవాల్ చేయగా, కోర్టు తమకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. సెక్షన్ 166 ఐపీసీ కింద డీజీపీ, ఇతర అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు.



పోలవరం ప్రాజెక్టుకు సీబీఐపీ అవార్డు

• ప్రధాని రాష్ట్రంపై కక్ష కట్టారు • నిధులివ్వకున్నా ప్రాజెక్టు కడుతున్నాం • అవార్డు అందుకున్న రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు


న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడిగా చెబుతున్న పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు ప్రతిష్టాత్మక సీబీఐపీ అవార్డ్ అందుకుంది. నీటి పారుదల రంగంలో ఉత్తమ పనితీరు కనబర్చే సంస్థలు, ప్రభుత్వాలు, అధికారులకు కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా ఈ అవార్డులు అందజేస్తుంది. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ (సీబీఐపీ)' జ్యూరీ దేశవ్యాప్తంగా సాగునీటి రంగంలో జరుగుతున్న కృషిని గమనిస్తూ అవార్డులకు ఎంపిక చేస్తుంది. ఈ క్రమంలో దేశ రాజధాని న్యూఢిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్‌లో 'సీబీఐపీ డే' సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి ఆర్కే సింగ్ చేతుల మీదుగా అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఉత్తమ ప్రణాళిక, నిర్మాణం విభాగంలో పోలవరం ప్రాజెక్టు అవార్డు కోసం ఎంపికవగా, రాష్ట్ర నీటి వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అధికారుల కష్టానికి దక్కిన ఫలమేనన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులకు కేంద్ర ప్రభుత్వం సరిగా చెల్లింపులు జరపకపోయినా.. ప్రాజెక్టు నిర్మాణంపై ఎక్కడా ప్రభావం పడకుండా వేగంగా పూర్తి చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టిపెట్టారని దేవినేని గుర్తుచేశారు.

రాష్ట్రంలో నదుల అనుసంధానం చేసి సాగునీటి కష్టాలు తగ్గించామన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ మినహా మరెక్కడా నదుల అనుసంధానం చేయలేకపోయారని విమర్శించారు. 2019లోగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలన్న లక్ష్యంతో, పట్టుదలతో సీఎం పనులను పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి దేవినేని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల కోసం 350 కిలోల పత్రాలు, దస్త్రాలను కేంద్ర జల వనరుల శాఖకు పంపించామని, అయినా సరే నిధుల విడుదల సక్రమంగా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలుగుజాతిపై కక్షగట్టారని ఆరోపించారు. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు(డీపీఆర్)లను ఆమోదించాల్సిందిగా సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారని, ఇప్పటి వరకు ఆమోదించకుండా ఆటంకాలు కలిగిస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టకుండా, రాష్ట్రాభివృద్ధికి అడ్డుకునేందుకు కేంద్ర ప్రయత్నిస్తోందని మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు ఆరోపించారు. ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో ధర్నా చేస్తున్న వామపక్ష, ప్రత్యేక హోదా సాధన సమితి నేతలపై లాఠీ ఛార్జ్ చేయడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దుశ్చర్యకు బాధ్యత వహిస్తూ తెలుగుజాతికి ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఓవైపు కేంద్ర సంస్థలు అవార్డులిస్తుంటే.. మరోవైపు మోడీ తన కార్యకర్తల సమావేశంలో ప్రాజెక్టుపై అనుమానాలు వ్యక్తం చేయడం సిగ్గుచేటని మంత్రి దేవినేని దుయ్యబట్టారు. అత్యున్నత సంస్థలు సైతం పోలవరం ప్రాజెక్ట్ పనులను మెచ్చుకుంటుంటే, కాగ్ రిపోర్ట్ అంటూ అవినీతి జరిగిందంటూ ప్రధాని బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. జగన్, కేసీఆర్‌లతో కుమ్మక్కై మోడీ తెలుగు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు వేసిన పిటిషన్లు ఇంకా సుప్రీం కోర్టులో ఉన్నాయని గుర్తుచేశారు. అవమానాలను సైతం దిగమింగుతూ తెలుగు జాతి కోసం చంద్రబాబు నాయుడు పోరాటం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో ఆస్తులను సైతం వదులుకుని వచ్చి రాష్ట్రాభివృద్ధి కోసం బస్‌లో ఉండి పరిపాలన చేస్తున్నామని దేవినేని అన్నారు.

పారదర్శకత, ప్రజాభిప్రాయానికి
వేదికగా జన్మభూమి

• గ్రామసభల్లో ప్రజా స్పందన భేష్... ఇదే స్ఫూర్తి కొనసాగాలి
• వివిధ జిల్లాల అధికారుల టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి, ఆంధ్రప్రభ: పరిపాలనలో పారదర్శకత, ప్రజాభిప్రాయానికి జన్మభూమి గొప్ప వేదికగా తీర్చిదిద్దామని, వినూత్న ఆలోచనలు, నూతన ఆవిష్కరణలకు జన్మభూమి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసం నుండి వివిధ జిల్లా అధికారులతో 3వ రోజు 'జన్మభూమి-మా ఊరు' నిర్వహణపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. 'మీ ఊరికి ఏం కావాలి?.. మీ వార్డులో ఇంకా ఏం కావాలి..? ఏం చెయ్యాలి..? ప్రజల నుంచే అభిప్రాయ సేకరణ జరపాలని, అభివృద్ధి ప్రణాళికలు ఖరారు చేస్తున్నామని, నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని అధికారులకు వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడానికి జన్మభూమి కార్యక్రమం మంచి అవకాశాన్ని ఇస్తోందన్నారు. ప్రజల్లో మమేకమయ్యేందుకు ఇదో సదావకాశమని, దీనిని ప్రజా ప్రతినిధులు, అధికారులు అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. సులభతర వాణిజ్యంలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, లీక్వాన్ యూ స్కూల్ సర్వే దీనిని నిర్ధారించిందని చంద్రబాబు వెల్లడించారు. ఇదే సర్వేలో గత ఏడాది 5వ స్థానంలో ఉన్నామని, ఈ ఏడాది మొదటి స్థానాన్ని చేరుకున్నామన్నారు. ప్రతీఏటా 15శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకూ 11.22శాతం సాధించామని సీఎం తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నిన్న 1,05,000 మందికి వైద్య శిబిరాల్లో చికిత్సలు అందించామని, 1,90,668 మంది తమ పశువులకు వెటర్నరీ క్యాంపుల్లో చికిత్సలు చేయించారనన్నారు. జన్మ భూమిపై సంతృప్తి శాతం మొత్తాన్ని పరిశీలిస్తే 79శాతం ఉందని, వైద్యశిబిరాల పట్ల ప్రజల్లో 72శాతం, గ్రామసభల్లో చర్చ అర్థం అయ్యిందని 89శాతం మంది, ఆటల పోటీల పట్ల 62.5 శాతం, సాంస్కృతిక పోటీల నిర్వహణపై 63.53 శాతం సంతృప్తి ఉందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.



తాగునీటి ఎద్దడి నివారించండి

రాష్ట్రంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు వీలుగా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించాలని, వేసవికి ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని, పేదల సంక్షేమానికి పెద్దఎత్తున కృషి చేస్తున్నామన్నారు. ఏయే వర్గాలకు ఏమేరకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామో ప్రజలకు వివరించాలని సీఎం అధికారులు సూచించారు. సీఎం టెలికాన్ఫరెన్స్‌లో ర్యాండమ్ సర్వే చేయించారు. జన్మభూమిలో ఆనందంగా పని చేస్తున్నారా అని అధికారులను సీఎం ప్రశ్నించగా, 98శాతం మంది జన్మభూమిలో ఆనందంగా పని చేస్తున్నామని వెల్లడించారు. ఇదే సంతృప్తి, సంతోషం ప్రజల్లోనూ రావాలని సీఎం ఆకాంక్షించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ, వివిధ శాఖల అధికారులు, ఆర్టీజీఎస్ సీఈఓ అహ్మద్‌బాబు, రాష్ట్ర సమాచారశాఖ కార్యదర్శి రామాంజనేయులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చుక్కల ఇక్కట్లకు సెలవిక!

• రెవెన్యూ నిబంధనల సడలింపు • 1బి రిజిస్టర్ ఆధారంగా నిషేధిత జాబితా నుంచి విముక్తి • రైతులు ఏ ఒక్క ఆధారం చూపినా భూముల రిజిస్ట్రేషన్ • 24లోగా సవరించిన జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు

అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిబంధకంగా మారిన చుక్కల భూముల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ కావడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించి సమస్య పరిష్కారానికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నిషేధిత జాబాతా నుండి చుక్కల భూములు తొలగించేందుకు నిబంధనలు సడలించారు. ఈనెల 24నాటికి ఈ ప్రక్రియ పూర్తికావాలని సీఎస్ జిల్లా కలెక్టర్లకు శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. దీంతో దీర్ఘకాలికంగా ఉన్నచుక్కల భూముల సమస్య పరిష్కారానికి మార్గం సుగుమమైంది. ప్రభుత్వం తనంతట తానుగా చుక్కల భూముల విషయాన్ని పునః పరిశీలించి నిర్ణయం తీసుకోవడంతో బాధితులకు ఊరట లభించినట్లయింది. రిజిస్ట్రేషన్ చట్టం-1908 లోని 22-ఏ1లో నిషేధిత ఆస్తుల జాబితా నుంచి హక్కుల భూములను తొలగిస్తూ 2017 జూలై 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఇక ముందు ఏవైనా రైతుల ఆధీనంలో సాగులో ఉన్న చుక్కల భూములు ప్రైవేటు పట్టా భూములుగా పరిగణిస్తారు. చుక్కల భూములకు సంబంధించిన సర్వే నెంబర్లు, ఇతర వివరాలను రెవెన్యూ శాఖ ఆయా జిల్లాలలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పంపుతుంది. ఆ భూములను స్వాధీనంలో ఉంచుకున్నవారు, సాగుచేసుకుంటున్న వారు ప్రభుత్వం నిర్ణయించిన పత్రాలలో ఏదో ఒకటి చూపిస్తే ఆ భూమి వారికి సంబంధించినదిగా రిజిస్టర్ లో వారి పేరు నమోదు చేస్తారు.

చుక్కల భూములకు సంబంధించి రెవెన్యూ శాఖ వద్ద, తహశీల్దార్ కార్యాలయంలో పరిశీలనలో ఉన్న వాటిని, ఫిర్యాదులు, విజ్ఞప్తులను రెవెన్యూ సిబ్బంది తమంతటతాముగా పరిశీలిస్తారు. వాటికి కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయి. ఆర్వోఆర్ చట్టం ప్రకారం 1బి రిజిస్టర్ 2వ కాలమ్‌లో నమోదైన పట్టాదారు పేరుని సరిచూసుకొని తదనుగుణంగా 1బి రిజిస్టర్ 8వ కాలమ్ లో కొనుగోలు లేదా వారసత్వం లేదా, వంశపారపర్యం అని నమోదు చేసినవాటిని నిషేధిత జాబితా నుంచి తొలగిస్తారు. 8వ కాలమ్ లో ఏమీ రాయకపోయినా పట్టాదారు భూమిగా పరిగణించి నిషేధిత జాబితా నుంచి తొలగిస్తారు. 8వ కాలమ్‌లో 1954కు ముందు ఇచ్చినా డి పట్టా, డికెటి పట్టా, అసైన్‌మెంట్ భూములు అని నమోదు చేసినట్లైతే వాటిని కూడా నిషేధిత జాబితా నుంచి తొలగిస్తారు. 1954 తరువాత ప్రభుత్వం ఇచ్చిన భూములు నిషేధిత జాబితాలోనే కొనసాగుతాయి.

చుక్కల భూములు పరిశీలన పూర్తి అయిన తరువాత తుది జాబితాని తహశీల్దార్ కార్యాలయాల వద్ద ప్రదర్శనకు పెడతారు. వాటిలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తెలియజేస్తే రెవెన్యూ శాఖ పరిశీలిస్తుంది. అభ్యంతరాల పరిశీలన తరువాత సవరించిన తుది జాబితాని ప్రకటిస్తారు. భూముల పునః పరిశీలన పూర్తి అయిన తరువాత నిషేధిత భూముల నుంచి చుక్కల భూములతో పాటు ఇతర భూములను తొలగించిన సెక్షన్ 22-ఏ1(ఏ) టు (డి) కొత్త జాబితాని నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పంపాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. సెక్షన్ 22-ఏ1(ఇ) జాబితాని నేరుగా ప్రభుత్వానికి పంపాలని ప్రభుత్వం దానిని గెజిట్ లో ప్రచురిస్తుంది. ఈ నెల 24వ తేదీ లోపల ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఆ దేశాలలో ప్రభుత్వ ం పేర్కొంది. తాజా వివరాలతో కూడిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలోని రెవెన్యూ అధికారులకు పంపాలని సంబంధిత వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించారు.



కొలువుల జాతర



(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేసి, 1,500 పోస్టులకుపైగా భర్తీ చేయనున్నామని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పిన్నమనేని ఉదయభాస్కర్ వెల్లడించారు. స్థానిక ఏపీపీఎస్సి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివిధ ఉద్యోగ నోటిఫికేషన్ల గురించి వివరించారు. కొత్త నోటిఫికేషన్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉందని,రాగానే సత్వరమే పోస్టుల భర్తీని చేపడతామన్నారు. పంచాయతీ సెక్రటరీ పోస్టులకు 56,621 దరఖాస్తులు వచ్చాయన్నారు. అభ్యర్థులంతా చివరి నిమిషంలో దరఖాస్తు చేయడంతో సర్వర్ మొరాయించడం వల్ల కొంత ఇబ్బంది కలిగిందన్నారు. ఎప్పుడైనా సరే వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకుంటే ఇటువంటి పరిస్థితి రాదన్నారు. అంతేకాకుండా అభ్యర్థులు పాస్‌వర్డులు,సెల్ నెంబర్లు, మెయిల్ చిరునామాలు మార్చడం వల్ల కూడా కొంత ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. 2016లో 34 నోటిఫికేషన్లు ఇచ్చి, అన్ని పోస్టులు భర్తీ చేశామన్నారు. వర్సిటీలకు సంబంధించి ఒక్క ఆర్కియాలజీ సబ్జెక్టు మినహా 34 నోటిఫికేషన్లకు సంబంధించి రిక్రూట్‌మెంట్‌ను విజయవంతంగా పూర్తి చేశామని స్పష్టంచేశారు. గతంలో స్క్రీనింగ్ టెస్ట్‌కు 1:50 శాతం నిష్పత్తితో అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలిచామని,ఈసారి కటాఫ్ మార్కుల విధానాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. ఈ విధానంలో ఒక కటాఫ్ మార్క్ పెట్టి దాని ఆధారంగా ప్రిలిమినరీ పరీక్ష నుంచి మెయిన్ పరీక్షకు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రిలిమినరీ పరీక్షలో జనరల్ కటాఫ్ మార్క్ పెట్టుకుని మెయిన్ పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నామన్నారు. ఒక వేళ ఆయా వర్గాల వారు ఈ కటాఫ్‌లో లేని పక్షంలో అవసరానికి అనుగుణంగా ఆయా క్యాటగిరీల నుంచి కటాఫ్ మార్కు తగ్గించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు సమన్యాయం జరిగే విధంగా కమిషన్ పని చేస్తుందన్నారు. ఈ విధానంలో ఎటువంటి అపోహలకు తావు లేదన్నారు. ప్రభుత్వ జీవోల్లోని నిబంధనల మేరకే నడుచుకుంటామని స్పష్టంచేశారు. దీని గురించి సోషల్‌మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేశారని అన్నారు. తాము యుపిఎస్‌సి తరహా పద్ధతినే పాటిస్తున్నామన్నారు. అభ్యర్థులకు ఇబ్బందికలిగించే విధంగా వ్యవహరించడం లేదని స్పష్టంచేశారు. కటాఫ్ విధానం వల్ల అందరికీ సమన్యాయం జరుగుతుందన్నారు.

గ్రూప్ -1 పరీక్షలో ఈసారి ఇంగ్లీషుతో పాటు తెలుగులో కూడా క్వాలిఫై కావాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి సిలబస్ ముందే ఇచ్చామని,వయోపరిమితిని 42కు పెంచామన్నారు. గతంలో 34 ఏళ్లుగా ఉండేదన్నారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులకు 47,001 దరఖాస్తులు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉద్యోగాలకు 16,130, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు 5411, హార్టికల్చర్ అధికారి ఉద్యోగాలకు 1307 దరఖాస్తులు అందాయని చెప్పారు. మిగతా నోటిఫికేషన్లకు దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలకు ఈనెల 19వ తేదీ వరకు గడువు ఉందన్నారు. అభ్యర్థులకు ఎక్కువగా ఓటిపిఆర్ సంబంధిత ఇబ్బందులే వస్తున్నాయని, వాటికి పరిష్కరించేందుకు ప్రత్యేకించి హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న 14 నోటిఫికేషన్స్‌కు ప్రభుత్వం నుంచి ఉత్వర్వులు, సర్వీస్ రూల్స్, పోస్టుల ఖాళీల వివరాలు,అర్హతలు రావాల్సి ఉందన్నారు. రాగానే భర్తీ ప్రక్రియను చేపడతామన్నారు. ఒటిపిఆర్‌లో తలెత్తే ఇబ్బందుల కోసం కమిషన్ హెల్ప్‌లైన్ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వాటికి అభ్యర్థులు ఫోన్ చేసి, వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఒటిపిఆర్ హెల్ప్‌లైన్ నెంబర్ 0866 - 2527819,రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి న సందేహాలకు 0866 - 2527820, 0866 - 2527821 నెంబర్లకు ఫోన్ చేసి, నివృత్తి చేసుకోవచ్చని ఉదయభాస్కర్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఏపీపీఎస్సీ సభ్యులు ఎస్.రూప, జి.రంగజనార్దన్, విజయ్‌కుమార్ జి.సుజాత, పద్మరాజు, కమిషన్ సెక్రటరీ ఏ.కె.మౌర్య పాల్గొన్నారు.

'జన్మభూమి ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం'

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన 6వ విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయాశాఖల అధికారులను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో సమీక్షించిన ఆయన ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 59,724 దరఖాస్తులు అందాయని ఆర్టీజీఎస్ సీఈఓ అహ్మద్‌బాబు సీఎస్‌కు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని పునేఠ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పోషకాహార ఆవశ్యకతపై అవగాహన కల్పించేందుకు పోషన్ అభియాన్ ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు.

అరాచకాలు సహించను




- డీప్ వాటర్ పోర్టు అధినేతకు నోటీసులివ్వాలని సీఎం ఆదేశాలు
- ముక్కుపిండి పన్ను బకాయిలు వసూలు చేయాలని హుకుం
- కేవీరావుకు వత్తాసు పలికిన అధికారులను వదిలేది లేదని హెచ్చరిక

కాకినాడ, ఆంధ్రప్రభప్రతినిధి: శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకొచ్చిన చంద్రబాబు అధికారులు, అనధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ డీప్‌వాటర్ పోర్ట్‌లోజరుగుతున్న అక్రమాలపై ఆరా తీశారు. వాటిని ఎందుకు అరికట్టలేక పోతున్నారంటూ అధికారుల్ని నిలదీశారు. ప్రభుత్వ ఖజానాకే సీపోర్ట్స్ భారీగా గండికొడుతున్నా నిర్లక్ష్యం వహిస్తున్న అధికార్లపై చర్యలు తప్పవని తీవ్ర పదాల్తో హెచ్చరికలు జారీ చేశారు. కాకినాడ వచ్చిన చంద్రబాబుకు ఆదిలోనే నిరసనల సెగ తగిలింది. బిజెపి శ్రేణులు ఆయన కాన్వాయ్‌కు అడ్డంపడ్డాయి. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలిచ్చారు. దీంతో వాహనంలోంచి దిగొచ్చిన చంద్రబాబు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్న మోడీని వదిలి తనపై విమర్శలేంటంటూ బిజెపి శ్రేణుల్ని నిలదీశారు. అక్కడ్నుంచి పర్యటన యావత్ ఆయన అసహనంగానేకనిపించారు. జెఎన్‌టియు ఆవరణలో జరిగిన బహిరంగసభ అనంతరం కాకినాడ డీప్‌వాటర్ పోర్ట్ ప్రస్తావనొచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. సీపోర్ట్స్‌పై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించి ఆయన అధికారుల్నుంచి వివరాలు ఆరా తీశారు. ప్రభుత్వం సీపోర్ట్స్‌కు 200ఎకరాల భూమిని మాత్రం అప్పగిస్తే మరో 300ఎకరాల భూముల్ని పదేళ్ళ క్రితమే విస్తరించుకుని కనీసం వాటికి పన్నులు కూడా చెల్లించకపోవడంపై చంద్రబాబు మండిపడ్డారు. 300ఎకరాలకు పన్ను ఎందుకు వసూలు చేయడంలేదు. అసలు పన్ను వసూలుకు సంబంధించిన నోటీసులు కూడా ఎందుకు జారీ చేయలేదంటూ ప్రశ్నించారు. అలాగే సీపోర్ట్స్ అధినేత బినామీ కంపెనీల పేరిట ముడి నీటినివిచ్చలవిడిగా వాడుకుంటున్నా నీటికి బిల్లును వసూలు చేయకపోవడంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సముద్రంలోని ఇసుకను నిర్మాణాలకు తవ్వితీసి వినియోగించుకుంటున్నా సీనరేజ్ వసూళ్ళపై అశ్రద్ధ చూపిన అధికారులపైనా మండిపడ్డారు. వెంటనే 300ఎకరాలకు గత పదేళ్ళుగా చెల్లించాల్సిన అద్దె, పన్నులు, వాటికి అపరాద రుసుంలు కలిపి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే వినియోగించిన ఇసుకకు సంబం ధించి సీనరేజ్, జరిమానాలను వసూలు చేయాలన్నారు. వినియోగిస్తున్న ముడినీటికి విలువకట్టి వెంటనే అపరాధ రుసుంతో సహా రాబట్టాలని హెచ్చరించారు. లేనిపక్షంలో అధికారులే దీనికి బాధ్యత వహించాల న్నారు. గతంలో కొందరు పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకనుగుణంగా వ్యవహరించిన ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల ప్రస్తావన క ూడా ఈ సందర్భంగా సిఎమ్ తెచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. నేరస్తుల్తో పాటు వారికి సహకరించిన వారిక్కూడా శిక్షతప్పదని హెచ్చరించారు.

సునామీలతోనూ వ్యాపారమే!

సీపోర్ట్స్ అధినేత కే.వీ.రావు వికృత లీల!



కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి: దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలేవి మారినా సీపోర్ట్స్ అధినేత కెవి రావు ప్రయోజనాలకు మాత్రం ఎలాంటి నష్టముండదు. ఆఖరకు సునామీలు, తుపాన్‌లు వంటి ప్రకృతి వైపరీత్యాల్ని కూడా ఆయన లాభసాటిగానే మార్చుకోగలుగుతున్నారు. ఇటీవల జరిగిన తాజా సంఘటన ఒకటి ఇందుకుదాహరణగా నిలుస్తోంది. ఇటీవల తుపాన్ అనంతరం పోర్టులో క్రేన్‌గా చెప్పబడుతున్న గతంలో స్క్రాప్‌గా కొనుగోలు చేసి తీసుకొచ్చిన ఓ పరికరం మరమ్మతుల సందర్భంగా కుప్పకూలిపోయింది. దీనికింద కొందరు కార్మికులు నలిగిపోయారు. ఈ దుర్ఘటనలో మృతులు, బాధితుల పరిస్థితెలా ఉన్నా క్రేన్‌కు బీమా చేసిన కంపెనీ రెండు కోట్లు చెల్లించేందుకు ఆమోదించినట్లు సమాచారం. అలాగే కుప్పకూలి నుజ్జు నుజ్జు అయిన ఈ పరికరాన్ని 50లక్షలకు కొనుగోలు చేసేందుకు కొన్ని సంస్థలు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ పరికరాన్ని ఆయన ఎంత పెట్టి కొని తెచ్చారో స్పష్టమైన ఆధారాల్లేవు. సహజంగా కెవి రావుకు వివిధ పోర్టులు, పరిశ్రమల్లో వినియోగించిన అనంతరం స్క్రాప్‌గా అమ్మేసే పరికరాల్ని కొనుగోలు చేయడం సంప్రదాయంగా వస్తోంది. అలాగేదీన్ని కూడా కొనుగోలు చేసి తెచ్చారు. దీన్నిక్కడ క్రేన్‌గా వినియోగిస్తున్నారు. తుపాన్ అనంతరం ఈ పరికరం కుప్పకూలడంతో అది కూడా ఆయనకు భారీగానే లాభాన్ని తెచ్చిపెడుతోంది.



కష్టపడండి.. గుర్తింపు వస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

పని చేయాలన్న తపన, తలంపు, ఓపిక, సహనం ఉన్నప్పుడే రాజకీయాల్లో రాణిస్తాం.. ఈ లక్షణాలన్నీ చిన్ననాటి నుంచే అలవర్చుకుని రాజకీయాల్లోకి వచ్చాను..మనది కులాలతో ముడిపడిన సమాజం..ఒకటి రెండు కులాలను అడ్డుపెట్టుకుని రాజకీయాల్లో విజయం సాధించలేం.. కులాల ప్రభావం అధికంగా ఉండే ఉత్తరప్రదేశ్‌లో కూడా కుల రాజకీయ ప్రయోగాలు విఫలమయ్యాయి.. కులం పేరు చెప్పి వ్యక్తులు లాభపడుతున్నారు తప్ప కులాలు బాగుపడడం లేదు.' అని అన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటైన సందర్భంలోని అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జనసేనని తీర్చి దిద్దుతున్నాను..జనసేన పార్టీ ద్వారా ప్రజలకు సేవ చేయడానికి నిబద్ధతతో పని చేస్తున్నాను..డబ్బు పెట్టి రాజకీయాల్లో లాభం పొందాలనుకునే వారు ఎ క్కువగా ఉన్నారు..సేవ చేద్దామన్న తలంపు ఉన్న వారు కనుమరుగైపోతున్నారు.. ఎదుటి వారిని తిట్టడం వల్లో , బ్లాక్‌మెయిల్ చేయడం వల్లో ముందుకు వెళ్లలేం..సేవ చేసినప్పుడే ఎవరైనా ముందుకు వెళ్తారు..ఒక పని చేయడానికి బలమైన అనుభవం కావాలన్నారు. పార్టీలో పైకి ఎదగాలంటే సామరస్య ధోరణి అవసరం.. ఘర్షణపూరిత వైఖరితో కాకుండా ఒకరికి ఒకరు సహకారం అందించుకున్నప్పుడే విజయం సాధిస్తామని స్పష్టంచేశారు. ' నేను ప్రవాహం లాంటి వాడిని..నన్ను ఎవరూ ఆపలేరు.. పుట్టిన ప్రతి ఒక్కరు రెండు రకాలుగా మనుగడ సాధించవచ్చు.. మొదటిది తనకు ఇష్టమైన రీతిలో తిని తిరిగి మరణించడం.. రెండోది మనతోటి వారికి సాయపడుతూ సంఘానికి ఉపయోగపడుతూ సేవ చేస్తూ మరణించడం..నాకు రెండోది ఇష్టమని అన్నారు. పార్టీ కోసం పని చేసేవారు సంతోషంతో చేయాలి..సేవాభావంతో పని చేయాలి..రాజకీయ ప్రయాణం చేసినప్పుడే రాజకీయ అనుభవం లభిస్తుందని అన్నారు. అప ్పుడే మిమ్మల్ని ప్రజలు ఎన్నికల్లో ఆదరిస్తారు..వ్యక్తిగతంగా రాణిస్తూ కనీసం 10వేల ఓట్లు సాధించుకునే సామర్థ్యం ఉన్న వారిని పార్టీ తప్పకుండా అక్కున చేర్చుకుంటుందని పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. 'మన ముందు ఎన్నికలు ఉన్నాయి..చాలా తక్కువ సమయం ఉంది.. తక్కువ కాలంలో అధిక ఫలాలు ఎలా సాధించవచ్చో సూచనలు ఇవ్వండి.. వాటిని పార్టీ తప్పకుండా స్వీకరించి ఆచరిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు.

రాజకీయ చైతన్యం

ఉదయం నెల్లూరు జిల్లాకు చెందిన నాయకులు,కార్యకర్తలతో విడివిడిగా పవన్‌కల్యాణ్ సమావేశమయ్యారు. నెల్లూరు జిల్లా రాజకీయాల్లోకి కొత్త తరాన్ని తీసుకురాకుంటే ఆ జిల్లాకి అన్యాయం చేసిన వారమవుతామని పవన్‌కల్యాణ్ అన్నారు. నెల్లూరు జిల్లా బలమైన రాజకీయ చైతన్యం ఉన్న జిల్లా అని, నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలో రాజకీయానికి పేరెన్నికగన్న జిల్లా అని పేర్కొన్నారు. రాజకీయ ఉద్దండులు పుట్టిన జిల్లా..రాజకీయం అంతా నేడు పది కుటుంబాల చేతుల్లో చిక్కుకుపోయిందన్నారు. జిల్లాలో రాజకీయ చైతన్యం తీసుకురావాలని ఎంతో మంది చెబుతున్న విషయాన్ని పవన్‌కల్యాణ్ పార్టీ నేతల ముందుంచారు. జనసేన పార్టీ పరంగా జిల్లా యువతను రాజకీయ యవనికపై నిలపాలన్న దృఢ నిశ్చయంతో ఉన్నానని తెలిపారు. జిల్లాలో అపారమైన యువ బలగం జిల్లాలో జనసేన పార్టీకి ఉందన్నారు. రాజకీయంగా పండిపోయిన కుటుంబాలతో ఇక్కడి కొత్తతరం పోటీ పడాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. ఇది ఒకటి రెండు రోజుల్లో అవదన్న సంగతి తెలుసనీ, దీని కోసం దీర్ఘకాలికంగా కృషి చేస్తానని హామి ఇచ్చారు. రాజకీయ వారసత్వంతో మనుగడ సాగిస్తున్న కుటుంబాలని రాజకీ యంగా ఎదుర్కోవడానికి యువత శక్తియుక్తులతో,,ఓపికతో కష్టపడి పని చేస్తూ ప్రజలకు చేరువ కావాల్సి ఉందన్నారు. ఆ దిశగా జనసేన పార్టీ అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ బాధ్యతను కూడా స్వయంగా తానే తీసుకుంటానని చెప్పారు.

9 తర్వాత స్వల్పకాలిక జిల్లా కమిటీలు

ఈనెల 9వ తేదీ తర్వాత స్వల్పకాలికంగా పని చేసే జిల్లా కమిటీలను ప్రకటిస్తామని పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. ఈ కార్యాచరణకి సంబంధించి విజ్ఞులైన వారి నుంచి సలహాలు,సూచనలు ఆశిస్తున్నామని అన్నారు. ఈ ప్రక్రియలో కొత్త తరంపై మానసిక దాడులు జరిగే ప్రమాదం క ూడా ఉందన్న పవన్‌కల్యాణ్ , ఆ దాడులను తట్టుకునే శక్తి జనసైనికులకు ఉందని భావిస్తున్నానని పేర్కొన్నారు.

జీఎంఆర్ మరో మైలురాయి

కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి: ప్రకృతి సహజసిద్ధ యాంకరేజ్ పోర్టు, వాణిజ్య పరమైన డీప్‌వాటర్ పోర్టుల్తో రవాణారంగంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన తూర్పుగోదావరి జిల్లా కేంద్రం కాకినాడకు మరో పోర్టు అందుబాటులోకొస్తోంది. జిఎమ్‌ఆర్ కాకినాడ గేట్‌వే పోర్ట్ లిమిటెట్ సంస్థ గ్రీన్‌ఫీల్డ్ కాకినాడ పోర్ట్ పేరిట కోన గ్రామంలో నిర్మిస్తున్న ఈ పోర్టుకు శుక్రవారం జిల్లా పర్యటనకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శంఖుస్థాపన చేశారు. 3వేల కోట్ల పెట్టుబడితో నిర్మాణమౌతున్న ఈ పోర్టు కోసం గతేడాది నవంబర్ 21న రాష్ట్రప్రభుత్వ పోర్ట్స్ డైరెక్టర్‌తో జిఎమ్‌ఆర్ ఒప్పందం చేసుకుంది. డిబిఎఫ్‌ఓటి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో ఈ నౌకాశ్రయ అభివృద్ధి కోసం రాయితీ ఒప్పంద జరిగింది. దీనికనుబంధంగా 60వేల కోట్లతో హల్దియా పెట్రో కెమికల్స్ సంస్థ రిఫైనరీ ఏర్పాటు చేయనుంది. దీని శంఖుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రానికి 974కిలోమీటర్ల సువిశాల సముద్ర తీరప్రాంతముందన్నారు. ఈ ప్రాతంలో నౌకాశ్రయాల అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని చెప్పారు. పోర్టుల నిర్మాణం ద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు వీలేర్పడుతుందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పోర్టుగా కోనలో నిర్మిస్తున్న కాకినాడ గేట్‌వే పోర్టు నిలుస్తుందని ఆయన అభిలాష వ్యక్తం చేశారు. జిఎమ్‌ఆర్ గ్రూప్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ బివిఎన్ రావు మాట్లాడుతూ కాకినాడ తీరంలో పారిశ్రామికీకరణకు ఈ పోర్టు శ్రీకారం చుట్టనుందన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ నుంచి కార్గో ఎగుమతి, దిగుమతులు ఆర్థిక పరంగా నౌకాశ్రయాన్ని ఆకర్షనీయంగాతీర్చిదిద్దనున్నాయన్నారు. హాల్దియా రిఫైనరీ ఏర్పాటుకు కూడా కాకినాడ సెజ్ ను ప్రతిపాదించడం శుభపరిణామమన్నారు. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షకుపైగా ఉద్యోగావకాశాలు కలుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, కమిడి కళా వెంకట్రావు, ఎమ్‌పి తోట నరసింహం, ఎమ్మెల్యేలు దాడిశెట్టి రాజా, ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, మండలి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్‌పి చైర్మన్ జ్యోతుల నవీన్, తుని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనపై ఆంక్షల సడలింపు

సీఎం బృందంలో 14 మందికి అనుమతి

అమరావతి, ఆంధ్రప్రభ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనపై కేంద్రం స్పందించింది. కేంద్ర విదేశాంగ శాఖ అధికారులతో ఏపీ సీఎంవో శుక్రవారం చర్చలు జరిపింది. దీంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర విదేశాంగ శాఖ సీఎంవో అధికారులకు సూచించింది. దీంతో సీఎంవో అధికారులు సత్వరమే కేంద్ర విదేశాంగ శాఖకు దరఖాస్తు చేశారు. కాగా, శుక్రవారం రాత్రికి అన్ని అనుమతులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ముందుగా ముఖ్యమంత్రి అనుకున్న విధంగానే 14 మంది బృందానికి విదేశాంగ శాఖ క్లియరెన్స్ ఇవ్వనున్నట్లు కూడా తెలిసింది. అలాగే ముందుగా కేంద్రం చెప్పిన 4 రోజులు కాకుండా 6 రోజులపాటు పర్యటన కొనసాగే అవకాశం ఉంది. ప్రతి ఏడాది 14, 15 మంది ప్రతినిధులతో దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు చంద్రబాబు వెళ్తున్నారు. ఈ ఏడాది కూడా ఏడు రోజుల పర్యటనను నాలుగు రోజులకు కుదించుకోవాలని కేంద్రం ఆంక్షలు విధించింది. 15 మందికి బదులు ఐదుగురే వెళ్లాలని పేర్కొంది. దీంతో ఈనెల 20 నుండి 26వ తేదీ వరకు దావోస్ వెళ్లేందుకు సీఎం కార్యాలయం కేంద్రం అనుమతి కోరింది. కేంద్రం ఆంక్షలు విధించడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనేపధ్యంలో కేంద్రం స్పందించి ఆంక్షలను సడలించేందుకు అంగీకరించినట్లు తెలిసింది.

ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పట్ల చూపుతున్న వివక్ష పట్ల ఏపీ ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికే రాజధాని నిర్మాణం తదితర అంశాల్లో మొండిచేయి చూపుతూ వస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా సీఎం పర్యటనకు ఆంక్షలు విధించడంపట్ల సర్వత్రా నిరశన వ్యక్తమవుతోంది. దీనికితోడు కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు అంశంలోకూడా సీఎం రాష్ట్రప్రభుత్వ నిధులతో నిర్మించేందుకు సిద్ధపడి శంకుస్థాపన చేసిన అంనంతరం కేంద్రం స్పందించింది. ఇలా ప్రతి అంశంలోనూ కేంద్రం రాష్ట్రప్రభుత్వం పట్ల వివక్ష చూపుతున్నదని ఏపీ ప్రజలు పెదవి విరుస్తున్నారు. తాజాగా ఇప్పుడు ముఖ్యమంత్రి పర్యటనపై ఆంక్షలు విధిచడం పట్ల పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మధ్య కూడా తీవ్ర చర్చకు దారితీసింది.

కడప గడప ఎవరి సొంతం?!

(మొదటిపేజీ తరువాయి)

ఈ జిల్లా వైయస్సార్ కుటుంబానికి ఎదురులేకుండా వస్తోంది. దీంతో ఈ జిల్లాలో గెలుపు ఒకవైపే ఉంటూ వస్తోంది.

ఈ జిల్లాలో మొత్తం 10 నియోజకవర్గాలుండగా 2014 సార్వత్రిక ఎన్నికల్లో 9 నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగించగా కేవలం ఒకేఒక్క నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ గెలుపొందింది. అయితే, ఎన్నికల అనంతరం జమ్మల మడుగు నుండి వైసీపీ అభ్యర్థిగా గెలుపొందిన చాపరాల ఆది నారాయణ రెడ్డి అనూహ్యంగా టీడీపీలోకి వెళ్లి రాష్ట్ర గిడ్డంగుల శాఖా మంత్రిగా పదవి దక్కించుకున్నారు. ఆయనతోపాటే రిజర్వుస్థానమైన బద్వేలు ఎమ్మెల్యే తిరువీధి జయరాములు కూడా తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో ఇక్కడ మొత్తం 10 నియోజకవర్గాల్లో 7 వైసీపీ, 3 టీడీపీ నియోజకవర్గాలుగా మారిపోయాయి. కాగా ఈ జిల్లా వాసులు ఆది నుండి వైయస్ కుటుంబానికి మద్దతు ఇస్తూ వస్తున్నారు. దీంతో పార్టీ మారిన నియోజకవర్గాల్లో కూడా తిరిగి వైకాపా పట్టుసాధించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉండగా జిల్లా రాజకీయాలను టీడీపీ నుండి మంత్రి ఆదినారాయణ రెడ్డి, సీఎం రమేష్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డిలు పర్యవేక్షిస్తుండగా వెసీపీ నుండి కడప మాజీ పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి చూస్తున్నారు. అయితే, రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి నియోజకవర్గాల్లో జనసేన ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. కడప నియోజకవర్గంలో కూడా పాక్షికంగా జనసేన ప్రభావం కనిపిస్తోంది. ఈ నాలుగు నియోజకవర్గాల్లోనూ బలిజ సామాజికవర్గం ప్రాబల్యం ఉంది. దీంతో ఈ నాలుగు నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములను జనసేన అభ్యర్థులు ప్రభావితం చేసే అవకాశం ఎక్కువగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం జనాభా 28,82,469 మంది ఉండగా అందులో పురుషులు 14, 51,777 మంది, మహిళలు 14,30,692 మంది ఉన్నారు.

ఇక నియోజకవర్గాలవారీగా పోటీపడే అభ్యర్థుల వివరాలను పరిశీలిస్తే..

బద్వేల్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వు నియోజకవర్గంగా ఉంది. ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా పోటీచేసిన తిరువీధి జయరాములు శాసనసభ్యుడిగా గెలుపొందారు. ఎన్నికల అనంతరం ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో వైపీపీ డాక్టర్ వెంకట సుబ్బయ్య కోఆర్డినేటర్‌గా నియమించారు. ఇక టీడీపీ ఇన్‌చార్జిగా గతంలో ఓడిపోయిన డి విజయ జ్యోతి మళ్లీ పోటీలో నిలిచేందుకు ఉత్సుకత చూపుతున్నారు. ఇక్కడి రాజకీయాలను మాజీ మంత్రి బి వీరారెడ్డి కుమార్తె కే విజయమ్మ పర్యవేక్షిస్తున్నారు. అయితే, మాజీ ఎమ్మెల్యే, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యురాలు కమలమ్మ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఈ మె కూడా రాజకీయంగా తన భవిష్యత్తును పరిశీలించుకునేందుకు సిద్ధమౌతున్నారు.



జమ్మలమడుగు నుండి రాష్ట్ర గిడ్డంగులు, మార్కెటింగ్ శాఖా మంత్రి చాపరాల ఆది నారాయణ రెడ్డి టీడీపీ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఈయన వైసీపీ నుండి టీడీపీలోకి మారి మంత్రి పదవి దక్కించుకున్నారు. ఈయనకు చిరకాల రాజకీయ ప్రత్యర్థి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి కూడా ఈసారి టిక్కెట్టు ఆశిస్తున్నారు. ఈనేపథ్యంలోనే ఇద్దరిలో ఒకరు కడప ఎంపీగానూ మరొకరు జమ్మలమడుగు ఎమ్మెల్యేగా పోటీచేయాలని ముఖ్యమంత్రి చెప్పా రు. ఎవరు ఏ స్థానం నుండి పోటీచేస్తారనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. వైసీపీ నుండి డాక్టర్ సుధీర్ రెడ్డి ఇన్‌చార్జిగా ఉన్నారు. ఇతను మాజీ మంత్రి ఎంవీ మైసూరా రెడ్డికి దగ్గర బంధువు. కాగా, రామ సుబ్బారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొచ్చేందుకు ఆపార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన వస్తే ఆయనే ఇక్కడి నుండి వైసీపీ తరపున పోటీకి దిగే అవకాశం ఉంది.

కడప నుండి వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే అంజాద్ బాషాకే అధిష్టానం మళ్లీ అవకాశం కల్పించనుంది. టీడీపీ నుండి రెడ్డపరెడ్డి గారి శ్రీనివాస రెడ్డి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఈయనే జిల్లా పార్టీ అధ్యక్షుడుగా కూడా ఆయనే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ టిక్కెట్టు ఈయనకే దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కమలాపురం స్థానం వైసీపీ తరపున వైయస్ జగన్ మోహన్ రెడ్డి మేనమామ, సిట్టింగ్ ఎమ్మెల్యే పోచమరెడ్డి రవీంద్రనాథ రెడ్డికే మరో మారు అవకాశం దక్కనుంది. టీడీపీ నుండి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి. మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి పోటీ పడుతున్నారు. రైల్వే కోడూరు (ఎస్సీ) స్థానం నుండి వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులకే మరోమారు అధిష్టానం అవకాశం కల్పించనుంది. టీడీపీ నుండి కస్తూరి విశ్వనాథ నాయుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గుంటి ప్రసాద్‌ను తెదేపాలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ బత్యా ల చెంగలరాయుడు మరో వ్యక్తిని రంగంలోకి దింపేందుకు సిద్ధమవుతున్నారు. వీరిద్దరిలో ఎవరి పంతం నెగ్గుతుందో వేచి చూడాల్సిందే.

మైదుకూరు స్థానం నుండి వైసీపీ తరపున సిట్టింగు శెట్టిపల్లి రఘురామి రెడ్డికే అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టీడీపీ తరపున టీటీడీ ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ పోటీలో ఉన్నారు. కాగా, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డికి అధికార, ప్రతిపక్షపార్టీల నుండి ఆహ్వానాలు అందుతున్నాయి. ఇప్పటికే రెండు పార్టీలవారు డీఎల్‌తో చర్చిస్తున్నారు. డీఎల్ ఎటువైపు వెళితే ఆపార్టీ గెలుపొందే అవకాశాలున్నాయి. ప్రొద్దుటూరు స్థానం నుండి వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డికి పార్టీ అధిష్టానం మరోమారు అవకాశం కల్పించనుంది. టీడీపీ నుండి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డిల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. వీరిద్దరి మధ్య గొడవలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈనేపథ్యంలోనే బీసీలు టిక్కెట్టు తమకు కావాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం కూడా అందించారు.

పులివెందుల స్థానం నుండి వైసీపీ తరపున వైయస్ జగన్‌మోహన్ రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. టీడీపీ నుండి ఎస్ వీ సతీష్ కుమార్ రెడ్డి మరోమారు బరిలోకి దిగనున్నారు. ఇప్పటికే ఈయన మూడుసార్లు పోటీచేసి ఓడిపోయారు. దీంతో టీడీపీ అధిష్టానం ఈయనకు ఎమ్మెల్సీ ఇచ్చి శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌ను చేసింది. అయితే టిక్కెట్టు ఆశించేవారిలో ఎమ్మెల్సీ బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి ఉన్నప్పటికీ మరోమారు సతీష్‌కే అవకాశం దక్కనుంది. రాజంపేట స్థానం నుండి టీడీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి ఉన్నారు. మాజీ మంత్రి బ్రహ్మయ్య తన కుమారుడుకి, మాజీ ఎమ్మెల్యే మదనమోహన రెడ్డి తన కుమారుడకి టిక్కెట్టు ఆశిస్తున్నారు. వైసీపీ నుండి ఆకేపాటి అమర్నాథ రెడ్డి మరోమారు బరిలోకి దిగనున్నారు.

రాయచోటి స్థానం నుండి వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే గడికోట రాయచోటి శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు. అయితే, ఇక్కడ ఆపార్టీ రాజ్యసభసభ్యుడు వి విజయసాయి రెడ్డి స్వంత బావమరిది గడికోట ద్వారకానాథ్ రెడ్డి కూడా రేసులో ఉన్నారు. వాస్తవానికి 2014లోనే ఆయనకు టిక్కెట్టు ఇవ్వాల్సి ఉండగా కొన్ని సాంకేతిక కారణాలతో నిలచిపోయింది. ఈసారి వీరిద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉంది. ఇక టీడీపీ నుండి మాజీ మంత్రి రెడ్డిపగారి పల్లె రాజగోపాల్ రెడ్డి కుమారుడు రమేష్‌కుమార్ రెడ్డి పోటీలో ఉన్నారు.

తిరువూరు పోరు... తిరకాసుల తీరు!

(మొదటిపేజీ తరువాయి)

సాధించారు. అటుపిమ్మట ఇది ఎస్సీ రిజర్వు నియోజకవర్గంగా మారిపోయింది. ఉమ్మడి రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిని అందించిన నియోజకవర్గం ఇది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకోవాలని ఉవ్విళ్లూరుతున్న వైకాపా స్పీడ్‌కు బ్రేక్ వేసి నియోజకవర్గంపై పట్టుసాధించేందుకు తెలుగుదేశం పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. అదే సమయంలో క్లీన్ ఇమేజ్‌తో సత్తా చాటేందుకు జనసేన సన్నద్ధమవుతోంది.

ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దు నియోజకవర్గం. ఇక్కడ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు అధికంగా ఉన్నారు. ఈ నియోజకవర్గం 1962 నుంచి షెడ్యూల్ తరగతులకు రిజర్వ్ చేశారు. నియోజకవర్గంగా ఏర్పాటు చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సార్లు, తెలుగుదేశం పార్టీ నాలుగు సార్లు, సీపీఐ ఒకసారి, వైకాపా ఒకసారి గెలుపొందాయి. ఇండిపెండెంట్ కూడా ఒకసారి గెలుపొందారు. ఒక ఉప ఎన్నికతో సహా మొత్తం 15 సార్లు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నేత కోనేరు రంగారావు 1989లో తిరువూరు నుంచి గెలిచి కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి పదవిని పొందారు. 2004లో జరిగిన ఎన్నికలలో మరోసారి గెలిచి వై.ఎస్.రాజశేఖరెడ్డి మంత్రివర్గంలో పురపాలకశాఖ మంత్రిగా పనిచేశారు. అప్పుడు కూడా ఆయన ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2004లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కోనేరు రంగారావు తన సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నలగట్ల స్వామిదాసుపై విజయం సాధించారు. 2009లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన దిరిశం పద్మ జ్యోతి సమీప తెలుగుదేశం అభ్యర్థి నలగట్ల స్వామిదాస్‌పై విజయం సాధించారు. 2014 ఎన్నికలలో వైకాపా తరపున పోటీ చేసిన కొక్కిలిగడ్డ రక్షణనిధి సమీప టీడీపీ అభ్యర్థి నలగట్ల స్వామిదాస్‌పై విజయం సాధించారు. ఈ ఎన్నికలలో వైకాపాకు 47.90శాతం ఓట్లు రాగా, తెలుగుదేశం పార్టీకి 46.87 శాతం ఓట్లు లభించాయి. మొత్తం నియోజకవర్గంలో 1.85 లక్షల ఓటర్లు ఉన్నారు.

తిరువూరు నియోజకవర్గ పరిధిలో తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాపు, కమ్మ, రెడ్డి ఓటర్లు ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ నియోజకవర్గంలో మొత్తం 2,56,536 మంది జనాభా ఉండగా అందులో 2,02,883 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,03,863 మంది పురుష ఓటర్లు ఉండగా, 1,05,196 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎ.కొండూరు మండలం గిరిజన మండలంగా పేరుపొందింది.

వచ్చే ఎన్నికల్లో ముక్కోణపు పోటీ జరుగుతున్న తరుణంలో ఎవరికివారే గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. వైకాపాకు చెందిన ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తిరిగి పోటీ చేయనున్నారు. ఇప్పటికే వివిధ కార్యక్రమాల పేరుతో నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటున్నారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలగట్ల స్వామిదాస్ తిరిగి పోటీ చేయడానికి సమాయత్తమవుతున్నారు. అయితే ఆయన వరుసగా మూడు సార్లు ఓటమిపాలవడంతో ఈసారి అభ్యర్థిని మార్చే అవకాశాలున్నాయని తెలుగుదేశం వర్గాలు పేర్కొంటున్నాయి. అదే సమయంలో నల్లగట్ల స్వామిదాస్ భార్య, జడ్పీ మాజీ చైర్మన్, ఎస్సీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణిని పోటీ చేయిస్తే ఎలా ఉంటుందానే దానిపై పార్టీ అంతర్గతంగా చర్చసాగుతున్నట్లు వినికిడి. మరోవైపు మాజీ ఉప ముఖ్యమంత్రి కోనేరు రంగారావుపై 1989 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎక్సైజ్ మంత్రి జవహర్ సోదరుడు రవీంద్రనాధ్ పోటీ చేసి ఓడిపోయారు. జవహర్ తిరువూరు సొంత నియోజకవర్గం కావడంతో ఆయనను ఇక్కడ నుంచి పోటీ చేయిస్తారనే ప్రచారం సాగుతుంది. ఇక కొత్తగా వచ్చిన జనసేన పార్టీ కూడా నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు ప్రయత్నాలు ఆరంభించింది. అయితే, జనసేన అధ్యక్షుడు పవన్‌కు ఇక్కడ అభిమానుల సంఖ్య ఎక్కువగానే ఉంది. కానీ, దానిని ఓట్ల రూపంలో ఒడిసిపట్టుకునేందుకు ఇప్పటి వరకూ ఆపార్టీ ఎటువంటి ప్రయత్నాలు ఆరంభించలేదు. అయినప్పటికీ నియోజకవర్గంలో ఆపార్టీ బలాన్ని కూడగట్టుకునే ప్రయత్నాలు ఇప్పుడిప్పుడే ముమ్మరం చేస్తోంది. నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించకపోయినప్పటికీ ఆశావాహులందరూ ప్రజల మధ్యకెళ్లే ప్రయత్నాలు షురూ చేశారు. ప్రధానంగా ఇక్కడ వైకాపా, తెలుగుదేశం పార్టీల మధ్య గట్టి పోటీ ఉన్నా, ముక్కోణపు పోటీ నేపథ్యంలో జనసేన పార్టీ పవన్‌కల్యాణ్ ఇమేజ్‌తో పోటీ చేయనుండటంతో ప్రధాన పార్టీల గెలుపోటములను నిర్ణయించేస్థాయికి జనసేన చేరుకుందనడంలో సందేహం లేదు.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్
ఆంధ్రప్రభ
శనివారం 5 జనవరి 2019

పొగిడిన నోటితోనే ట్రంప్ వ్యంగ్యాస్త్రాలు!

అగ్రరాజ్యాధినేత నోటంట ఏదైనా మాట వచ్చిందంటే దానికి యావత్ ప్రపంచం స్పందిస్తుంది. ఎక్కడైనా పొల్లు పదం దొర్లితే అంతర్జాతీయ మీడియా విమర్శలు, విశ్లేషణలతో కథనాలను వండి వారుస్తుంది. అందుకే, అమెరికా అధ్యక్షులుగా గతంలో వ్యవహరించిన వారు ఆచి తూచి మాట్లాడేవారు. అయితే, డెమోక్రాట్ల కన్నా రిపబ్లికన్ పార్టీ నాయకుల్లో అతి ధోరణి ఎక్కువ. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ పార్టీకి చెందినవారే. అందువల్లే ఆయన నిలకడ లేని ప్రకటనలతో అమెరికా పరువు తీస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్ పునర్నిర్మాణంలో భారత ప్రభుత్వం ముఖ్యంగా, ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్న సహాయ, సహకారాలను ఆయన పెక్కు సందర్భాల్లో ప్రశంసించారు. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో జరిగిన తొలి పర్యటన సందర్భంగా ఆనాటి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ సమక్షంలో ట్రంప్ మోడీపై ప్రశంసల వర్షం కురిపించేసరికి షరీఫ్ చిన్న బుచ్చుకున్నారు. అదే నోటితో ఇప్పుడు ట్రంప్ మోడీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆఫ్ఘనిస్థాన్‌కి భారత్ సాయం అందిస్తోందట. గ్రంథాలయం ఏర్పాటుకు మోడీ సహాయం చేశారట. అదెంతో తెలుసా మనం ఐదు గంటల్లో ఖర్చు చేసేనంత అంటూ పుల్లవిరుపు మాటలు వదిలారు. ఆఫ్ఘనిస్తాన్ పునర్నిర్మాణం కోసం తమ దేశం ఇంతవరకూ వందల కోట్ల డాలర్లను ఖర్చు చేసిందనీ, తాలిబన్లతో పోరులో వేలాది మంది అమెరికన్ సైనికులను పోగొట్టుకుందని ట్రంప్ ఏకరువు పెట్టారు. అది అసత్యమని ఎవరూ అనరు. ఆఫ్ఘనిస్తాన్ పునర్నిర్మాణంలో భారత్ అందిస్తున్న సహాయ, సహకారాలు అమోఘమని ట్రంప్ ఈసరికితోనే అన్నారు. ఆఫ్ఘనిస్థాన్‌కి కోట్లాది రూపాయల విలువైన సహాయ సామాగ్రిని పంపడమే కాకుండా, రోడ్లు, భవనాలు నిర్మించింది. ఆఫ్ఘన్ సైనికులకు శిక్షణ ఇచ్చింది.

ఆఫ్ఘనిస్తాన్‌లో బాధితులు, శరణార్థులకు సాయం అందిస్తున్నందుకు తాలిబన్లు భారత్‌పై కక్ష పెంచుకుని కాబూల్‌లోని భారత రాయబార కార్యాలయంపై దాడులు చేయడం, పలువురు దౌత్యాధికారులు మరణించడం ఇంకా మనస్మృతి పథంలోనే ఉన్నాయి. ఆఫ్ఘనిస్థాన్ పునర్నిర్మించాల్సిన పరిస్థితిని కల్పించింది ట్రంప్ పార్టీకే చెందిన మాజీ జార్జి బుష్. ఆఫ్ఘనిస్థాన్‌లో పదహారేళ్ళపై నుంచి వేలాదిమంది సంకీర్ణ దళాలు కొనసాగుతున్నాయి. ఈ దళాల్లో బ్రిటన్, అమెరికా మిత్ర దేశాల సేనలు కూడా ఉన్నాయి. మన దేశం బాధితులకు కోట్లాది రూపాయల విలువ చేసే సహాయక సామాగ్రిని అందించింది. ఈ సహాయక సామాగ్రిని తీసుకుని వెళ్ళిన వివిధ సంస్థల ప్రతినిధులు తాలిబన్ల దాడిలో మరణించారు. అంతేకాక, ఈ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు ట్రంప్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేవారు. అమెరికా అధ్యక్షులుగా గతంలో పనిచేసినవారంతా రాష్ట్రాల గవర్నర్లుగా వ్యవహరించి పాలనానుభవం సంపాదించిన వారే. ట్రంప్‌కు అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలపై సంపూర్ణ అవగాహన లేదు. అందుకే ఆయా సందర్భాలను బట్టి మాట్లాడటానికి అలవాటు పడినట్టు కనిపిస్తోంది. మన ప్రధాని మీద వ్యంగ్యాస్త్రాలను సంధించిన వెంటనే ఆయన పాకిస్తాన్ నమ్మదగిన దేశం కాదని సహజ ధోరణిలో చురక అంటించారు. అంతటితో ఊరుకోకుండా పాకిస్తాన్‌లో కొత్త నాయకత్వాన్ని త్వరలో కలవాలని అనుకుంటున్నట్టు ప్రకటించారు. పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ త్వరలోనే ట్రంప్‌తో భేటీ అయ్యే అవకాశం ఉందంటూ అప్పుడే పాక్ విదేశాంగ శాఖ ప్రకటన చేసేసింది. పాకిస్తాన్ ప్రధాని ట్రంప్ కలుసుకోవడం వల్ల మనకు వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ, మన ప్రధానిపై వ్యంగ్యాస్త్రం సంధించడం ముమ్మాటికీ నిలకడలేని మాటే. భారత్‌ని నమ్మదగిన దేశమని ప్రశంసించడమే కాకుండా, రక్షణ రంగంలో వ్యూహాత్మక భాగస్వామిగా భారత్‌ని పరిగణిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఇప్పటికీ హింస రావణ కాష్ఠంలా కొనసాగడానికి పాకిస్తాన్‌లో తలదాచుకుంటున్న హఖానీ గ్రూపు ఉగ్రవాదులు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా అంగీకరించారు. ఆఫ్ఘనిస్తాన్‌ని పూర్తిగా అస్తవ్యస్తం చేసింది అమెరికాయే కనుక, ఆ దేశ పునర్నిర్మాణ బాధ్యతను అమెరికా స్వీకరించింది. ఆఫ్ఘన్ యుద్ధానికి బ్రిటిష్ సైనికులను బలవంతంగా పంపినందుకు ఆనాటి బ్రిటిష్ ప్రధాని టోనీ బ్లెయిర్‌పై విచారణ జరగడం, విచారణ కమిటీ అభిశంసించడం జరిగింది. అలాగే, అమెరికా మిత్ర దేశంగా ఆస్ట్రేలియా ఆఫ్ఘన్‌కు తన సేనలను పంపింది. ఈ సమరంలో ఆఫ్ఘన్ సైనికులు కూడా ఎంతో మంది మరణించారు. అన్ని దేశాలూ సాయం చేస్తేనే ఆఫ్ఘన్‌లో సంకీర్ణ సేనలను కొనసాగిస్తోంది. ఈ వాస్తవాలను కప్పి పుచ్చి ఆఫ్ఘన్ రక్షణకూ, పునర్నిర్మాణానికీ కేవలం తమ దేశమే బాధ్యత తీసుకుంటున్నట్టు ట్రంప్ ప్రకటించడం వాస్తవాలను కప్పిపుచ్చడమే.

ఆఫ్ఘన్‌లో ఇప్పటికీ రక్తపాతం కొనసాగడానికి పాకిస్తాన్‌లో తలదాచుకుంటున్న తాలిబన్లు, హఖానీ గ్రూపు ఉగ్రవాదులే బాధ్యులు. వారికి ఆశ్రయం ఇస్తున్నది పాక్‌లోని మత పెద్దలే. ఆఫ్ఘన్ సరిహద్దుల్లో పాక్ భూభాగంలోని స్వాత్ లోయలో తలదాచుకున్నారన్నది బహిరంగ రహస్యం. తాలిబన్లు పాక్‌లోని పెషావర్ వంటి నగరాల్లో కూడా దాడులు చేస్తున్న మాట నిజమే. అక్కడి మత పెద్దల సహకారంతోనే తాలిబన్లు, హఖానీ గ్రూపు ఉగ్రవాదులు పాక్ కేంద్రంగా దాడులు జరుపుతున్నారు. పాక్ ప్రధానిగా ఎవరున్నా, వారు డమ్మీలు మాత్రమే. పెత్తనం, నిర్ణయాధికారం సైనికాధికారులూ, మత పెద్దల చేతుల్లోనే ఉంటుంది. ఈ వాస్తవాలు తెలుసున్నా, ఇమ్రాన్ ఖాన్‌తో భేటీ కావాలని ట్రంప్ అనుకోవడం తప్పుకాదు కానీ, ప్రయోజనం ఉండదు. ఉగ్రవాద సంస్థలను అదుపు చేసే శక్తి ఇమ్రాన్‌కి లేదు.

పంట పెట్టుబడి ఆదర్శవంతం



ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన అనతి కాలంలోనే తెలంగాణ ప్రభుత్వం సరికొత్త పథకాలు, సంచలనాత్మక నిర్ణయాలతో దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచింది. పరిపాలనా వికేంద్రీకరణ, పౌర సేవల విస్తరణతో పాటు రైతు సంక్షేమ రంగంలో తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయాలతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు పరిణితి చెందిన పరిపాలనాధిపతిగా పేరుతెచ్చుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్నివర్గాల సంక్షేమానికి దోహదపడే విధంగా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకునే చర్యల్లో తొంభైశాతం సఫలీకృతులయ్యారు. అందులో భాగంగా ప్రారంభించిన రైతుబంధు పంట పెట్టుబడి, జీవిత బీమా పథకాలు పలు రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వానికి ఆదర్శంగా నిలిచాయి. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలను మరింతగా బలోపేతం చేయడంతో సంపద సృష్టించవచ్చునన్న సరికొత్త ఆలోచనతో కేసీఆర్ అమలు చేస్తున్న ఈ రెండు పథకాలు ఒడిసా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు స్వల్ప మార్పులతో కార్యరూపంలోకి తీసుకువచ్చాయి. మరణించిన రైతు కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున నష్టపరిహారంతో పాటు ఎకరాకు రూ.5 వేల చొప్పున ఏడాదిపాటు పంట పెట్టుబడి మద్దతు ఇవ్వాలని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాజాగా సోమవారం నిర్ణయం తీసుకున్నారు. అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రుణమాఫీతో పాటు పంట పెట్టుబడి, రైతు జీవిత బీమా పథకాలను అమలు చేసేందుకు సూచనప్రాయ నిర్ణయం తీసుకుంది.

వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న రాష్ట్రాలను ఆలోచింపజేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రప్రజల్లో చెరగని ముద్ర వేసుకుంటోంది. సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించేందుకు సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎకరాకు రూ.8 వేల ''పెట్టుబడి'' పథకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కొంటున్న పొరుగు రాష్ట్రాలు ఈ చారిత్రాత్మక పథకంపై దృష్టి కేంద్రీకరించాయి. సాంకేతికంగా, వ్యాపార పరంగా అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉన్న గుజరాత్ రాష్ట్రం సైతం ఇక్కడ ప్రకటించిన పెట్టుబడి పథకంపై అధికార వర్గాలతో వాకబు చేసింది. అలాగే ఉత్తర్‌ప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే పెట్టుబడి పథకం ఉద్దేశాలు, లక్ష్యాలు, ఫలితాలపై సమాచారం తెప్పించుకున్నారు. తెలంగాణాలో ఉన్న వ్యవసాయ పరిస్థితులు, రైతుల ఆర్థిక స్థితిగతులు, అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా సాధిస్తున్న ఫలితాలు, రైతుల్లో ఉన్న అభిప్రాయాలపై కేంద్ర ప్రభుత్వం ఆరు నెలల నుంచే దృష్టి సారించింది. ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాల మేరకు ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి ద్వారా ఇక్కడి పరిస్థితులపై పూర్తిస్థాయి నివేదికను తీసుకువెళ్ళారు.

ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఒడిదుడుకులు, నిరాదరణ, కష్టనష్టాల మధ్య కొనసాగిన వ్యవసాయ రంగాన్ని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించాక గట్టెక్కించేందుకు కేసీఆర్ చేస్తున్న ప్రయత్నాలు ఒక్కొక్కటి జాతీయస్థాయిలో వెలుగులోకి వస్తున్నాయి. తెలంగాణ సాధన ఉద్యమ నేపథ్యంలో ఆయన మదిలో ఉన్న ఆలోచనలు పరిస్థితులకు అనుగుణంగా అమలుకు నోచుకుంటున్నాయి..

వ్యవసాయం ఇక గిట్టుబాటు కాదేమోనన్న భయాందోళన పెరుగుతున్న అన్నదాతల్లో భవిష్యత్తుపై భరోసా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల రాజకీయాలకు అతీతంగా హర్షధ్వానాలు వ్యక్తమవుతున్నాయి. పెట్టుబడి ముడి సరుకులో ప్రధానమైన ఎరువులు, విత్తనాల కొనుగోలు కోసం ఎకరాకు రూ.4 వేల చొప్పున ప్రతియేటా రెండు పంటలకు ఇస్తుండడంతో ఈ రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్న లక్షలాది కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. బంగారు తెలంగాణ నిర్మాణంలో పెద్ద సంఖ్యలో ఉన్న రైతు కుటుంబాలదే కీలక భాగస్వామ్యమైనందున వారి ఆర్థిక స్వావలంబన ద్వారానే ముందడుగు వేయాలని కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సుమారు 40 లక్షల రైతు కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించే విధంగా రూ.17 వేల కోట్లతో పంట రుణాలను మాఫీ చేశారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మెరుగుపడినట్లు కనిపించకపోవడంతో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించే కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ముడి సరుకుపై ఇప్పటి వరకున్న రాయితీని అమలు చేస్తూనే పంటల సాగులో ప్రధానమైన పెట్టుబడి ఏటా ఎకరాకు రూ.8 వేల చొప్పున పారదర్శకంగా పంపిణీ చేస్తూ పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారు.

కేసీఆర్ పథకాలకు ప్రశంసలు

ఈ వ్యూహాత్మక, చారిత్రాత్మక నిర్ణయంతో కేసీఆర్ రాజకీయాలకు అతీతంగా, కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా అన్నదాతల్లో చెరగని ముద్రవేసుకున్నారు. ఈ సాహసోపేతమైన నిర్ణయంపట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, రైతు సంఘాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం అన్నదాతకు ప్రాణం పోసిందన్న ప్రశంసల వర్షం కురుస్తోంది. ఉచిత ఎరువుల పంపిణీ నిర్ణయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశమవుతోంది. రకరకాల విపత్తులు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా సంక్షోభంలోంచి బయట పడలేకపోతున్న వ్యవసాయ రంగాన్ని పూర్తిస్థాయిలో గట్టెక్కించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ మరిన్ని రాయితీలు, ప్రోత్సహకాలు కల్పించాలన్న దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రత్యేక తెలంగాణలో మొట్టమొదటిగా ఏర్పడిన ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాలన్న వ్యూహంతోనే ఆయన ముందుకు సాగుతున్నారు. రానున్న రోజుల్లో చిన్న, సన్నకారు రైతు కుటుంబాలకు వ్యవసాయాన్ని పండగ చేసేందుకు మరిన్ని సరికొత్త పథకాలను ప్రవేశపెట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు.

దేశంలో 70 శాతం ప్రజలకు మేలుచేసే పథకం

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'రైతుబంధు' జాతీయ స్థాయిలో అమలు కాబోతోంది. జనాభాలో దాదాపు 70 శాతానికి పైగా ఉన్న రైతు కుటుంబాల సంక్షేమానికి ఎంతగానో దోహదపడుతున్న రైతుబంధు పంట పెట్టుబడి మద్దతు, రైతుబంధు జీవిత బీమా పథకాలపై గత కొంతకాలంగా అధ్యయనం చేసిన ప్రధాని నరేంద్రమోడీ తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం కేసీఆర్ కలిసిన సందర్భంలో ఈ రెండు పథకాలపై ఆయన ప్రత్యేక ఆసక్తి చూపారు. విపత్కర పరిస్థితులు వెంటాడుతున్న నేపథ్యంలో చిన్న, సన్నకారు రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితులను, జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్న ఈ పథకాలు దేశవ్యాప్తంగా అమలుచేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఆరు నెలల క్రితం రాష్ట్రానికి వచ్చిన అధికారుల బృందం ఈ పథకంపై పూర్తి నివేదికను తీసుకువెళ్ళి ప్రధానికి అందజేసింది. ఈ రెండు పథకాలపై లోతుగా అధ్యయనం చేసిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ పథకాలు భాజపా తిరిగి అధికారంలోకి రావడానికి ఎంతగానో ఉపకరిస్తాయని భావించారు. కొంత ఆర్థికభారంతో కూడుకున్నదైనప్పటికీ, 2022 నాటికి రైతు ఆదాయం రెట్టింపు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం రైతుబంధు అమలు చేయడం ద్వారా నెరవేరుతుందని ప్రధాని సంకల్పించారు. విశ్వసనీయ సమాచారం మేరకు 2019, జనవరి 5న జాతీయ స్థాయిలో ఈ పథకం అమలును ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

-రాజేష్ జైన్

నౌకా రవాణాకు దొంగల బెడద!



మన దేశానికి తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం, ఉత్తరాన హిమాలయాలు, దక్షిణాన హిందూ మహాసముద్రాలు పెట్టని గోడల్లా రక్షణను కల్పిస్తున్నాయి. తూర్పు - దక్షిణ ప్రాంతంలో ఉన్న హిందూ మహాసముద్రం నౌకల రాకపోకలతో ఎప్పుడూ సందడిగానే ఉంటుంది.. ఒత్తిడి పెరుగుతోంది. హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని శాంతిమండలంగా చేయాలన్న ప్రతిపాదన ఎంతో కాలంగా ఉంది.అయితే, అగ్రరాజ్యం స్వార్థ ప్రయోజనాల వల్ల అది ఇప్పటికీ సాకారం కావడం లేదు.తూర్పు దేశాలు ,పశ్చిమ దేశాల నుండి జరిగే వాణిజ్య, వ్యాపారాలకు ప్రధాన కేంద్రంగా ఉన్న హిందూ మహాసముద్ర ప్రాంతంపై ఆధిపత్యానికి సంపన్న దేశాలు ప్రయత్నాలుచేస్తున్నాయి. . ఇండియాకు సముద్రం వాణిజ్యానికి ప్రధాన కూడలిగా స్వాతంత్ర్యం రాక పూర్వం నుండి ఉంది. హిందూ మహాసముద్రం ద్వారానే భారత దేశ సామ్రాజ్యాలు సుమిత్ర, మినికోయ్, మయన్మార్ దేశాలకు విస్తరించడం మనదేశం నుండి ఖనిజ సంపద, సుగంధ ద్రవ్యాలు, తేయాకు, రబ్బరు, మిరియాలు, బంగారం, వజ్రాలు వ్యాపారాలు విస్తరించినట్లు చరిత్ర చెబుతోంది. మధ్యయుగాలలో మన దేశంలో రాజ్యమేలిన చక్రవర్తులు విదేశాలలో కూడా తమ ఆధిపత్యం నెలకొల్పినట్లు ఉంది. భారత ఉపఖండాన్ని పశ్చిమ దేశ పాలకులు శ్రీలంక, బర్మా (మయన్మార్)గా విభజించి పాలించారు. బ్రిటిష్ వారు ఇండియాను వదలి పోయేటప్పుడు ఇండియా పాకిస్తాన్‌గా విభజించారు. బ్రిటిష్ వారు ప్రపంచంలో రవి అస్తమించిన సామ్రాజ్యాన్ని జయించి ఆధిపత్యం నెలకొల్పారంటే వారి నౌకాదళాల ఆధిపత్యమే కారణం. అంతేగాక వారు అంతసంపన్నులు కావడానికి కారణం సముద్రాలపై ఆధిపత్యమే. అదే రీతిలో భారత్ కూడా హిందూ మహాసముద్రం మీద వాణిజ్యాన్ని విస్తరించింది. సముద్ర రవాణాను మన ప్రయోజనాలకు అనుగుణంగా మార్చుకొని చుట్టుపక్క దేశాలతో సంబంధాలను వృద్ధి చేసుకుంది. మన దేశానికి చెందిన జాలర్లు, వ్యాపారులు, హిందూ మహాసముద్ర లిట్టోరల్ దేశాల హద్దులను దాటడం, అనుమతులు లేకుండా ప్రవేశించడంతో తరచు భారతీయ జాలర్లను, వ్యాపారులను అరెస్టు చేసి వారిని జైల్లో పెట్టడం ఇప్పటికీ జరుగుతోంది. దీనివల్ల ఇండియాతో దౌత్యపరమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. . అదే రీతిలో శ్రీలంక, పాకిస్తాన్, మయన్మార్ దేశాల జైళ్ళలో వందలమందున్నారు. ఇండియా జాలర్లు పొట్టకూటికోసం చేపల పట్టడానికి వెళితే వారిని అరెస్టు చేయడంతో వందలమంది కుటుంబాలు విచ్ఛిన్న మౌతున్నాయి. వీరి విడుదలకు జాప్యం జరగుతుండటం వల్ల ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య సరకుల ఓడలు తరచు తిరుగుతుంటాయి. అంతేగాక అమెరికా హిందూ మహాసముద్రపు లిట్టోరల్ దేశాలైన మారిషస్ మాల్దీవులు, శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో తమ మిలిటరీ స్థావరాలను ఏర్పరుచుకొని హిందూ మహాసముద్రంలో వ్యాపార కదలికలను నియంత్రిస్తోంది. 1971 ఇండో - పాక్ యుద్ధంలో అమెరికా సబ్ మెరీన్‌లు భారత్ రక్షణ మద్దత్తుకు వచ్చాయి. భారతదేశం హిందూ మహాసముద్ర పరీవాహక ప్రాంతంలో ఎప్పుడూ వివాదాస్పదంగా మారడంతో ఐక్యరాజ్యసమితి 1980 హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా ప్రకటించడంతో ఆనాటి ప్రచ్ఛన్న యుద్ధం కదలికలకు కేంద్రస్థానం అయింది. హిందూ మహాసముద్రంలో సంచరించు వ్యాపార వస్తు ఓడలను బంధీ చేసి దోపిడీ దొంగలు దోచుకోవడం జరుగుతోంది.

సముద్ర దొంగతనాలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం కోస్టల్ గార్డు వ్యవస్థ పనిచేస్తోంది. వీరు మన దేశానికున్న 2100 మైళ్ళ సముద్ర తీరాన్ని రక్షించేందుకు ఎప్పుడూ గస్తీ తిరుగుతుంటారు. హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని స్మగ్లర్లకు కేంద్రంగాను ఉగ్రవాదులకు అడ్డాగా మారకుండా కాపాడుకోవలసిన బాధ్యత భారత్‌పై ఉంది. హిందూ మహాసముద్రం నుండి మనదేశానికి ముడి చమురు రవాణా అత్యంత కీలకమైంది. ఈ రవాణా కూడా సక్రమంగా ఉండాలంటే భద్రత కట్టుదిట్టం చేయాలి. గుజరాత్ తీరం నుండి ఎక్కువగా వాణిజ్య, వ్యాపారాలు జరుగుతాయి. కనుక ఈ ప్రాంతంలో రక్షణ వలయాన్ని ఏర్పర్చుకోవాలి అందుకు ఆఫ్రికన్ దేశాలతోను పాకిస్తాన్‌తో సత్సంబంధాలను ఏర్పరచుకోవాలి. ఎందుకంటే అరేబియా తీరాన్ని ఉపయోగించుకొని ఉగ్రవాదులు ముంబాయికి వచ్చి, ఇండియాపై దాడులు జరిపారు. అంతేగాక ఆఫ్రికా దేశాల నుండి సముద్ర దొంగలు మన రవాణా ఓడలను హైజాక్ చేసి దోచుకోడాన్ని ఆపాలి. భారత్ - ఫసిఫిక్ దేశాల సమావేశానికి ప్రధాని మోడి నవంబర్ 2017 న హాజరయ్యారు. ఇందులో ఇండియా ప్రయోజనాలను చర్చించారు. అదేవిధంగా జూన్ 2017లో షంగ్రీలా డైలాగ్ ఒప్పందంపై ప్రధాని మోడీ సంతకం చేశారు. ఇందులో అమెరికా ఇండియాకు లాజిస్టిక్ మద్దతును అందించేందుకు ఫ్రాన్స్, జపాన్‌లు కూడా ఇండియాకు మద్దతు తెలిపాయి. భారత్ , ఇండోనేషియాలో డీప్ సీ పోర్టు సబాంగ్‌లో నిర్మించేందుకు తోడ్పడుతుంది. అదేవిధంగా హిందూ మహాసముద్రంలోని ప్రాంతాలు భారత్‌కు మిత్రమ మద్దతులను అందిస్తాయి. హిందూ మహాసముద్రం చుట్టూ 35 దేశాలలో ఇండియా తనకు మద్దత్తుగా ఉన్నవన్నీ ఇండియాకు అన్ని విషయాలలో తోడ్పాటు నందిస్తున్నాయి. కాని చైనా హిందూ మహాసముద్రంలో చైనా తన సైనికస్థావరాలను ఏర్పరచుకొని తన ప్రెజెన్స్‌ను హిందూ మహాసముద్రపు లిట్టోరల్ దేశాలకు కొండంత అండగా ఉంటుంది. మాల్దీవులలోను, శ్రీలంకలోను చైనా స్థావరాలను ఏర్పరుచుటవలన మనకు అభద్రత పెరుగుతుందంటున్నారు. ఎందుకంటే చైనా ఈ వాణిజ్య కదలికలను నియంత్రించి తన వస్తువులను ఆయా దేశాలలో అమ్ముకుంటోంది. హిందూ మహాసముద్రపు రిమ్ (ఆర్ఐఎమ్) అసోసియేషన్ (ఐఓఆర్ఎ) 4వ సమావేశం థాయ్‌లాండ్‌లోని పుంకొ పట్టణంలో జరిగింది. ఈ సమావేశం విదేశాంగ కార్యదర్శి సుజాత మెహతా ఇండియా ప్రయోజనాలను కాపాడాలని కోరారు. రిమ్ దేశాల సమ్మిట్ అక్టోబర్ 2014 ఆస్ట్రేలియాలో పెర్త్.లో హిందూ మహాసముద్రపు దేశాలు ఒకరికొకరు పరస్పర సహకారానికి సభ్యదేశాలు అంగీకరించాయి. భారత దేశానికి గల్ఫ్ దేశాలకు ఎన్నో విధాలుగా సంబంధాలు ఉన్నాయి. వాటికి ముఖ్యంగా మన మాంస ఎగుమతులు, చేపల ఎగుమతులమీద సంవత్సరానికి 4,000 కోట్లు ఆదాయం పొందుతోంది. ఇన్‌లాండ్ ఫిష్, సముద్రపు చేపలు, ఖనిజ ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. ఇండియాకు ఇన్‌లాండ్ ఫిషింగ్‌కు ప్రసిద్ధి సముద్ర చేపల ఉత్పత్తులు కూడా బాగానే వినియోగించుకోవడం జరుగుతోంది. దీనివల్ల ఇండియాకు ఆదాయం వస్తుంది. నేపాల్ ల్యాండ్ లార్డ్ దేశం. కనుక ఆ దేశం ఇండియా ద్వారా దిగుమతులు జరుపుకుంటోంది. హిందూ మహాసముద్రంలో వ్యతిరేక నిబంధనల వలన ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కాని చైనాను ఆశ్రయించుకొనే విధంగా చేస్తుంది. అందుకే ఇటీవల ప్రధాని మోడీ రూ.5,400 కోట్ల అభివృద్ధి కోసం అందించేందుకు నిర్ణయించారు. హిందూ మహాసముద్ర మందు సముద్ర దొంగల కదలికలను గమనించి మన కోస్టుగార్డు సముద్ర దొంగతనాలు స్మగ్లింగ్, టెర్రరిస్టుల కదలికలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. అందుకు హిందూ మహాసముద్రపు లిట్టోరల్ కంట్రీస్ పరీవాహక దేశాలు కలిసికట్టుగా సమస్యను ఎదుర్కొనేందుకు కృషి చేయాలి. ఆయుధాలు ఎగుమతి చేసే దేశాలు చీకటి మార్కెట్ల ద్వారా అమ్మకం చేసుకుంటున్నట్లు ఇటీవల వెల్లడించాయి. హిందూ మహాసముద్ర దేశాల రక్షణ నిమిత్తం ఆ ప్రాంతపు దేశాల ఇండియా, ఆస్ట్రేలియా నావికాదళాలతోపాటు అమెరికా నావికాదళాలు కూడా కంబైన్డ్ యుద్ధ విన్యాసాలను జరపడం దాకా ఈ దేశాల చుట్టుపక్క ప్రాంతాల రక్షణకు అప్రమత్తంగా ఉన్నామని అక్రమ చొరబాటుదారులకు, స్మగ్లర్స్‌కు హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ఈ సమస్య ప్రతి ఏడాది పునరావృతం అవుతుంటుంది. కనుక శాశ్వత మార్గం కనుక్కోవాలి. శాంతిమండలిగా చేయాలనే 1982 నాటి ప్రతిపాదనను అమలుచేసి హిందూ మహాసముద్రజలాలపై ఉద్రి క్తతలను తొలగించి శాంతియుత స్థితిని కొనసాగించాలని లిట్టోరల్ దేశాలు కోరుకుంటున్నాయి. కాని చైనా ఈ ప్రాంత దేశాల మీద ఆధిపత్యం పొందాలని ఆశపడుతుండడం వలన ఉద్రిక్తతలను ఎదుర్కొనాలి. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఐక్యరాజ్య సమితికి నిధులు తగ్గించుట ద్వారా వాటిని అమలుచేయు యంత్రాంగాన్ని తగ్గించడం జరుగుతుంది. హిందూ మహాసముద్రపు లిట్టోరల్ దేశాలే తమ రక్షణకు శ్రద్ధ వహించాలి. అందుకే బహు దేశాల నావికాదళాల విన్యాసాలు ఈ దేశాల భద్రత చర్యలు తీసుకుంటూ నమ్మకంగా ఉంటాయి. అదే సమయంలో ఇండియాకు సముద్ర ఉత్పత్తుల ద్వారా 10,000 కోట్ల ఆదాయం పొందుతుంది. కనుక హిందూ మహాసముద్ర ప్రాంత జలాలపై ఉద్రిక్తతలు లేకుండా చర్యలు మరింత పెంచి భద్రతావలయాలను ఏర్పరచుకోవలెను. ఆంధ్రప్రదేశ్ కూడా సుదీర్ఘంగా 800 కిలోమీటర్ల పొడవున కోస్టలైన్ బంగాళాఖాతంకు హిందూ మహాసముద్రపు లింకునుపయోగించుకొని ఎగుమతులు దిగుమతుల ప్రోత్సాహంకు ఎంతగానో తోడ్పడుతుంది. మెరైన్ శాఖ ఇందుకు ఎంతగానో శ్రద్ధాసక్తులను చూపుతుంది. ముందు ముందు అందరికీ ప్రయోజనాలనందించే హిందూ మహాసముద్రం శాంతి మండలంగా ఉంటుందని కోరుకొందాం.

-కె.విజయ,
8008359912

యువతతోనే పంచాయతీలు పరిపుష్టం

గ్రామాలలో ప్రజాస్వామ్యం వికసించి, అది స్వయం సమృద్ధి సాధించినప్పుడే జాతి పురోగతమవుతుందని అన్నారు మహాత్మ గాంధీ, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలలో స్వయం పాలన బాట పట్టించడం కోసం పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అంటే గ్రామాల అభివృద్ధి కొనసాగినప్పుడే రాష్ట్రం దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అర్థం. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆ సమయం ఆసన్నమైంది. ఎన్నో అవాంతరాలను అధిగమించి ఎట్టకేలకు ఎన్నికల సంఘం రిజర్వేషన్స్ ఖరారు చేయడంతో ఎన్నికలకు రంగం సిద్ధమైంది. జనవరి 21, 25, 29 న మూడు విడతలుగా ఒక నెలలోపే సర్పంచులను నియమించబోతుంది. కానీ ఎన్నుకోబడే వ్యక్తులు ఎలా ఉండాలి? ఎవరిని ఎన్నుకోవాలి? అనే సంగతి సమాజ నిర్మాతలను ఆవిష్కరించే ఓటర్ల పైనే వుంది.

ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేసినా, అధికార బలంతో గట్టెక్కిన ఇలా ఎన్నో కారణాలతో గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికయ్యారంటే తన విధులేంటో, గతంలో దేశంలో గ్రామాల అభివృద్ధికి పాల్పడిన గ్రామ ప్రథమ పౌరుల గురించి తెలుసుకొని అదే బాటలో నిస్వార్థంగా పయనిస్తూ అభివృద్ధి బాట పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో, రాష్ట్రాలలో జరిగే ఎన్నికలు ఒక ఎత్తయితే గ్రామస్థాయిలో జరిగే ఎన్నికలు మరొక ఎత్తు అనడంలో ఎలాంటి సంశయం అక్కరలేదు. ఎందుకంటే రాష్ట్ర, కేంద్ర నాయకులు ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు ఎంత ఘాటుగా చేసుకున్న వ్యక్తిగతంగా ఒకరినొకరు స్నేహభావంతో మెలుగుతారు. అదే విషయాన్నీ గ్రామ స్థాయిలో చూసినట్లయితే ఒకరిపై నొకరు పగలు, ప్రతీకారాలు పెంచుకుంటూ తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారనడంలో ఎలాంటి అనుమానం లేదు. తమ పార్టీనేమన్న, పార్టీ నాయకుడినేమన్నా తమ కుటుంబసభ్యులకంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ మెలుగుతుంటారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు నిర్వహించడం కంటే పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం కొంచెం కష్టమని చెప్పక తప్పదు. ఏది ఏమైనప్పటికి సర్వం సిద్ధమైంది. రిజర్వేషన్స్‌లో తేడాలొచ్చాయని కొంతమంది కోర్టు మెట్లు ఎక్కారు కానీ కోర్టు సైతం ఎన్నికలు జరపడానికే మొగ్గుచూపుతోంది. అలాంటప్పుడు గ్రామీణ ప్రజలు ఎంతో అప్రమత్తమై నిస్వార్థంతో, గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు జరిగే పంచాయితీ ఎన్నికలలో యువతే కీలకం కానున్నారు. కావున గతంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి, చరిత్ర సృష్టించిన కొన్ని విషయాలను చూస్తే రంగారెడ్డి జిల్లా హాజిపల్లి గ్రామానికి చెందిన గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్నికై గ్రామంలోని విధులన్నీ సిమెంట్ రోడ్లతో నిర్మించి, ప్రతి వీధికి భూ అంతర్భాగము ద్వారా మురికి కాలువలను నిర్మించి, ప్రతి ఇంటికి మరుగు దొడ్లు కట్టించి, పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను, గ్రామ పంచాయితీ భవనాన్ని, గ్రంథాలయాన్నీ నిర్మించి, 2008 లో అప్పటి దేశ ప్రథమ పౌరురాలు (రాష్ట్రపతి) శ్రీమతి ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా నిర్మల గ్రామ పురస్కారాన్నీ అందుకున్నారు. అదే సంవత్సరం నవంబర్ మాసంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి శుభ్రం అవార్డు పొందడం అనేది మిగతా గ్రామ ప్రథమ పౌరులకు నిదర్శనం. తెలంగాణలోని వరంగల్ జిల్లాలోని గంగదేవిపల్లి, కరీం నగర్ జిల్లాలోని రామచంద్రపురం, నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ గ్రామం మరియు మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలోని హైవేర్ బజార్‌లో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలిస్తే గ్రామ సభలను విజయవంతంగా జరిపి, పలు సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతూ, ఆ సభలలో గ్రామంలోని ప్రతి ఒక్కరిని హాజరయ్యేటట్లు చేసి, గ్రామాభివృద్ధికి కృషి చేశారు. గంగాదేవి పల్లిలో 18 వివిధ రకాల కమిటీలను గ్రామసభ ద్వారా శుద్ధమైన త్రాగునీరు కమిటీ, పారిశుద్ధ్య కమిటీ, ఆరోగ్య కమిటీ, సమాచార కమిటీలు మొదలగు వాటిని ఏర్పాటుచేసి ఎవ్వరికి ఏ విషయంలో సమస్య వచ్చిన, తగిన కమిటీలను సంప్రదించి సులభంగా పరిష్కరించుకునే విధంగా యంత్రాంగాన్నీ ఏర్పాటు చేసి అభివృద్ధికి దోహదపడటం జరిగింది.

పాఠశాలకు వెళ్ళే వయసు వచ్చిన బాల బాలికలను పాఠశాలలలో చేర్పించేటట్లు యంత్రాంగాన్ని తయారుచేసి గ్రామంలో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు కృషిచేస్తూ విజయవంతం కావడం. ప్రతి ఇంటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందేటట్లు చూడటం. జనాభా నియంత్రణలో భాగంగా దంపతులను ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలతో చాలని ప్రోత్సహిస్తూ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేయించడం. గ్రామంలోని ప్రతి పసిపిల్లలకు ప్రభుత్వం తరుపున అందించే పోలియో చుక్కలు, టీకాలు, వివిధ వ్యాక్సిన్లు సకాలంలో అందరికీ అందేటట్లు చూడటం. గ్రామంలోని ప్రతి కుటుంబానికి బ్యాంకులో ఖాతా తెరిచి నగదు నమోదు చేసుకోవడానికి ప్రోత్సహించడం. గ్రామంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాముఖ్యతనిస్తూ, ఎవరికీ ఎలాంటి అంటూ రోగాలు రాకుండా జాగ్రత్తపడటం. గ్రామంలో అందరి సమేతంగా మద్యపానాన్ని నిషేధించి అభివృద్ధిలో పరుగులు తీసేవిధంగా తీర్చిదిద్దడం అనేది



యావత్తు రాష్ట్రానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. ఇవియే గాకుండా గ్రామాలలో గ్రామ ప్రథమ పౌరులే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన గ్రామాల గురించి తెలుసుకొని, వాటిని ఆదర్శంగా తీసుకొని ఎన్నికైన సర్పంచులు వాటితో సహా, మారుతున్న కాలానుగుణంగా మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, యావత్తు రాష్ట్రంలో ప్రతిగ్రామం అభివృద్ధిలో ఒకరికొకరు పాటుపడుతూ, గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, దేశాభివృద్ధి జరగాలంటే గ్రామాలాభివృద్ధి కీలకమని ప్రత్యక్షంగా రుజువు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా ఛాలెంజ్‌గా తీసుకొని అధిక ధనాన్ని ఖర్చుచేసి, మద్యాన్ని ఏరులై పారిస్తూ, తను నష్టపోయి, ఇతరులను ఇబ్బందులపాలు చేయకుండా చూసుకోవాల్సిన భాద్యత ఎంతైనా ఉన్నది. గ్రామంలోని ప్రజలంతా కలిసికట్టుగా వుండి అభివృద్ధిని కాంక్షిస్తూ వీలైతే యునానిమస్‌గా ఎలాంటి ఎన్నికలు లేకుండా నిస్వార్థ పరుడిని, గ్రామ క్షేమం, సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే వ్యక్తులను ఎన్నుకోవడం ఎంతో మంచి పరిణామం.


-డా. పోలం సైదులు, 9441930361

బీబీబీపీ ప్రకటనలకు రూ.364 కోట్లు



ఢిల్లీ: భేటీ బచావో భేటీ పడావో(బీజీబీపీ) క్యాంపెయిన్ ప్రకటనలకు 2014 నుంచి రూ.364 కోట్ల రూపాయలను కేంద్రం ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్ శుక్రవారం లోక్‌సభకు లిఖిత పూర్వకంగా తెలియజేశారు. 2018-19 (డిసెంబర్31,2018 వరకు)లో క్యాంపెయిన్ అడ్వర్టయిజింగ్‌పై అత్యధికంగా 155.71 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. 2014-15లో 18.91కోట్లు, 2015-16లో 24.54 కోట్లు 2016-17లో 29.79కోట్లు 2017-18లో 135.71 కోట్లను కేంద్రప్రభుత్వం ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. 2015లా జనవరిలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా హర్యానాలోని పానిపట్టులో బీబీబీపీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఐక్యతా విగ్రహానికి కేంద్రం రూ.300కోట్లు



ఢిల్లీ: గుజరాత్‌లోని ప్రపంచంలోనే ఎత్తైన ఐక్యతా విగ్రహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 300 కోట్లు విడుదల చేసినట్లు శుక్రవారం కేంద్రమంత్రి రాధాకృష్ణన్ లోక్‌సభకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత మల్లిఖార్జున ఖర్గే అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాధాకృష్ణన్ పార్లమెంట్‌కు ఈ వివరాలను తెలియజేశారు. ఐక్యతా విగ్రహానికి నిధులు మంజూరు చేయాలంటూ ఏ ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఆర్థికశాఖ సూచించలేదని ఆయన తెలిపారు. విగ్రహ నిర్మాణానికి విదేశీ నిధుల గురించి ఆర్థికమంత్రిత్వశాఖ వద్ద ఎటువంటి వివరాలు లేవని ఆయన పేర్కొన్నారు. దాదాపు 3,000 కోట్లతో నిర్మించిన ఐక్యతా విగ్రహాన్ని గతేడాది అక్టోబర్ 31న జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించిన విషయం తెలిసిందే.

ఐదేళ్లలో 27 మంది ఆర్థిక నేరగాళ్లు పారిపోయారు



ఢిల్లీ: గడిచిన ఐదేళ్ల కాలంలో 27మంది ఆర్థికనేరగాళ్లు, దివాలా తీసిన వ్యాపారవేత్తలు దేశం వదిలి పారిపోయినట్లు శుక్రవారం కేంద్రమంత్రి శివ్ ప్రతాప్ శుక్లా లోక్‌సభకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ 27 మందిలో 20మందిపైన రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసేందుకు ఇంటర్‌పోల్ సంప్రదించిందని, ఇప్పటికే దేశం వదిలి పారిపోయిన 8మందిపై ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆరుగురి కేసుల్లో నిందితుల అప్పగింతకు కోరినట్లు ఆయన తెలిపారు. మరోవైపు విజయ మాల్యాను భారత్‌కి అప్పగించాల్సిందిగా యూకే ప్రభుత్వాన్ని లండన్ వెస్ట్‌మినిస్టర్ కోర్టు ఆదేశించిన విషయాన్ని శుక్లా ఈ సందర్భంగా గుర్తుచేశారు.

నిర్వహణలో 4వేల పీఎంబీజేపీ కేంద్రాలు

కేంద్రమంత్రి మాండవియా



ఢిల్లీ: 2018 ముగిసేనాటికి దేశవ్యాప్తంగా 4,677 ప్రధాన్ మంత్రి భారతీయ జన్ ఔషధి పరియోజన(పీఎంబీజేపీ) కేంద్రాలు నిర్వహణ లో ఉన్నాయని ఓ ప్రశ్నకు సమాధానంగా శుక్రవారం కేంద్రమంత్రి మన్‌సుఖ్ ఎల్ మాండవియా రాజ్యసభకు తెలియజేశారు.

ఈ కేంద్రాలు పేషెంట్లకు నాణ్యమైన జనరిక్ మందు లను తక్కువ ధరకే అందిస్తాయి. 2018 డిసెంబర్ 31ముగిసే నాటికి 417కోట్ల రూ పాయల విలువైన అన్‌బ్రాండెడ్ జనరిక్ మందులను పీఎంబీజేపీ కేంద్రాల ద్వారా అమ్మినట్లు మాండవియా పేర్కొన్నారు.

ఆరెంజ్‌తో ఆపిల్‌కు పోలికా..?

◆ మాది రక్షణ ఒప్పందం.. మీది రక్షణ కోసం ఒప్పందం ◆ లాభం లేకే రాఫెల్‌ను మధ్యలో వదిలేశారు ◆ సెప్టెంబర్ నాటికి దేశానికి తొలి రాఫెల్ విమానం ◆ లోక్‌సభలో రక్షణ మంత్రి రెండు గంటల ప్రసంగం ◆ నిర్మలకు రాహుల్ కౌంటర్ ఎటాక్



న్యూఢిల్లీ: రాఫెల్‌పై పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ఒకరిపై మరొకరు సంధిస్తున్న వాగ్బాణాలు అసలు విషయాన్ని మరిచి వ్యక్తిగత విమర్శల వరకు వెళ్తున్నాయి. రాఫెల్ అంశంపై శుక్రవారం లోక్‌సభలో ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తనదైన శైలిలో బదులిచ్చారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడే ఫ్రాన్స్‌తో రాఫెల్ ఒప్పందం జరిగినప్పటికీ.. కాంగ్రెస్ నేతలకు అందాల్సిన డబ్బులు అందకపోవడం వల్లే రాఫెల్‌పై ముందడుగు పడలేదని నిర్మల ఆరోపించారు.

బోఫోర్స్ స్కాం..రాఫెల్ ఓ ఒప్పందం

బోఫోర్స్ గురించి నేను మాట్లాడను.. ఎందుకంటే అదో స్కామ్. రాఫెల్ అలాంటిదికాదు.. బోఫోర్స్ స్కాం వల్లే కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోయింది. రాఫెల్ ఒప్పందం మోడీని మరోసారి అధికారంలోకి తీసుకోస్తుంది. కాంగ్రెస్‌కు దేశ ప్రయోజనాల కంటే తమ పార్టీ ట్రెజరీ నింపాడమే ముఖ్యమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రాఫెల్ ఒప్పందం ఫైనల్ అయ్యిందన్న ఆమె.. 2019 సెప్టెంబర్‌లో తొలిరాఫెల్ విమానం దేశానికి వస్తుందన్నారు. 2022 నాటికి 36 రాఫెల్ యుద్ధవిమానాలు భారత్ చేరుకుంటాయని తెలియజేశారు. యూపీఏ ప్రభుత్వం ఫ్రాన్స్‌తో చేసుకున్న రాఫెల్ ఒప్పందం కంటే తాము చేసుకున్న ఒప్పందం ధర 9 శాతం తక్కువని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

యాపిల్‌తో నారింజకు పోలికా..?

రాఫెల్ ఒప్పంద ధరలను కాంగ్రెస్ పార్టీ యాపిల్ పండును నారింజ పండుతో పోల్చినట్లుంది. యూపీఏ ఒప్పంద ధర రూ. 526 కోట్లు.. ఎన్డీఏ ఒప్పంద ధఱ రూ.1600 కోట్లు అని పదేపదే చెబుతున్నారు. 2007 నాటి ధరలు 2016లో అలాగే ఉంటాయా..? 2007లో కోట్ చేసిన ధరలు అలాగే కొనసాగించాలంటే ఎలా..? సామాన్య యుద్ధవిమానంతో శక్తివంతమైన యుద్ధవిమానం ధరలను పోలుస్తారా..? అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ఏఎల్‌పై ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెచ్ఎల్‌కు లక్ష కోట్ల రూపాయల కాంట్రాక్ట్ ఇప్పించిన విషయం కాంగ్రెస్ నేతలకు తెలుసా..? అధికారంలో ఉన్నప్పుడు రాఫెల్ ఒప్పందాన్ని ఆపేశారు. భారత వాయుసేనను మరిచిపోయారు. రాఫెల్ ఒప్పందం మీకు సరితూగలేదు.. మీకు డబ్బు అందలేదు.. అందుకే ఒప్పందాన్ని ముగించలేకపోయారు. అని నిర్మలా సీతారామన్ కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. మాది రక్షణ ఒప్పందం- మీది రక్షణ కోసం ఒప్పందం.

ప్రధానిని కాంగ్రెస్ అవమానించజాలదు

రాఫెల్ ఒప్పందంపై లోక్‌సభ చర్చ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహంతో ఊగిపోయారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధాని మోడీని.. దొంగ, అబద్ధాల కోరు అని అభివర్ణించడాన్ని తప్పుబడుతూ.. తనను, ప్రధాని మోడీని అవమానించే దమ్ము ఎవరికీ లేదని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. లోక్‌సభలో రాఫెల్‌పై చర్చ సందర్భంగా తాను సంధించిన ప్రశ్నలకు బదులివ్వలేక నిర్మలా సీతారామన్ పారిపోయారని వ్యాఖ్యానించారు. నేనడిన ప్రశ్నల్లో ఒక్క దానికీ రక్షణ మంత్రి బదులివ్వలేకపోయారు. అనిల్ అంబానీ పేరును కూడా ప్రస్తావించలేకపోయారు. రాఫెల్ చర్చల్లో ఎవరెవరు పాల్గొన్నారు.. ఎయిర్‌ఫోర్స్ చీఫ్, రక్షణ మంత్రి, కార్యదర్శులు, ఎయిర్‌ఫోర్స్ అధికారులా.. ప్రధానమంత్రి బైపాస్ సర్జరీ ఎప్పుడు చేశారు..? అందుకు ఎయిర్‌ఫోర్స్ అధికారులు అభ్యంతరం తెలపలేదా..? అవునా..కాదా అని ప్రశ్నించా. దేనికీ నిర్మలా సీతారామన్ బదులివ్వలేదు... నేనడిన ప్రశ్నలకు బదులివ్వకుండా లోక్‌సభలో అవమానించామని రక్షణమంత్రి నాటకమాడారు. ఆమెవన్నీ అబద్ధాలే అని చెప్పా.. అని రాహుల్ చెప్పుకొచ్చారు.



మరోసారి కన్ను గీటిన రాహుల్

రాఫెల్ ఒప్పందంపై లోక్‌సభలో చర్చ జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కన్నుగీటారు. తమిళనాడు ఎంపీ తంబిదురై రాఫెల్‌పై మాట్లాడుతున్న సమయంలోతన వెనకున్న నేతతో మాట్లాడుతూ రాహుల్ కన్నుగీటారు. రాహుల్ కన్ను గీటిన వీడియో కెమెరాకు చిక్కడంతో వైరల్‌గా మారింది. గతేడాది జూలైలో ఎన్డీఏ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాహుల్ గాంధీ ఇలాగే కన్నుగీటారు. అవిశ్వాస తీర్మానం సందర్భంగా ప్రసగించిన తర్వాత అనూహ్యంగా ప్రధాని మోడీని ఆలింగనం చేసుకుని తన సీట్లో కూర్చున్న రాహుల్... ఎంపీ జ్యోతిరాధిత్య సింధియాను చూస్తూ కన్నుగీటారు.

మేమొస్తే రాఫెల్‌పై విచారణ

వచ్చేలోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాఫెల్‌పై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. తమ ప్రభుత్వమొస్తే రాఫెల్‌లో అవకతవకలకు పాల్పడిన వారిపై నేర విచారణ జరిపించేలా ఆదేశిస్తామన్న రాహుల్.. రాఫెల్‌పై విచారణ అనేది తమ తీర్పులో భాగం కాదని తెలియజేసిందని గుర్తు చేశారు.

కేరళలో కొనసాగుతున్న ఉద్రిక్తత

◆ రాళ్లు, పెట్రోబాంబులతో ఆందోళనకారుల దాడి ◆ రెండు రోజుల్లో 1,369 మంది అరెస్టు.. 801 కేసులు నమోదు




తిరువనంతపురం: శబరిమల పుణ్యక్షేత్రంలోకి ఇద్దరు మహిళల ప్రవేశం అనంతరం చెలరేగిన హింసాత్మక సంఘటనలు మరింత ఉద్ధృతమై కేరళ రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తత కొనసాగుతోంది. శుక్రవారం కూడా ఆందోళనకారులు పలుప్రాంతాల్లో రాళ్లు, పెట్రోబాంబులు విసరటంతో ఉద్రిక్తత కొనసాగింది. గురువారం కొన్ని హిందూ సంస్థలు ఆందోళనకు పిలుపునివ్వడంతో హింసాత్మక ఘటనలు చెలరేగాయని పోలీసులు తెలిపారు. రెండు రోజుల వ్యవధిలో 801 కేసులు నమోదు చేసి సుమారు 1,369మంది అరెస్టు చేశామని తెలిపారు. అదేవిధంగా 717మందిని ముందస్తు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నామని శుక్రవారం పోలీసులు మీడియాకు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున కోజీకోడ్‌లోని పెరంబరాలో మలబార్ దేవస్థానం బోర్డు సభ్యుడు కే.శశికుమార్ నివాసంపై ఆందోళనకారులు పెట్రోబాంబులు విసిరారని పోలీసులు తెలిపారు. పాతానంతిట్టలోని అదూర్‌లోని మొబైల్ షాపుపై ఆందోళనకారులు పేలుడు పదార్థాలు విసిరారన్నారు. తరుచుగా రాజకీయ పరంగా బీజేపీ, సీపీఎం శ్రేణుల మధ్య ఘర్షణలు చోటుచేసుకునే కన్నూర్‌లో నాలుగు పెట్రోబాంబుల దాడి ఘటనలు జరిగాయన్నారు. ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని సుమారు 200 మందిని అరెస్టు చేశామన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కన్నూర్‌లోని స్థానిక బీజేపీ కార్యాలయానికి నిప్పు పెట్టారని పోలీసులు తెలియజేశారు. పాతానంతిట్ట, కన్నూర్, కోజీ కోడ్, తిరువనంతపురంలో బీజేపీ, సీపీఎం కార్యక ర్తలు పరస్పరం వారి నివాసాలపై రాళ్లు రువ్వుకు న్నారన్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేం దుకు పోలీసులు వాటర్ కానాన్లు, లాఠీలు ఉపయోగిస్తాన్నారని అన్నారు.

అయ్యప్పను దర్శించుకున్న శ్రీలంక మహిళ

శబరిమల ఆలయంలోకి ఇద్దరు మహిళలు ప్రవేశించడంపై చెలరేగిన అల్లర్లు చల్లారక ముందే మరో మహిళ గురువారం అయ్యప్పను దర్శించు కున్నారు. అయ్యప్పను దర్శించుకున్న మహిళను శ్రీలంకకు చెందిన శశికళగా పోలీసులు గుర్తిం చారు. ఆమె పాస్‌పోర్టులో పుట్టిన తేదీ డిసెంబర్ 3, 1972న జన్మించినట్టు నమోదై ఉంది. శశికళతోపాటు ఆమె బంధువులు కూడా వచ్చారని, రాత్రి 9.30కి దర్శనం పూర్తి చేసుకుని తిరిగి 11గంటలకు క్షేమంగా పంపకు చేరుకున్నారని పోలీసులు తెలిపారు. పోలీస్‌ల పర్యవేక్షణలో ఆమె దర్శనం చేసుకున్నారని తెలిపారు. శశికళకు, ఆమె బంధువులకు భద్రత కలిపించేందుకు పోలీసులు మఫ్టీలో వెళ్లినట్టు సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించారు.

10కి 'అయోధ్య' కేసు వాయిదా




న్యూఢిల్లీ: అయోధ్యలోని రామజన్మభూమి-బాబ్రీ మసీదు భూవివాదంపై విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కివాయిదా వేసింది. ఈ కేసులో తదుపరి విచారణ తేదీపై జనవరి 10న నిర్ణయం తీసుకోనున్నట్టు సుప్రీంకోర్టు తెలిపింది. సుప్రీం ధర్మాసనం శుక్రవారం తమ సమక్షానికి కేసు విచారణ రాగానే కేవలం 30సెకన్లలోనే తమ నిర్ణయాన్ని ప్రకటిస్తూ వాయిదా వేసింది. తగిన ధర్మాసనం ఈ కేసుపై విచారణ జరుపుతుందని చీఫ్ జస్టిస్ గొగొ య్ తెలిపారు. ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగొ య్, జస్టిస్ ఎస్‌కే కౌల్‌తో కూడిన ధర్మాసనం అయోధ్య కేసులో విచారణకు తేదీల ఖరారుపై జనవరి 10న తగిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేస్తుందని తెలిపింది.

అయేషా కేసులో సీపీతో సిబీఐ భేటీ

అమరావతి, ఆంధ్రప్రభ: ఆయేషా మీరా హత్య కేసులో తగిన సహకారం అందించాలంటూ సీబీఐ అధికారుల బృందం విజయవాడ పోలీసు కమిషనర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావును కోరింది. సీబీఐ డీఐజీ చంద్రశేఖర్ నేతృత్వంలోని అధికారుల బృందం శుక్రవారం విజయవాడ కమిషనరేట్‌కు వచ్చి కమిషనర్‌తో కొద్దిసేపు భేటీ అయ్యింది. ఆయేషా మీరా హత్య కేసు దర్యాప్తు బాధ్యతలను రాష్ట్రహైకోర్టు సీబీఐకి అప్పగించిన విషయం తెలిసింది. ఈ క్రమంలోనే హైదరాబాద్ సీబీఐ పోలీసు స్టేషన్‌లో ఆయేషా మీరా హత్య, విశాఖ సీబీఐ పోలీసు స్టేషన్‌లో కోర్టులో సాక్ష్యాల ధ్వంసంపై రెండు వేర్వేరు కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ నుంచి వచ్చిన సీబీఐ అధికారుల బృందం పోలీసు కమిషనర్‌ను కలిసి ఆయేషా కేసులో శాఖా పరమైన సహకారం అందించడంతో పాటు వసతి, ఇతర ఏర్పాట్లు చేయాలని కోరింది. ఈ సందర్భంగా కమిషనర్ ద్వారకా తిరుమలరావు అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందించనున్నట్లు అధికారులకు హామీ ఇచ్చారు.

ఉత్తమ విధానాలతో తీరప్రాంత పటిష్టత

నేవీ అపెక్స్ కమిటీ భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునేఠ



అమరావతి, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తీరప్రాంత పటిష్ట రక్షణ విషయంలో తూర్పు నావికాదళంతో పాటు ఇండియన్ కోస్ట్‌గార్డు, మెరైన్ పోలీస్, రేవులు, మత్స్య శాఖలు, ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ సూచించారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో కోస్టల్ సెక్యూరిటీ అశంపై విశాఖపట్నం తూర్పు నావికాదళం నేతృత్వంలో 4వ రాష్ట్రస్థాయి అపెక్స్ కమిటీ సమావేశం సీఎస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ పలు అంశాలపై కీలక సూచనలు చేశారు. తీరప్రాంత రక్షణకు సంబంధించి వివిధ శాఖలు, ఏజెన్సీలు పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేయడం ద్వారా తీర ప్రాంత రక్షణకు పటిష్టమైనచర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో చర్చించేఅంశాలపై రాష్ట్రహోంశాఖ ముఖ్యకార్యదర్శి నేతృత్వంలో ఒకకమిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఆకమిటీ ఆయా అంశాలను చర్చించి, సకాలంలో చర్యలు తీసుకోవాలని సీఎస్ పునేఠ ఆదేశించారు. కోస్టల్ సెక్యూరిటీకి సంబంధించి ముఖ్యంగా మత్స్యకారుల బోటుల రిజిస్ట్రేషన్, బోటులకు కలర్‌కోడింగ్, మత్స్యకారులకు బయోమెట్రిక్ గుర్తింపు కార్డులు జారీ తదితర అంశాలకు సంబంధించి తీరప్రాంత రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేసిన, మన రాష్ట్రంలో అమలు చేయాలని మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్‌నాయక్‌ను సీఎస్ ఆదేశించారు. విశాఖపట్నం తూర్పు నావికాధలం ఫ్లాగ్ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వి.ఎ.డీ.ఎం. కరంబీర్‌సింగ్ మాట్లాడుతూ తీరప్రాంత రక్షణకు సంబంధించి వివిధ శాఖలు, ఏజెన్సీలు అన్ని విధాలా తోడ్పాటును అందించాలని కోరారు. తీరప్రాంత రక్షణకు తీసుకోవాల్సిన అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి తీరప్రాంత జిల్లాల్లో కమ్యూనిటీ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ (సీఐపీ)లను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే కృష్ణపట్నం పోర్టు రక్షణకు సంబంధించిన అంశాలు, తమిళనాడుకు చెందని మత్స్యకారులు అనధికారికంగా రాష్ట్రంలోకి ప్రవేశించడం తదితర అంశాలపైనా అపెక్స్ కమిటీలో చర్చించారు.

నిజమైన పౌరులకు ఎన్ఆర్సీలో చోటు

◆ అసోం, మణిపూర్ ర్యాలీల్లో ప్రధాని మోడీ
◆ ఈశాన్య భారతం నుంచి ఎన్నికల ప్రచారం షురూ
◆ త్వరలో పార్లమెంట్‌లో పౌరసత్వ బిల్లు



సిల్చార్(అసోం): నిజమైన పౌరులెవరికీ అసోంజాతీయ పౌర నమోదులో అన్యాయం జరగబోదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. త్వరలోనే అసోం పౌరసత్వ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదిం పజేస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ముంచుకొస్తున్న వేళ 100 రోజుల్లో దేశంలోని 20 రాష్ట్రాల్లో ప్రచారం నిర్వహించాలని భావించిన మోడీ ఈశాన్య భారతం నుంచి ప్రచారాన్ని మొదలుపెట్టారు. కాలీనగర్‌లో బీజేపీ నిర్వహించిన విజయ సంకల్ప సమావేశ ర్యాలీలో పాల్గొన్న మోడీ.. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే నిజమైన పౌరులకు అన్యాయం జరిగిందని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలియజేశారు. అసోం ప్రజలకు రాజ్యాంగపరంగా, చట్టపరంగా రక్షణ కల్పించేందుకు క్లాస్ 6ను అమ లు చేస్తామన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ వైపు నిలిచిన అసోం ప్రజల రుణం తీర్చుకునేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

నాలుగేళ్లలో 12 లక్షల కోట్ల ప్రాజెక్టులు

గత ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రాజెక్టులను పక్కనబెట్టడం వల్లే మణిపూర్ అభివృద్ధి ఆమడ దూరంలో ఉండేదని ప్రధాని మోడీ అన్నారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 12 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో బీజేపీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నమోడీ.. గత ప్రభుత్వం రూ.100 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం ప్రస్తుతం ఆ ప్రాజెక్టుల వ్యయం రూ.200-250 కోట్లకు పెరిగిపోయిందని చెప్పారు. మణిపూర్ పర్యటనలో భాగంగా 8 కీలక ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ..నాలుగు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఐక్యత, వైవిధ్యాలకు మారుపేరుగా చెప్పుకునే మణిపూర్ మహిళలు స్వాతంత్ర సంగ్రామంలోనూ కీలక పాత్ర పోషించారని మోడీ గుర్తు చేశారు. గత నాలుగేళ్లలో మణిపూర్‌లో 2500 కి.మీ మేర జాతీయ రహదారులు నిర్మించిందన్నారు.

మైనర్ల రక్షణ చర్యలపై నివేదిక అందజేయండి: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: కేంద్రంతోపాటు మేఘాలయ ప్రభుత్వం గనిలో చిక్కుకున్నవారిని కాపాడేందుకు తీసుకున్న చర్యలకు సంబంధించిన మొత్తం వివరాలతో ఈ నెల 7లోగా పూర్తి నివేదిక అందజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. సుప్రీం జస్టిస్ ఏకే సిక్రి, జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కూడా ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గనిలో చిక్కుకున్నవారిని రక్షించేందుకు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా ఉన్నాయని సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. గని బ్లూప్రింట్ కూడా లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తరఫున హాజరైన మెహతా తెలిపారు. మేఘాలయలోని తూర్పు జయంతియా జిల్లాలో డిసెంబర్ 13న సుమారు 15మంది మైనర్లు బొగ్గుగనిలో చిక్కుకుపోయిన సంగతి విదితమే.

ఉగ్రవాద సానుభూతిపరుడు అరెస్టు

న్యూఢిల్లీ : ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రేరేపితమై నిషేధిత ఐఎస్ఐఎస్ సంస్థ సభ్యులకు రహస్యంగా ఆయుధాలు సమకూర్చుతున్నాడన్న ఆరోపణ నేపథ్యంలో 21 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసినట్టు నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అధికారులు శుక్రవారం ప్రకటించారు. గురువారం అర్ధరాత్రి మీరట్‌లో నయీంను అదుపులోకి తీసుకున్నట్టు వివరించారు. ఈ వ్యవహారంలో మరో 10 మందిని కూడా అరెస్టు చేసినట్టు ఎన్ఐఏ తెలిపింది. అరెస్టయిన వారిలో ఉత్తర్‌ప్రదేశ్, అమ్రోహ నుంచి ముఫ్తీ కూడా ఉన్నట్టు చెప్పుకొచ్చింది. ఇతను ఢిల్లీలోని రాజకీయ నేతలు, ప్రభుత్వ అధికారులను లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడులకు ప్రణాళిక రచించినట్టు విచారణలో వెల్లడైనట్టు అధికారులు వెల్లడించారు. ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఆత్మాహుతిదాడికి సంబంధించిన మందుగుండు సామాగ్రితో పాటు 112 అలారం వాచీలు, దేశీయంగా తయారైన రాకెట్ లాంచర్‌ను ఎన్ఐఏ స్వాధీనం చేసుకుంది. మారణహోమం సృష్టించడానికి అందరూ సిద్ధమై ఉన్నారని, పలుచోట్ల టైం బాంబులు, పైప్ బాంబుల బిగించి రిమోట్ కంట్రోల్ ద్వారా పేల్చడమే మిగిలి ఉండిందని అధికారులు తెలిపారు. హర్కత్ ఉల్ హర్బ్ ఎ ఇస్లాం (ఇస్లాం మతం కోసం యుద్ధం) అనే కోడ్‌తో మారణహోమం సృష్టించేందుకు యత్నించినట్టు వివరించారు. దాడులకు మాస్టర్ మైండ్‌గా మహ్మద్ సుహేల్ (29)గా గుర్తించడం జరిగిందని, నోయిడాలోని అమిటీ వర్సిటీలో ఇంజినీరింగ్ విద్యనభ్యసిస్తున్నాడని తెలిపారు. పట్టుబడిన వారిలో విద్యార్థులే ఎక్కువ మంది ఉన్నట్టు ఎన్ఐఏ తెలిపింది.

తగ్గుతున్న మలేరియా కేసులు

న్యూఢిల్లీ : భారత్‌లో క్రమంగా మలేరియా కేసులు తగ్గుముఖం పడుతున్నాయని, 2016తో పోలిస్తే 2017లో 3 మిలియన్ కేసులు తక్కువగా నమోదైనట్టు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు నడ్డా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రిపోర్టును చదివి వినిపించారు. 2017లో 194 మరణాలు సంభవిస్తే, 2018లో 54 మాత్రమే నమోదైనట్టు వివరించారు. భారత్‌లో 2016తో పోలిస్తే 2017లో 24 శాతం మలేరియా కేసులు తగ్గినట్టు డబ్ల్యూహెచ్ఓ ద్వారా వరల్డ్ మలేరియా 2018 రిపోర్టు ప్రచురించింది. క్వశ్చన్ అవర్‌లో నడ్డా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పర్యటన, ప్రభుత్వం కృషి ఫలితంగానే ఈ అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. వ్యాధి గుర్తించిన వెంటనే పూర్తిస్థాయి వైద్యం అందించినట్టు తెలిపారు. మలేరియా కేసుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం రెగ్యులర్‌గా మాట్లాడుతూ వచ్చిందన్నారు.

కూలిన బిల్డింగ్‌లో అక్రమ వ్యాపార కార్యకలాపాలు

ఢిల్లీ: వెస్ట్ ఢిల్లీలో గురువారం రాత్రి రెండంతస్తుల ఫ్యాక్టరీలో పేలు డు సంభవించి భవనం కూలిపోయి 7గురు మరణించిన ఘట నలో అధికారులు శుక్రవారం కీలక విషయాలను వెల్లడించారు. ఆ ఫ్యాక్టరీలో అక్రమంగా వ్యాపార కార్యక్రమాలు జరుగు తున్నాయని, నెల రోజుల క్రితం ఫ్యాక్టరీ యజయానికిసౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్(ఎస్‌డీఎమ్‌సీ) నోటీసు జారీ చేసినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. బిల్డింగ్ కూలిన ప్రాంతం సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ వెస్ట్ జోన్ పరిధిలోకి వస్తుందని, ఘటన జరిగిన తర్వాత ఎస్‌డీఎమ్‌సీ బృందం ఘటనాస్థలిని పరిశీలించి ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సిబ్బందికి రెస్క్యూ ఆపరేషన్‌లో సహాయం అందిచినట్లు ఆయన తెలిపారు. ఫ్యాక్టరీ ఓనర్‌పై అంకిత్ గుప్తాపై కేసు నమోదు చేసినట్లు డీసీపీ మోనికా భరద్వాజ్ తెలిపారు. భవనం కూలిన ఘటనలో అంకిత్ గుప్తాకి కూడా స్వల్ప గాయాలయ్యాయని, ప్రస్తుతం అతడు ట్రీట్మెంట్ పొందుతున్నాడని మోనికా భరద్వాజ్ తెలిపారు.

స్వల్పంగా తగ్గిన సేవల రంగం జోరు

• డిసెంబర్‌లో 53.2 పాయింట్లకు

న్యూఢిల్లీ : దేశంలో గత నెలలో సేవలరంగంలో కార్యకలాపాలు స్వల్పంగా తగ్గాయి. నవంబర్‌తో పోల్చుకుంటే డిసెంబర్‌లో కంపెనీలకు కొత్త ఆర్డర్లు తగ్గాయి. వ్యాపార కార్యకలాపాలు మందగించాయని, అయితే ఉద్యోగావకాశాలు మాత్రం మెరుగుపడ్డాయని నిక్కీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటి సూచి పేర్కొంది. డిసెంబర్‌లో సేవలరంగం సూచి 53.2 పాయింట్లకు దిగిరాగా.. నవంబర్‌లో 53.7 పాయింట్లకు ఎగబాకింది. డిసెంబర్‌లో పీఎంఐ సేవల రంగం స్వల్పంగా తగ్గినా.. వరుసగా గత ఏడు నెలల నుంచి 50 పాయింట్లపైనే నమోదవుతూ వస్తోంది. సూచి 50 పాయింట్లపైన ఉంటే మెరుగ్గా ఉన్నట్లు తగ్గితే మాత్రం మందగమనంలో ఉన్నట్లు లెక్క. మొత్తానికి భారతీయ సేవలరంగం మాత్రం క్రమంగా పుంజుకుంటోందని.. కొత్త వ్యాపారాలు, ఉద్యోగావకశాలు మెరుగుపడుతున్నాయని ఐహెచ్ఎస్ మార్కిట్ ప్రిన్సిపల్ ఆర్థికవేత్త పోల్లాయన్నా డీ లామా తాజా నివేదికలో వెల్లడించారు.



చిన్న రుణాలకు... సడలింపులొద్దు

• ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతింటుంది : ఫిచ్ రేటింగ్




న్యూఢిల్లీ : కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ ఒత్తిడితో రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చిన్న వ్యాపారుల రుణాలను ఒక్కసారి పునర్నిర్మించాలన్న ప్రతిపాదనపై పెద్దెత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రుణాలను పునర్నిర్మించడం ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొనే వారికి క్రమశిక్షణ కొరవడుతుం దని మెజారిటి విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

తాజాగా రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ కూడా దీనిపై స్పందించింది. సూక్ష్మ,చిన్న మధ్య తరహా వ్యాపారుల రుణాలపై కొన్ని రకాల సడలింపు వల్ల నిజాయి తీగా వ్యాపారాలు చేసుకొని బకాయిలు చెల్లించాలనుకునే వారు కూడా దీన్ని సాకుగా చూపించి వారు కూడా రుణ పునర్నిర్మాణానికి దరఖాస్తు చేసుకుంటారని ఫిచ్ రేటింగ్ అసోసియేట్ డైరెక్టర్ కరణ్ గుప్తా చెప్పారు.

రిజర్వుబ్యాంకు గవర్నర్‌గా పగ్గాలు చేపట్టిన తర్వాత శక్తికాం త దాస్ తక్షణమే చిన్న వ్యాపారు లకు ఊరట కలిగించేందుకు ముందుగా విధాన నిర్ణయాల్లో మార్పులు చేశారు. అయితే ఇక్కడ ఆశ్చర్యం కలిగించే అంశం ఏమింటే ఆర్‌బీఐ ఆర్థిక స్థిరత్వ నివేదికను ఒక్క రోజు ముందు విడుదల చేసింది. ఈ నివేదికలో ప్రభుత్వరంగానికి చెందిన బ్యాం కుల నుంచి తీసుకున్న చిన్న వ్యాపారుల రుణాలు పెద్దమొత్తంలో మొండిబకాయిలు మారు తున్నాయన్ని పేర్కొంది. ఆ తర్వాతి రోజున ఆర్‌బీఐ చిన్న వ్యాపారులకు ఊరట కలిగించే కొత్త విధాన నిర్ణయం తీసు కుంది. ఆర్‌బీఐ తీసుకొన్న ఈ నిర్ణయంపై ఆర్థికవేత్తలు పెద్దెత్తున విమర్శలు గుప్పిం చారు. ఇప్పటికే బ్యాంకింగ్ వ్యవస్థ మొండిబకాయిలతో సతమతమవుతుంటే తాజా నిర్ణయంతో ఈ మొండిబకా యిల సమస్య మరింత పెరిగి పోతుందని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో కూడా చిన్న మధ్య తరహా వ్యాపారులకు ఇచ్చిన కొన్ని రకాల రాయితీల వల్ల బ్యాంకింగ్ రంగంపై ఒత్తిగి పెరిగిందని రుణాలు ఇవ్వడానికి నగ దు లేక ఇబ్బందులు పడ్డాయన్న విషయాన్ని ఆయన గుర్తు చేారు.

విద్యా రుణాల్లో 9 శాతం ఎన్‌పీఏలే

ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకులు విద్యార్థులకు ఇచ్చే రుణాల్లో సుమారు 9 శాతం వరకు మొండిబకాయిలుగా గత ఆర్థిక సంవత్సరంలో మారిపోయాయని ఆర్థిక శాఖ సహాయమంత్రి శివ ప్రతాప్‌శుక్లా లోకసభలో ఒక ప్రశ్న కు సమాధానంగా ఇచ్చారు. విద్యా రుణాల విషయానికి వస్తే మార్చి 31, 2016లో 7.29 శాతం నుంచి మార్చి 31, 2018 నాటికి 8.97 శాతానికి ఎగబాకిందని ఆయన లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.



ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట : ప్రసాద్

రూ.1 లక్ష కంటే తక్కువ మొత్తంలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని మోసం చేసిన కేసులపై కేంద్రప్రభుత్వం రిజర్వుబ్యాంకుతో కలిసి పనిచేస్తుందని కేంద్ర ఐటి మంత్రి రవిశంకర్ ప్రసాద్ శుక్రవారం నాడు రాజ్యసభలో చెప్పారు. ప్రస్తుతం రిజర్వుబ్యాంకు ఇతర బ్యాంకులతో కలిసి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఎగ్గొట్టే కేసులపై దృష్టిపెట్టిందన్నారు. వీటిలో క్రెడిట్, డిబిట్ కార్డులతో పాటు ఎటీఎం కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌కు సంబంధించి రూ.1 లక్ష కంటే ఎక్కువ మొత్తంలో జరిగే మోసాలపై ప్రత్యేక దృష్టి పెడుతుందని ప్రసాద్ అన్నారు. అలాగే డేటా హ్యాకింగ్‌పై కూడా దృష్టి పెట్టినట్లు చెప్పారు.

ఆర్థిక మోసాలు రూ. ఒక లక్ష కంటే ఎక్కువ మొత్తం కేసులపై ఆర్‌బీఐ ఇప్పటికే దృష్టి పెట్టిందన్నారు. ఆర్‌బీఐ తో కలిసి తాము కూడా రూ.1 లక్షల కంటే తక్కువ మొత్తం లావాదేవీ కేసులపై దృష్టి పెడుతున్నట్లు ఆయన తెలిపారు.



అలాగే ఫైనాన్షియల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు ముసాయిదాను తయారు చేశామని, దీని ద్వారా డేటా హ్యాకింగ్‌కు చెక్‌పెడతామన్నారు. సైబర్ ప్రపంచంలో నెలకొన్ని ఒడిదుడుకుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందని ఆయన వివరించారు.

ప్రస్తుతానికి సరిపడా రూ. 2000 నోట్లు

కేంద్రప్రభుత్వం రూ.2000 నోటుపై శుక్రవారం వివరణ ఇచ్చింది. ప్రస్తుతం రూ.2000 నోటు పెద్దమొత్తంలో చలామణిలో ఉంది కాబట్టి, తాత్కాలికంగా ముద్రణ నిలిపివేసినట్లు పేర్కొంది. ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ ట్వీట్ చేస్తూ... ముందు గా వేసుకున్న ప్రణాళిక ప్రకారం అవసరమను కున్నంత స్థాయిలో 2000 నోట్లు ముద్రించామని తెలిపారు. ప్రస్తుతం వ్యవస్థలో రూ.2,000 నోట్లు పెద్దమొ త్తంలో చలామణిలో ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం చలామణి లో ఉన్న కరెన్సీ నోట్లలో 35 శాతం రూ.2,000 నోట్లని ఆయన అన్నారు. ఇటీవల రూ.2,000 నోటు ముద్రణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని గార్గ్ పేర్కొన్నారు.



కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ నల్లధనం వెలికి తీయడానికి,. టెర్రరిస్టులకు నగదు అందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి రూ.500/ రూ. 1,000 నోటును నవంబర్ 8, 2016 అర్ధరాత్రి నుంచి చలామణిని నుంచి తప్పిం చారు. వెంటనే రూ.2,000 నోట్లుతో పాటు కొత్తగా రూ. 500 నోటు డిజైన్‌ను మార్చి చలామణిలోకి తీసుకొచ్చారు. తాజా గురువారం రూ.2,000 నోటు ముద్రణ తగ్గింపు గురించి మీడియాలో వార్తలు రావడంతో ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి గార్గ్ వివరణ ఇచ్చారు.

స్మాల్‌బిజినెస్ ఫిన్ క్రెడిట్‌తో

జట్టు కట్టిన ఐసీఐసీఐ బ్యాంకు

చిన్న, మధ్య తరహా కంపెనీలకు విరివిగా రుణాలు

హైదరాబాద్ : ప్రైవేట్ రంగానికి చెందిన ఐసీఐసీఐ బ్యాంకు .... స్మాల్ బిజినెస్ ఫిన్‌క్రెడిట్ జట్టు కట్టి చిన్న మధ్య తరహాకంపెనీలకు రూ.1 కోటి వరకు రుణాలు మంజూరు చేస్తాయి. ఐసీఐసీఐ బ్యాంకు శుక్రవారం నాడు స్మాల్‌బిజినెస్ ఫిన్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్‌బీఎఫ్‌సీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇదిలా ఉండగా రిజర్వుబ్యాంకు సెప్టెంబర్ 21, 2018న విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం ఈ భాగస్వామ్యం చేపట్టినట్లు ఐసీఐసీఐ వివరణ ఇచ్చింది. ఈ రెండు కంపెనీల భాగస్వామ్యంతో ఆర్‌బీఐ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ) వ్యాపారం చేసుకోవడానికి అనుమతిస్తుంది. దీంతో ప్రాధాన్యత రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వడానికి వీలవుతుందని బ్యాంకు ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉండగా దేశంలోనే మొట్టమొదటిసారి ఒక బ్యాంకు, ఒక ఎన్‌బీఎఫ్‌సీ కంపెనీలు జట్టుగా చేరి రూ.1 కోటి వరకు రుణాలను 15 ఏళ్ల కాలపరిమితిపై కస్టమర్‌కు మంజూరు చేస్తాయని పేర్కొంది. ఒప్పందం ప్రకారం ఐసీఐసీఐ బ్యాంకు ఎస్‌బీఎఫ్‌సీ ఒప్పందం కుదుర్చుకొని ఆస్తిని తనఖాపెట్టుకొని రుణాలు ఎస్‌బీఎఫ్‌సీకి మంజూరు చేస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు నిధులను విడుదల చేస్తుంది. దీంతో చిన్న మధ్య తరహా వ్యాపారులకు రుణాల కోసం ఎదురుచూడాల్సిన అవసరం ఉండదని, కొత్తగా చిన్న వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి రుణాలను ఎస్‌బీఎఫ్‌సీ ద్వారా విడుదల చేస్తామని రవి నారాయణ ఐసీఐసీఐ బ్యాంకు హెడ్ సెక్యూర్డ్ అసెట్స్ చెప్పారు. ఎస్‌బీఎఫ్‌సీ ఎండీ, సీఈవో అసీమ్ ధ్రు మాట్లాడుతూ.. ఐసీఐసీఐ భాగస్వామ్యంతో తమ బ్యాలెన్స్‌షీట్ బలోపేతం అవుతుందన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పట్టణాల్లో పుష్కలంగా రుణాలు ఇవ్వడానికి వీలవుతుందన్నారు.

ఏడాది పోస్టాఫీసు టైం డిపాజిట్

• వడ్డీరేట్లు పెంపు

న్యూఢిల్లీ: ఈ ఏడాది జనవరి - మార్చి త్రైమాసానికి ఒక ఏడాది కాలపరిమితి పోస్టాఫీసు టైం డిపాజిట్.. చిన్న మొత్తాల పొదుపుస్కీంపై ప్రభుత్వం పది బేసిస్ పాయింట్లు వడ్డీరేటును పెంచింది. మిగిలిన చిన్న పొదుపు మొత్తాల స్కీంలు ఉదాహరణకు పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ (పీపీఎఫ్), సుకన్యా సమృద్ధి యోజనా (ఎస్ఎస్‌వై) వడ్డీరేట్లలో ఎలాంటి మార్పుల్లేవని ఆర్థికమంత్రిత్వశాఖ శుక్రవారం నాడు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఏడాది పీఓటిడి వడ్డీరేట్లు 6.9 శాతం నుంచి 7 శాతానికి పెరుగుతుంది. అదే మూడు సంవత్సరాల కాలపరిమితి పీఓటిడి వడ్డీరేట్ల మాత్రం 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 7 శాతానికి సవరించింది. అలాగే రెండు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల కాలపరిమితి పీఓటీడీ వడ్డీరేట్లు 7 శాతం, 7.8 శాతంలో ఎలాంటి మార్పుల్లేవు. అలాగే సేవింగ్స్ డిపాజిట్‌పై ఏడాదికి 4.4 శాతం వడ్డీరేటు యధావిధిగా కొనసాగుతుంది.

9 నెలల్లో 87,507 ట్రాక్టర్లను

విక్రయించిన సోనాలిక

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ట్రాక్టర్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిన సోనాలిక ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ 2018 డిసెంబర్‌లో 20.8 శాతం వృద్ధిరేటుతో 6,066 ట్రాక్టర్లను ఉత్పత్తి చేసింది. ఈ కంపెనీ ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు మొదటి మూడు త్రైమాసికాల్లో 88,507 ట్రాక్టర్లను దేశీయంగా విక్రయించడంతో పాటు ఎగుమతులను కూడా సాధించినట్లు సోనాలిక గ్రూపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమణ్ మిట్టల్ తెలిపారు. సోనాలిక ఈ ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 36 శాతం, దేశీయ మార్కెట్‌లో 18.6 శాతం వృద్ధి నమోదు చేసుకుందని చెప్పారు. డిసెంబర్‌లో 26 శాతం వృద్ధితో 1,014 ట్రాక్టర్లను ఎగుమతి చేసిందని ఆయన తెలిపారు.

పరోక్షపన్నుల వసూళ్ల లక్ష్యం

రూ.11.16 లక్షల కోట్లు

• ఏప్రిల్ – నవంబర్ వసూళ్లు రూ. 6.12 లక్షల కోట్లు




న్యూఢిల్లీ : కేంద్రప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం పరోక్షపన్నుల వసూళ్ల లక్ష్యం రూ.11.16 లక్షల కోట్లుగా నిర్ణయించినట్లు శుక్రవారం పార్లమెంటులో ఆర్థికశాఖ సహాయంత్రి శివప్రతాప్ శుక్లా చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ కాలానికి పరోక్ష పన్నులు వాటిలో సీజీఎస్‌టి, ఐజీఎస్‌టి, జీఎస్‌టి -కాంపన్‌సేషన్ సెస్) అంతా కలిపి రూ.6,12,653.47 కోట్లు వసూలైనట్లు శుక్లాలో లోకసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. కాగా బడ్జెట్ అంచనా ప్రకారం పరోక్ష పన్నులు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రూ.11.16 లక్షల కోట్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన సభకు తెలిపారు. వసూళ్లు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకున్నట్లు సభకు వివరించారు. దీనికి ఆయన ఉదాహరణగా జీఎస్టీ పన్ను పెంచుకునేందుకు వివిధ రకాల వస్తువులపై పన్ను తగ్గించడంతో పాటు ఈ- ఫైలింగ్‌ను తప్పనిసరి చయడంతో పాటు ఈ- పేమెంట్ త్వారా వసూలుచేయడం, చెల్లింపు ఆలస్యం చేస్తే జరిమానా వసూలు చేయడంతో పాటు థర్డ్‌పార్టీ సేవలను వినియోగించుకోవడం ఉదాహరణకు రాష్ట్ర వ్యాట్ విభాగంతో పాటు ఆదాయం పన్ను శాఖలను వినియోగించుకుంటున్నట్లు ఆయన వివరించారు.

పీఎస్‌బీ బ్యాంకుల విలీనంతో

ఉద్యోగాలూడవు

• ఆర్థికమంత్రి జైట్లీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకుల విలీనంతో బ్యాంకు సిబ్బంది ఎవరూ ఉద్యోగాలు కోల్పోరని ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ శుక్రవారంలోకసభలో చెప్పారు. ఈ వారం ప్రారంభంలో ప్రభు త్వానికి చెందిన మూడుబ్యాంకులు విజయాబ్యాంకు, దేనా బ్యాంకులను బ్యాంకు ఆఫ్ బరోడాతో విలీనం చేస్తూ.. కేంద్రకేబినెట్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిం దే. విలీనంతో ఏ ఒక్కరూ ఉద్యోగాలు కోల్పోరని, విలీనం తర్వాత అతి పెద్ద బ్యాంకుగా ఉ దాహర ణకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాగా స్థాయికి చేరుతుందన్నారు. రుణాలు కూడా చౌకగా ఇవ్వవచ్చునని సభకు తెలిపారు.



ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ రికార్డు

• వ్యవసాయ రుణాల్లో మొదటి స్థానం, హౌసింగ్‌లో 4వ స్థానం • సీజీఎం మణి పల్వేశన్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అమరావతి సర్కిల్ వ్యవసాయ రుణాల్లో దేశంలోనే మొదటి స్థానంలో, హౌసింగ్ రుణాల్లో నాలుగవ స్థానంలో నిలిచిందని బ్యాంకు సీజీఎం మణి పల్వేశన్ చెప్పారు. బ్యాంకు మొత్తం రుణాల్లో వ్యవసాయానికి 30 శాతం, హౌసింగ్ 40 శాతం మేరకు మంజూరు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం మీడియా ప్రతినిధులతో మీట్ టు గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్వేశన్ మాట్లాడుతూ, తమ సర్కిల్ రూ.లక్షా 80వేల కోట్ల టర్నోవర్ చేస్తుండగా, ఇందులో రూ.95వేల కోట్ల డిపాజిట్లు సేకరించి రూ.80వేల కోట్ల రుణాలు ఇస్తున్నామని తెలిపారు. 6 శాతం సీడీ నిష్పత్తితో సానుకూల ఫలితాలు సాధిస్తున్నామని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక నగరాల నుంచి హౌసింగ్ రుణాలకు డిమాండ్ పెరుగుతోందని, గత మూడేళ్ళుగా వరుసగా ఎక్కువ రుణాలుఇవ్వడంతో పాటు విజయవాడ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ బ్యాంకు గత మూడేళ్ళుగా 20 శాతం వృద్ధిరేటు నమోదు చేసుకుంటుందని చెప్పారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైనందున ఏపీలో ఈ రంగంలో రుణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, రూ. 25,700 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో రూ.3,390 కోట్ల హౌసింగ్ రుణాలు ఇచ్చా మని ఆయన చెప్పారు. మరోవైపు చిన్న, మధ్యతరహా కంపెనీలను ప్రోత్సహించేందుకు కూడా తమ బ్యాంకు ఇతోథికంగా సహాయం అందిస్తోందని చెప్పారు. రాష్ట్రం లో ప్రస్తుతం 1,073 బ్రాంచీలు ఉన్నాయని, వీటిని విస్తరించే యోచనలో ఉన్నామన్నారు.

48పైసలు బలపడిన రూపాయి

• రూపాయి @69.72




ముంబై : భారతీయ కరెన్సీ రూపాయి శుక్రవారం నాడు ఏకంగా 48 పైసలు బలపడి 69.72 వద్ద స్థిరపడింది. స్థానిక స్టాక్ మార్కెట్లు పుంజుకోవడం తో పాటు ఇతర అభివృద్ధి చెందిన మార్కెట్లు కూడా లాభాలతో ట్రేడ్ అవ్వడంతో సెంటిమెంట్ ప్రకారం డాలర్ బలహీనపడింది. వరుసగా రెండు రోజుల పాటు రూపాయి బలహీ నపడిన తర్వాత శుక్రవారం నాడు ఎగుమతి దార్లు, బ్యాంకులు తమ వద్ద ఉన్న డాలర్లను విక్రయించడంతో రూపాయి బలపడిందని ఫారెక్స్ ట్రేడర్లు చెబుతున్నారు. బ్రెంట్‌క్రూడాయిల్ విషయానికి వస్తే 2.14 శాతం పెరిగి 57.15 డాలర్లకు చేరింది.

శుక్రవారం నాడు విదేశీ సంస్థాగత మదుపరులు రూ.157.72 కోట్లు స్టాక్ మార్కెట్ల నుంచి ఉపసంహరించారు. అదే సమయంలో దేశీయ సంస్థాగత మదుపరులు రూ.240.60 కోట్ల షేర్లు కొనుగోలు చేసినట్ల స్టాక్ మార్కెట్ గణాంకాలు చెబుతున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో శుక్రవారం నాడు రూపాయి 69.95 వద్ద ప్రారంభమై తర్వాత మరింత బలపడి 69.66 మార్క్కకు దిగివచ్చింది. ఎగుమతిదారులు, పెద్దెత్తున డాలర్లు విక్రయించడతో రూపాయి 48 పైసలు బలపడి 69.72 వద్ద ముగిసింది. కాగా గురువారం నాడు వరుసగా రెండో రోజు 2 పైసలు క్షీణించి 70.20 వద్ద స్థిరపడింది. మొత్తానికి రూపాయి 0.5 శాతం బలపడి డాలర్ మారకంతో 70 కంటే దిగువకు దిగివచ్చింది. రూపాయి బలపడ్డానికి కారణం ఇతర అభివృద్దిచెందిన మార్కెట్లలో కూడా ఆయా దేశాల కరెన్సీ బలపడ్డమేనని చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఫెడ్ రిజర్వు సమీప భవిష్యత్తులో వడ్డీరేట్లు పెంచే అవకాశాల్లేవని ఫారెక్స్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మార్కెట్లకు ఫుల్ జోష్!

• కొనుగోళ్లతో కళకళ • గ్లోబల్ మార్కెట్లు లాభాల్లోనే • సెన్సెక్స్ 181 పాయింట్ల వృద్ధి

ముంబై : స్టాక్ మార్కెట్లు వరుసగా రెండు రోజు ల పాటు నష్టాలను చవిచూసిన తర్వాత శుక్రవారం నాడు లాభాలతో ముగిశాయి. ఇన్వెస్టర్లు ప్రస్తుతం ఆకర్షణీయంగా చౌకధరకు లభిస్తున్న షేర్లను పెద్దెత్తున కొనుగోలు చేయడంతో మార్కె ట్లు తిరిగి కళకళలాడాయి. ఇన్వెస్టర్లు ప్రధానంగా టెలికం, లోహ, బ్యాంకిం గ్ రం గానికి చెందిన షేర్లను పెద్దెత్తున కొను గోలు చేశారు. అమెరికా - చైనాల మధ్య చర్చలు జరుగుతాయన్న వార్త లు మార్కెట్లకు కిక్ ఇచ్చాయి. దీంతో గ్లోబల్ మార్కెట్లో రిలీఫ్ ర్యాలీ ఏ ర్ప డి ం ద . మొత్తానికి ఇంట్రాడేలో 350 పాయిం ట్ల వరకు ర్యాలీ ఏర్పడి చివరి 181.39 పాయిం ట్ల లాభంతో 35,695.10 వద్ద స్థిరపడింది. నిఫ్టీ విషయానికి వస్తే 55.10 పాయింట్లు లాభపడి 10,727. 35 వద్దముగిసింది. కాగా ఈ వారం మొత్తానికి చూస్తే సెన్సె క్స్ 381.62 పాయింట్లు నిఫ్టీ 132.55 పాయింట్లు నష్టపో యింది. బీఎస్ఈలో అత్యధి కంగా లాభపడిన షేర్ల విషయానికి వస్తే ఎస్ బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టాటామోటార్స్, వెదాంత, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంకు షేర్లు 3.05 శాతం వరకు లాభపడ్డాయి. దీనికి వ్యతిరేకంగా నష్టపోయిన షేర్లలో హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఇన్ఫోసిస్, హీరోమో టోకార్ప్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా షేర్లు 1.55 శాతం వరకు నష్టపోయాయి. మొత్తానికి చూస్తే టెలికం, మెటల్, యుటిలిటి, ఫైనాన్స్ రంగానికి చెందిన షేర్లు రెండు శాతం వరకు లాభప డ్డాయి. ప్రభుత్వరంగానికి చెందిన పీఎన్‌బీ, యూనియన్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆంధ్రాబ్యాంకు, ఎస్‌బీఐ షేర్లు నాలుగు శాతం వరకు పెరిగాయి.




చైనా అమెరికాతో చర్చలకు సిద్ధం కావడంతో గ్లోబల్ ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ మరింత బలపడింది. వచ్చే వారం ప్రారంభంలో అమెరికాకు చెందిన ప్రభుత్వ బృందం చైనాకు వెళ్లి అక్కడి అధికారులతో ముఖాముఖి చర్చలు జరుపు తారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌కు కూడా తాత్కా లికంగా వాణిజ్య యుద్ధానికి తెరదించడా నికి అంగీకరించారని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో వెల్లడించిం ది. ఇదిలా ఉండగా విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లు గురువారం నాడు రూ.972.81 కోట్ల షేర్లు విక్రయిస్తే.. దేశీయ సంస్థాగత మదుపరులు రూ.34.52 కోట్ల షేర్లు కొనుగోలు చేసినట్లు బీఎస్ఈ గణాంకాలు తెలియజేసున్నాయి. ఈ వారానికి మార్కెట్ చివరి ట్రేడింగ్ రోజు శుక్రవారం మాత్రం కోలుకోవడంతో ఇన్వెస్టర్లు కాస్తా ఊపిరి పీల్చుకున్నారు. పీఎస్‌బీ బ్యాంకు షేర్లు కోలుకున్నాయి.ప్రభుత్వం బ్యాంకు లకు పెద్దమొత్తంలో మూలధ నం సమకూరుస్తామని ప్రకటించడంతో ఈ షేర్లు అ మాంతం పెరిగిపో యా యి. ఇక గ్లోబల్ మా ర్కెట్ల వి షయానికి వస్తే ఆసియాతో పాటు ఐరోపా మార్కెట్లు లాభాలతో ముగిశాయి.

విదేశీ మారకద్రవ్యం నిల్వలు

రూ.393.404 బి.డాలర్లు

• 116.4 మిలయన్ డాలర్లు పెరిగాయి



ముంబై: డిసెంబర్ 28తో ముగిసిన వారాంతానికి రిజర్వుబ్యాంకు వద్ద విదేశీ మారకద్రవ్యం నిల్వలు ఏకంగా 116.4 మిలియన్ డాలర్లు పెరిగి 393.404 బిలియన్ డాలర్లకు చేరాయని ఆర్‌బీఐ విడుదల చేసిన తాజా గణాంకాలను బట్టి తెలుస్తోంది. అంతకు ముందు వారం కూడా ఆర్‌బీఐ వద్ద విదేశీ మారకద్రవ్యం ఆస్తులు 106.3 మిలియన్ డాలర్లు పెరిగి 368.077 బిలియన్ డాలర్లకు చేరాయి. ఆర్‌బీఐ వద్ద విదేశీ మారకద్రవ్యం నిల్వల్లో అమెరికా డాలర్‌తో పాటు యూరో, పౌండ్, జపాన్ కరెన్సీ ఎన్‌లుంటాయి.. ఈ విదేశీ మారకం ఆస్తుల విలువ ఒక్కోసారి పెరగడం, లేదా దాని విలువ తరగడం జరుగుతుంటాయి. గత ఏడాది ఏప్రిల్ 13తో ముగిసిన వారాంతంలో ఆర్‌బీఐ వద్ద రికార్డుస్థాయిలో 426.028 బిలియన్ డాలర్లకు విదేశీమారకద్రవ్యం నిల్వలు చేరాయి. అటు నుంచి క్రమంగా ఈ నిల్వలు తరుగుతూ వచ్చాయి. సుమారు 31 బిలియన్ డాలర్ల నిల్వలు కరిగిపోయాయి. బంగారం నిల్వల విషయానికి వస్తే 21.224 బిలియన్ డాలర్లలో ఎలాంటి మార్పులేదని ఆర్‌బీఐ గణాంకాలు తెలియజేస్తున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి లేదా ఐఎంఎఫ్ వద్ద ప్రత్యేక ఉపసంహరణ హక్కులు 3.6 డాలర్లు పెరిగి 1.462 బిలియన్ డాలర్లకు చేరాయి. అలాగే ఐఎంఎఫ్ వద్ద భారత్ నిల్వల పరిస్థితి మరింత మెరుగుపడింది. డిసెంబర్‌తో ముగిసిన వారంతంలో 6.5 మిలియన్‌డాలర్లు పెరిగి 2.640 బిలియన్ డాలర్లకు చేరాయి.

హస్తినలో వేంచేసిన ద్వారకా తిరుమలేశుడు

● నేడు అష్టోత్తర సహస్ర నామార్చన

● నేడు వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : చిన తిరుపతిగా పేరుగాంచిన ద్వారకా తిరుమలేశుడు హస్తినకు వేంచేశాడు. తన కరుణా కటాక్షాలు ప్రసాదించడానికి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు భక్తుల వద్దకే తరలి వచ్చారు. ఢిల్లీలోని ఏపీ భవన్, తిరుమల తిరుపతి దేవస్థానం - ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమల వారి సౌజన్యంతో నేడు ఢిల్లీలోని బాలాజీ మందిర్‌లో విశిష్ట పూజలు నిర్వహించనున్నారు. ధ్యాన మందిరంలో ఉదయం 11 గంటలకు అష్టోత్తర సహస్ర నామార్చన సేవ, సాయంత్రం ఐదున్నర గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు.

దేవస్థాన ఆగమ పాఠశాల ఉపాధ్యాయుడు సుదర్శన శ్రీనివాసాచార్యులు అష్టోత్తరనామార్చన విశిష్టతను, శ్రీవారి కళ్యాణోత్సవ వైశిష్ట్యాన్ని ఆద్యంతం విశదీకరించనున్నారు. అష్టోత్తర నామార్చన సేవలో దంపతులు, భక్తులు రూ.200లు రుసుము చెల్లించి పాల్గొనవచ్చునని రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. దేశ రాజధానివాసులు విశిష్ట పూజలు, కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన కోరారు. స్వయంభువుగా వెలిసిన వేంకటేశ్వర స్వామిని చీమల పుట్ట నుండి వెలికి తీసిన ద్వారక అనే ముని పేరు మీదుగా ద్వారక తిరుమల అనే పేరు వచ్చింది. సుదర్శన క్షేత్రమైన ద్వారక తిరుమల చిన్నతిరుపతిగా ప్రసిద్ధి చెందినది. అక్కడి స్వామి వారే నేడు ఢిల్లీలోని భక్తుల పూజలందుకోనున్నారు.

నెలాఖరులోగా నిర్మాణ పనులు పూర్తి చేయండి

● సీఆర్డీయే కమిషనర్ శ్రీధర్ ఆదేశాలు



అమరావతి ఆంధ్రప్రభ : అమరావతి రాజధాని నగరంలో నిర్మాణంలో ఉన్న ఏపిసిఆర్డీయే ప్రాజెక్టు ఆఫీసు, జ్యుడీషియల్ కాంప్లెక్స్ పనులను సిఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి శుక్రవారం పరిశీలించారు. ఈ నెలాఖరులోగా ప్రాజెక్టు ఆఫీసు పనుల పూర్తికి చర్యలు చేపట్టాలని కాంట్రాక్ట్ సంస్థ ప్రికా ప్రతినిధులను ఆదేశించారు. అవసరమైన మేరకు కార్మికులను అదనంగా నియమించుకోవాలని సూచించారు. జ్యుడీషియల్ కాంప్లెక్స్ పనులను పరిశీలించిన కమిషనర్ కాంట్రాక్ట్ సంస్థ ఎల్ అండ్ టి ప్రతినిధులకు, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. కోర్టు హాళ్లను పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఈ నెల మూడవ వారం నాటికి పనుల పూర్తికి ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈస్ట్‌పార్కు రోడ్ నుంచి జ్యుడీషియల్ కాంప్లెక్స్ వరకు వేసిన బిటి రోడ్డును కమిషనర్ పరిశీలించారు. రోడ్డుకు సంబంధించిన ఫుట్‌పాత్, పక్కన గ్రీనరీపై అధికారులతో సమీక్ష జరిపారు. ఐకానిక్ హైకోర్టు భవనం ఎర్త్‌వర్క్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిఆర్డీఏ సిఈ జక్రయ్య, ఎస్ఈ ధనుంజయ తదితర అధికారులు కూడా పాల్గొన్నారు.

'ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి'

అమరావతి, ఆంధ్రప్రభ : వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, దుకాణాలు, మోటారు రవాణ, ధార్మిక సంస్థలు, వివిధ ట్రస్ట్‌లలో పనిచేస్తున్న కార్మికులుగానీ, వారి పిల్లలు గానీ 2017-18 సంవత్సరాల్లో పలు కోర్సులలో ఉత్తీర్ణులైనవారు ఉపకారవేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి కమిషనర్ ఏ.రాణి తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం విజయవాడలో ఒక ప్రకటన విడుల చేశారు. ఉపకార వేతనాలకు పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్, లా, వెటర్నరీ బిఎస్సీ, హార్టికల్చర్, బిసిఏ, ఎంసిఏ, బి. ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బిబిఏ, డిప్లమో, పిజిడిప్లమో, ఇన్‌ల్యాబ్ టెక్నాలజీ కోర్సుల్లో ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు. ప్రతిభ, ఆయా కోర్సుల్లో అభ్యర్థులు గడించిన మార్కుల ఆధారంగా ఉపకార వేతనాలకు ఎంపికచేస్తామని ఆమె వివరించారు. దరఖాస్తు ఫారాలను సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయం నుండి పొంది ఈ నెల 15లోగా సంబంధిత కార్మిక శాఖ కార్యాలయంలో అందజేయాలని ఆమె సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.10వేల మొత్తాన్ని ఉపకార వేతనంగా వారి బ్యాంక్ ఖాతాలకు మే డే నాటికి జమచేస్తామని ఆమె తెలిపారు.

సికింద్రాబాద్-విశాఖ మధ్య సంక్రాంతికి 12 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సంక్రాంతి రద్దీ నేపథ్యంలో సికింద్రాబాద్ - విశాఖపట్టణం (వయా రాయనపాడు)ల మధ్య 12 ప్రత్యేక రైళ్ళను నడుపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్టణంకు 3 రైళ్ళు 9, 16, 17 తేదీలలో బయలు దేరనుండగా, విశాఖపట్టణం నుంచి సికింద్రాబాద్‌కు ఏడు రైళ్ళు 11,13,14,17,18,20,21 తేదీలలో బయలు దేరుతాయని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్ళు దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, రాయనపాడు, ఖమ్మంష వరంగల్, ఖాజీపేటల మీదుగా రాకపోకలు సాగిస్తాయని వివరించారు.



ప్రజాసంకల్పయాత్రకు ప్రతీకగా ఇచ్ఛాపురంలో భారీ స్థూపం

శ్రీయుత జిల్లా కలెక్టరు వారి కార్యాలయం, నెల్లూరు

ఆర్‌సి. జి4. 2324/2018 — తేది: 02-01-2019

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం -VII

(2013వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ -1 ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది నిర్దిష్టపరచిన షెడ్యూల్ దాఖలా భూములను విస్తీర్ణము ఎ. 41.18 సెంట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, డక్కిలి మండలం, వెంబులూరు గ్రామం నందు న్యూ బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ నడికుడి - శ్రీకాళహస్తి నుండి వెంబులూరు మీదుగా పోవుటకు డిప్యూటీ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజరు, వరల్డ్ క్లాస్ స్టేషన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్ వారు భూమి కావలెనని ప్రతిపాదించినందున మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరపున శ్రీ జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు భావించినందున, ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూమి ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణకు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2018-19నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలు భూమి ఎ. 41.18 సెంట్లు ప్రజాప్రయోజనమునకై అనగా బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ నడికుడి -శ్రీకాళహస్తి కొరకు భూమి అవసరమైనదని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు — మండలం : డక్కిలి — గ్రామం : వెంబులూరు

వ. నెం.	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం ఎ.	భూసేకరణ కొరకు విస్తీర్ణం ఎ.	తరగతి	ఆసక్తి గల ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం సర్వే. నెం.	తూర్పు సర్వే. నెం.	దక్షిణం సర్వే. నెం.	పడమర సర్వే. నెం.	చెట్లు మరియు కట్టడములు వివరములు ఉన్నవి
1	2	3	4	5	6	7ఎ	7బి	7సి	7డి	8
1	28-6బి	1.88	1.52	మెట్ట	పురతం శ్రీనివాసులు రెడ్డి తండ్రి చిన్న పిచ్చిరెడ్డి	37	28-10	28-6సి	28-7	వేప-27, తాటి-42
2	28-8బి	0.49	0.01	మెట్ట	కలుపూటి గోపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	37	28-8ఎ	28-6ఎ	30	వరి కోయబడినది, బీడు
3	31-2	47.20	0.01	మెట్ట	కలుపూటి సుబ్బా రెడ్డి తండ్రి రమణా రెడ్డి	కొత్త చెరువు గ్రామం	37	32	31-1	వేప-14, తాటి-3, రాల-1, దిరశనం-1
4	32-2బి	0.40	0.26	మెట్ట	భీమవరం నరసయ్య తండ్రి నారయ్య	32-5	32-3బి	32-6	32-2ఎ	వేప-1(పెద్దది),2 (చిన్నవి),ఈత-6
5	32-3బి	0.50	0.42	మెట్ట	కలుపూటి శ్రీనివాసులు తండ్రి సుబ్బారెడ్డి	32-2బి	37	32-6	32-3ఎ	వేప-10(పెద్దది),9 (పాతవి),తాటి-1, నిమ్మ-82, టేకు-1 (పెద్దది),11(పాతవి), సుబాబులు-2, మునగ-1
6	32-4ఎ	0.05	0.01	మెట్ట	భీమవరం కమలమ్మ భర్త లేట్ పెంచలయ్య	32-5	37	32-4బి	32-3బి	వరి కోయబడినది, బీడు
7	38-3బి	0.63	0.01	మెట్ట	పొట్ట చెంచు రత్నం తండ్రి చెంచయ్య	28	38-4బి	38-3ఎ	28	వరి కోయబడినది, బీడు
8	38-4బి	0.69	0.02	మెట్ట	పొట్ట మునెయ్య తండ్రి మునెయ్య	38-3బి	38-5బి	38-4ఎ	28	వేప-15, తాటి-3, విప్ప-2,సుబాబులు, బోరు-2
9	38-5బి	0.18	0.02	మెట్ట	పొట్ట మునెయ్య తండ్రి మునెయ్య	38-4బి	38-6ఎ	38-5ఎ	28	వరి కోయబడినది, బీడు
10	38-6ఎ	0.12	0.03	మెట్ట	పొట్ట మునెయ్య తండ్రి మునెయ్య	38-5బి	43	38-6బి	43	వరి కోయబడినది, బీడు
11	43-1బి	0.25	0.04	మెట్ట	మోట సుబ్బారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	28	43-25	43-2బి	43-1ఎ	వరి కోయబడినది, బీడు
12	43-2బి	0.41	0.30	మెట్ట	పురతం లక్ష్మినరసయ్య తండ్రి పిచ్చిరెడ్డి పురతం ప్రభాకర్ రెడ్డి తండ్రి పిచ్చి రెడ్డి	28	43-5	43-25	43-1బి	వరి కోయబడినది, బీడు
13	43-8	0.07	0.07	మెట్ట	డక్కిలి కోటేశ్వర రెడ్డి తండ్రి వెంకట్రామి రెడ్డి	43-7	43-10	43-9	43-27	వేప-3
14	43-10	0.47	0.47	మెట్ట	పొట్ట మునెయ్య తండ్రి మునెయ్య	43-8	43-14	43-15	43-11బి	మామిడి-150, బోరు
15	43-11బి	0.39	0.12	మెట్ట	జంగిటి పెంచలయ్య తండ్రి వెంకటయ్య	43-8	43-12ఎ	43-10	43-11ఎ	వరి కోయబడినది, బీడు
16	43-12బి	0.44	0.04	మెట్ట	డక్కిలి వెంకటరామిరెడ్డి తండ్రి యానాదిరెడ్డి	43-11ఎ	44	43-11బి	24	వరి కోయబడినది, బీడు
17	43-13	0.24	0.24	మెట్ట	నావూరు వెంకటయ్య తండ్రి నరసయ్య	43-10	43-18	43-17	43-11బి	వరి కోయబడినది, బీడు
18	43-14	0.12	0.12	మెట్ట	డక్కిలి కోటేశ్వర రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి	43-10	43-17	43-15	43-13	వరి కోయబడినది, బీడు
19	43-15	0.13	0.13	మెట్ట	డక్కిలి కోటేశ్వర రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి	43-10	43-16	43-28	43-14	వరి కోయబడినది, బీడు
20	43-16	0.07	0.07	మెట్ట	నావూరు పెద్దయ్య	43-15	43-22	43-28	43-14	వరి కోయబడినది, బీడు
21	43-17	0.26	0.26	మెట్ట	డక్కిలి కోటేశ్వర రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి	43-14	43-20	43-22	43-13	వరి కోయబడినది, బీడు
22	43-18	0.10	0.10	మెట్ట	నావూరు వెంకయ్య	43-13	43-19	43-20	43-12ఎ	వరి కోయబడినది, బీడు
23	43-19	0.07	0.07	మెట్ట	డక్కిలి కోటేశ్వర రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి	43-18	44	43-20	43-12ఎ	వేప-2,తాటి-3, ఈత
24	43-20	0.22	0.22	మెట్ట	నావూరు వెంకటయ్య తండ్రి నరసయ్య	43-17	44	48	43-19	వరి కోయబడినది, బీడు
25	43-21	0.11	0.11	మెట్ట	పొట్ట మునెయ్య తండ్రి మునెయ్య	43-22	43-20	43-28	43-17	మామిడి-150, బావి
26	43-22	0.10	0.10	మెట్ట	నావూరు పెంచలయ్య తండ్రి బిత్తరయ్య	43-16	43-21	43-26	43-17	వరి కోయబడినది, బీడు
27	53-1ఎ	0.30	0.27	మాగాణి	జంగిటి పెంచలయ్య తండ్రి వెంకటయ్య	48	54	53-1బి	44	వరి కోయబడినది, బీడు
28	53-2బి	0.53	0.01	మాగాణి	వెలుగు రమణమ్మ భర్త సుబ్బయ్య	53-1ఎ	53-3ఎ	53-2ఎ	54	వరి కోయబడినది, బీడు
29	53-3ఎ	0.53	0.08	మాగాణి	కోలా వెంకటరమణ తండ్రి ఈశ్వరయ్య	53-2బి	53-4ఎ	53-3బి	54	వరికోయబడినది, బీడు
30	53-4ఎ	0.15	0.05	మాగాణి	సూరెపల్లి రమణయ్య తండ్రి నర్సయ్య	53-3ఎ	53-6ఎ	53-4బి	54	వరి కోయబడినది, బీడు
31	53-6ఎ	2.36	1.07	మాగాణి	వద్దినేని జంగయ్య తండ్రి గురవయ్య	53-4ఎ	79	53-6బి	55	వరి కోయబడినది, బీడు
32	54-4బి	0.25	0.12	మాగాణి	మచ్చల చినపోలమ్మ భర్త రత్నయ్య	44	54-5	53	54-4ఎ	వరి కోయబడినది, బీడు
33	54-6	0.54	0.54	మాగాణి	నావూరు తిరిపయ్య తండ్రి తిరిపయ్య	53	54-9బి	54-7	54-5	వరి కోయబడినది, బీడు
34	54-7	0.55	0.55	మాగాణి	నావూరి తిరిపయ్య తండ్రి తిరిపయ్య	53	54-8	53	54-6	వరి కోయబడినది, బీడు
35	54-8	0.32	0.32	మాగాణి	సూరేపల్లి చినమునెమ్మ భర్త పెంచలయ్య	54-7	54-11బి	53	54-9బి	వరి కోయబడినది, బీడు
36	54-9బి	0.38	0.04	మాగాణి	సూరేపల్లి గోపాల్ తండ్రి నరసయ్య	54-8	54-8	54-8	54-9బి	వరి కోయబడినది, బీడు
37	54-11బి	0.17	0.13	మాగాణి	పొట్ట నారయ్య	54-బి	55	53	54-11ఎ	వరి కోయబడినది, బీడు
38	55	0.33	0.33	మాగాణి	నావూరు తిరిపయ్య తండ్రి తిరిపయ్య	54	56	53	56	వరి కోయబడినది, బీడు
39	56-4బి	0.27	0.07	మాగాణి	పువ్వుల విటోబాయమ్మ భర్త రమణయ్య	55	79	53	56-4ఎ	వరి కోయబడినది, బీడు
40	78-10బి	0.30	0.26	మాగాణి	కందికట్టు నారాయణమ్మ భర్త శంకరయ్య	79	99	80	78-10ఎ	వరి కోయబడినది, బీడు
41	78-11బి	0.33	0.03	మాగాణి	పోకూరు పద్మరాఘవులు తండ్రి ముసలయ్య	78-10బి	99	78-10బి	78-11ఎ	వరి కోయబడినది, బీడు
42	79-1బి	1.99	0.07	మాగాణి	నావూరు తిరిపయ్య తండ్రి తిరిపయ్య	56	79-5	79-6	79-1ఎ	వరి కోయబడినది, బీడు
43	79-6	0.25	0.25	మాగాణి	నావూరు జ్ఞానమ్మ భర్త సుబ్బరామయ్య	53	79-7	80	79-5	వరి కోయబడినది, బీడు
44	79-7	0.25	0.25	మాగాణి	ఆలూరు రామయ్య తండ్రి నాగయ్య	79-6	79-8బి	80	79-5	వరి కోయబడినది, బీడు
45	79-8బి	1.20	0.91	మాగాణి	వద్దినేని జంగయ్య తండ్రి గురవయ్య వద్దినేని చిన్న గురవయ్య తండ్రి వెంకటయ్య	79-7	79-11	80	79-8ఎ	వరి కోయబడినది, బీడు
46	80-1ఎ	1.49	0.37	మాగాణి	పోకూరు పద్మరాఘవులు తండ్రి ముసలయ్య	53	80-9	80-2	79	బోరు-1
			0.25	మాగాణి	పత్తిపాటి కోటేశ్వర్రావు తండ్రి చిన్నయ్య	53	80-9	80-2	79	వరి కోయబడినది, బీడు
			0.32	మాగాణి	పచ్చూరు సుబ్రమణ్యం తండ్రి వెంకటయ్య	53	80-9	80-2	79	వరి కోయబడినది, బీడు
			0.37	మాగాణి	పోకూరు నాగరత్నమ్మ తండ్రి రాఘవ ప్రసాద్	53	80-9	80-2	79	వరి కోయబడినది, బీడు
47	80-4ఎ	0.14	0.06	మాగాణి	సంక్రాంతి నరసయ్య తండ్రి ఈశ్వరయ్య	80-4బి	80-9	80-4బి	80-2	వరి కోయబడినది, బీడు
48	99-1	0.33	0.33	మాగాణి	కందుకూరు శీనయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	79	99-4బి	99-2	78	వరి కోయబడినది, బీడు
49	99-2	0.80	0.80	మాగాణి	పోకూరు యనాదమ్మ భర్త లేట్ కృష్ణయ్య	80	99-4బి	99-3ఎ	99-1	వరి కోయబడినది, బీడు
50	99-3ఎ	1.63	0.23	మాగాణి	నర్రావుల వెంకటేశ్వర్లు తండ్రి చిన్న నర్సయ్య	80	99-4బి	99-3బి	99-2	వరి కోయబడినది, బీడు
51	99-4బి	1.58	0.79	మాగాణి	నర్రావుల వెంకటేశ్వర్లు తండ్రి చిన్న నర్సయ్య గుర్రంకొండ రత్నయ్య తండ్రి క్రిష్టయ్య కోల రామయ్య తండ్రి పెద్ద గురవయ్య	99-2	100	99-4సి	99-4ఎ	వరి కోయబడినది, బీడు
52	100-1బి	0.52	0.39	మాగాణి	గుర్రంకొండ రత్నయ్య తండ్రి కిష్టయ్య	99	100-3బి	100-2ఎ	100-1ఎ	వరి కోయబడినది, బీడు
53	100-2ఎ	0.47	0.37	మాగాణి	కోల రామయ్య తండ్రి పెద్ద గురవయ్య	99	100-6ఎ	100-2బి	100-1బి	వరి కోయబడినది, బీడు
54	100-3బి	1.01	0.51	మాగాణి	ఆలూరి జయరామయ్య తండ్రి నాగయ్య	100-1బి	102	100-6ఎ	100-3ఎ	వరి కోయబడినది, బీడు
			0.44	మాగాణి	ఆలూరి గురవయ్యనాయుడు తండ్రి జయరామయ్య	100-1బి	102	100-6ఎ	100-3ఎ	వరి కోయబడినది, బీడు
55	100-4	0.42	0.42	మాగాణి	ముదిముక్కల మునెమ్మ భర్త రమణయ్య	100-6ఎ	102	100-5	100-3బి	వరి కోయబడినది, బీడు
56	100-6ఎ	0.64	0.31	మాగాణి	ఆలూరి పార్వతమ్మ భర్త సుబ్బులు నాయుడు	100-2ఎ	100-4	100-6బి	100-3బి	వరి కోయబడినది, బీడు
57	144-7బి	0.52	0.14	మాగాణి	గంగిని ఈశ్వరమ్మ భర్త వెంకటసుబ్బయ్య	145	163	160	144-7ఎ	వరి కోయబడినది, బీడు
58	145-3బి	0.41	0.29	మాగాణి	నారేపల్లి కోటేశ్వరరావు తండ్రి పోలయ్య	146	145-4బి	145-5	145-3ఎ	వరి కోయబడినది, బీడు
59	145-4బి	0.25	0.18	మాగాణి	పాయసం ప్రభాకర్ తండ్రి రాధాకృష్ణయ్య	145-3బి	144	145-5	145-4ఎ	వరి కోయబడినది, బీడు
60	145-5	0.68	0.68	మాగాణి	కందల వెంకటేశ్వర్లు తండ్రి వెంకటరత్నం	146	160	145-7ఎ	145-4బి	వరి కోయబడినది, బీడు
61	145-6	0.39	0.39	మాగాణి	నర్రావుల రంగప్ప గారి గురవయ్య తండ్రి ఈశ్వరయ్య	146	145-7ఎ	145-7ఎ	145-4	వరి కోయబడినది, బీడు
62	145-7ఎ	0.76	0.64	మాగాణి	కందికట్టు లోకనాథం తండ్రి ఈశ్వరయ్య	146	160	145-7బి	145-6	వరి కోయబడినది, బీడు
63	146-2	2.14	0.41	మాగాణి	నర్రావుల సుబ్బరామయ్య తండ్రి మునెయ్య	147	145	158	146-1	వరి కోయబడినది, బీడు
			0.40	మాగాణి	నర్రావుల వెంకటకృష్ణయ్య తండ్రి మునెయ్య	147	145	158	146-1	వరి కోయబడినది, బీడు
64	147-2ఎ	0.11	0.03	మాగాణి	ఆలూరు సుబ్బులునాయుడు తండ్రి పోలయ్య	156	147-3ఎ	147-2బి	147-3ఎ	వరికోయబడినది, బీడు
65	147-3ఎ	1.05	0.94	మాగాణి	గుర్రంకొండ నాగమ్మ భర్త పోలయ్య	147-11	147-10బి	147-3బి	147-8బి	వరి కోయబడినది, బీడు
66	147-4	0.23	0.23	మాగాణి	శ్రీరాం ఈశ్వరయ్య తండ్రి నరసయ్య	147-11	147-3ఎ	147-3ఎ	147-5	వరి కోయబడినది, బీడు
67	147-5	0.15	0.15	మాగాణి	పత్తిపాటి ఈశ్వరయ్య తండ్రి వెంకటసుబ్బయ్య	147-11	147-8బి	147-4	147-6బి	వరి కోయబడినది, బీడు
68	147-6బి	0.14	0.07	మాగాణి	ఆలూరు సుబ్బులునాయుడు తండ్రి పోలయ్య	147-11	147-8బి	147-5	147-6ఎ	వరి కోయబడినది, బీడు
69	147-8బి	0.56	0.12	మాగాణి	శ్రీరాం తిరుపతి రావు తండ్రి పోలయ్య	147-5	147-10బి	147-3ఎ	147-8ఎ	వరి కోయబడినది, బీడు
70	147-10బి	0.98	0.79	మాగాణి	శ్రీరాం వెంకటస్వామి తండ్రి గోవిందయ్య	147-3ఎ	146	157	147-10ఎ	బోరు-1
71	150-7	0.18	0.18	మాగాణి	కూచిపూటి వెంకటసుబ్బమ్మ భర్త నరసయ్య	151	147	156	150-బి	వరి కోయబడినది, బీడు
72	151-2బి	0.92	0.29	మాగాణి	పోకూరు వెంకటయ్య తండ్రి వెంకట్రామయ్య	153	150	156	151-2ఎ	వరి కోయబడినది, బీడు
			0.28	మాగాణి	పోకూరు సీతారామమ్మ భర్త ఎరుకలయ్య	153	150	156	151-2ఎ	వరి కోయబడినది, బీడు
73	153-3ఎ	0.10	0.05	మాగాణి	ఆలూరు జయరామయ్య తండ్రి నాగయ్య	153-12	153-11ఎ	153-3బి	153-4	వరి కోయబడినది, బీడు
74	153-4	0.24	0.24	మాగాణి	శ్రీరాం ఈశ్వరయ్య తండ్రి నరసయ్య	153-12	153-10	153-5బి	153-3ఎ	వరి కోయబడినది, బీడు
75	153-5బి	1.17	0.36	మాగాణి	కందుకూరి శివయ్య తండ్రి శీనయ్య	153-12	153-9	153-4	153-5ఎ	వరి కోయబడినది, బీడు
76	153-8బి	0.42	0.12	మాగాణి	పోకూరు వెంకటేశ్వర్లు తండ్రి ఎరుకలయ్య	153-5బి	151	153-9	153-8ఎ	వరి కోయబడినది, బీడు
77	153-9	0.30	0.15	మాగాణి	పోకూరు సీతారామమ్మ భర్త ఎరుకలయ్య	153-5బి	151	153-10	153-8బి	వరి కోయబడినది, బీడు
			0.15	మాగాణి	పోకూరు వెంకటయ్య తండ్రి వెంకట్రామయ్య	153-5బి	151	153-10	153-8బి	వరి కోయబడినది, బీడు
78	153-10	0.16	0.16	మాగాణి	పాయసం శివరాజు తండ్రి బుజ్జయ్య	153-4	151	153-11ఎ	153-9	వరి కోయబడినది, బీడు
79	153-11ఎ	0.31	0.22	మాగాణి	శ్రీరాం మునెయ్య తండ్రి మునెయ్య	153-4	156	153-11బి	153-10	వరి కోయబడినది, బీడు
80	156-1ఎ	0.88	0.17	మాగాణి	పాయసం వెంకటసుబ్బయ్య తండ్రి మీరయ్య	153	156-2ఎ	156-1బి	151	వరి కోయబడినది, బీడు
81	156-2ఎ	0.98	0.46	మాగాణి	శ్రీరాం సీతాలక్ష్మి	151	147	156-	150	వరి కోయబడినది,

(మిగతా 8వ పేజీలో)

(7వ పేజీ తరువాయి)

					భర్త పోలినాయుడు			2బి		బీడు
82	160-1	1.43	1.00	మాగాణి	శ్రీరాం రత్నమ్మ భర్త లేట్ రాఘవులు శ్రీరాం చిన్నరాఘవులు తండ్రి లేట్ కొండయ్య శ్రీరాం రవి తండ్రి లేట్ కొండయ్య	145	161	160-2	144	బోరు-1
83	161-1	0.07	0.07	మాగాణి	పాయసం పకీరయ్య	160	163	161-2	144	వరి కోయబడినది, బీడు
84	161-2	0.18	0.18	మాగాణి	కందికట్టు సుబ్బరామయ్య	160	163	161-3ఎ	161-1	వరి కోయబడినది, బీడు
85	161-3ఎ	0.27	0.18	మాగాణి	శ్రీరాం రత్నమ్మ భర్త లేట్ రాఘవులు శ్రీరాం చిన్నరాఘవులు తండ్రి లేట్ కొండయ్య శ్రీరాం రవి తండ్రి లేట్ కొండయ్య	160	162	161-3బి	161-2	వరి కోయబడినది, బీడు
86	161-4ఎ	0.13	0.01	మాగాణి	రావినూతల వెంకటరామయ్య	160	161-3ఎ	161-4బి	160	వరి కోయబడినది, బీడు
87	162-6బి	0.80	0.07	మాగాణి	కోలా వెంకటరత్నం తండ్రి వెంకట సుబ్బయ్య	162-6ఎ	162-7ఎ	162-6ఎ	162-7ఎ	వరి కోయబడినది, బీడు
88	162-7ఎ	1.03	0.34	మాగాణి	నర్రావుల మురళి తండ్రి వరదయ్య	162-1	162-10	162-6బి	162-8	వరి కోయబడినది, బీడు
			0.66	మాగాణి	కొక్కండ పోలయ్య తండ్రి బుజ్జయ్య	162-1	162-10	162-6బి	162-8	వరి కోయబడినది, బీడు
89	162-8	0.07	0.07	మాగాణి	సంక్రాంతి వెంకటమ్మ భర్త నాగయ్య	162-7ఎ	162-9	162-7ఎ	163	వరి కోయబడినది, బీడు
90	162-9	0.46	0.23	మాగాణి	నర్రావుల వేణుగోపాల్ తండ్రి వెంకటయ్య	162-8	167	162 -7ఎ	166	వరి కోయబడినది, బీడు
			0.23	మాగాణి	నర్రావుల మురళి తండ్రి వరదయ్య	162-8	167	162-7ఎ	166	వరి కోయబడినది, బీడు
91	162-10	0.19	0.19	మాగాణి	పాయసం నరసింహులు తండ్రి రామయ్య	162-7ఎ	167	167	162-9	వరి కోయబడినది, బీడు
92	163-10బి	0.51	0.31	మాగాణి	పత్తిపాటి శ్రీలక్ష్మి భర్త రాధాకృష్ణ	163-12	163-11బి	162	163-10ఎ	వరి కోయబడినది, బీడు
93	163-11బి	0.98	0.27	మాగాణి	సంక్రాంతి మునిరత్నం తండ్రి మునెయ్య	163-10బి	166	162	163-11ఎ	వరి కోయబడినది, బీడు
94	166-1బి	0.60	0.19	మాగాణి	పత్తిపాటి శ్రీలక్ష్మి భర్త రాధాకృష్ణ	163	166-2బి	162	166-1ఎ	వరి కోయబడినది, బీడు
95	166-2బి	0.48	0.14	మాగాణి	పత్తిపాటి కోటేశ్వరరావు తండ్రి చిన్నయ్య	166-1బి	166-3	162	166-2ఎ	వరి కోయబడినది, బీడు
96	166-3	0.11	0.11	మాగాణి	పత్తిపాటి కోటేశ్వరరావు తండ్రి చిన్నయ్య	166-2బి	166-8బి	162	166-4బి	బోరు-1
97	166-4బి	0.10	0.04	మాగాణి	పత్తిపాటి కోటేశ్వరరావు తండ్రి చిన్నయ్య	166-2బి	166-8బి	163-3	166-4ఎ	వరి కోయబడినది, బీడు
98	166-8బి	0.21	0.15	మాగాణి	పత్తిపాటి చిన్నయ్య భార్య లేట్ వెంకటసుబ్బమ్మ	166-3	166-9బి	162	166-8 ఎ	వరి కోయబడినది, బీడు
99	166-9బి	0.41	0.18	మాగాణి	పత్తిపాటి రాధాకృష్ణయ్య తండ్రి చిన్నయ్య	166-8బి	166-14	167	166-9ఎ	వరి కోయబడినది, బీడు
100	166-14	0.17	0.17	మాగాణి	నర్రావుల వేణుగోపాల్ తండ్రి వెంకటయ్య	166-9బి	168	167	166-13	వరి కోయబడినది, బీడు
101	167-1	0.81	0.37	మాగాణి	నర్రావుల వెంకటయ్య తండ్రి నాగయ్య	162	168	167-2ఎ	166	వరి కోయబడినది, బీడు
			0.44	మాగాణి	పాయిశం కోటేశ్వరరావు తండ్రి పకిరయ్య	162	168	167-2ఎ	166	వరి కోయబడినది, బీడు
102	167-2ఎ	0.95	0.11	మాగాణి	పత్తిపాటి రాధాకృష్ణయ్య తండ్రి చిన్నయ్య	167-3ఎ	168	167-2బి	167-1	వరి కోయబడినది, బీడు
103	167-3ఎ	0.35	0.08	మాగాణి	యద్దల సుగుణమ్మ భర్త మునిరత్నం	162	167-2ఎ	167-3బి	162	వరి కోయబడినది, బీడు
104	168-2బి	1.50	0.65	మాగాణి	నర్రావుల వెంకటయ్య తండ్రి నాగయ్య	167	169	168-2సి	168-2ఎ	వరి కోయబడినది, బీడు
			0.25	మాగాణి	నర్రావుల మురళి తండ్రి వరదయ్య	167	169	168-2సి	168-2ఎ	వరి కోయబడినది, బీడు
105	169-1	0.15	0.15	మాగాణి	తోట వెంకటేశ్వర్లు తండ్రి సింహాచలం	168	170	169-2	170	వరి కోయబడినది, బీడు
106	169-2	0.85	0.85	మాగాణి	తోట వెంకటేశ్వర్లు తండ్రి సింహాచలం	168	172	169-3	169-1	వరి కోయబడినది, బీడు
107	169-3	0.40	0.40	మాగాణి	అమరావతి ఈశ్వరయ్య తండ్రి పుల్లయ్య	168	172	169-4	169-2	వరి కోయబడినది, బీడు
108	169-4	0.45	0.45	మాగాణి	దామిశెట్టి సుధాకర్ తండ్రి శివయ్య	168	172	169-12	169-3	వరి కోయబడినది, బీడు
109	169-7బి	0.38	0.21	మాగాణి	వేముల దశరథనాయుడు తండ్రి పుల్లయ్య	169-7ఎ	173	169-8బి	169-6	వరి కోయబడినది, బీడు
110	169-8బి	0.81	0.03	మాగాణి	వేముల దశరథనాయుడు తండ్రి పుల్లయ్య	169-8ఎ	173	169-8ఎ	169-7బి	వరి కోయబడినది, బీడు
111	172-3బి	0.88	0.21	మాగాణి	యగ్గలం కోటేశ్వరరావు తండ్రి కోటయ్య	172-6బి	172-9బి	172-7	172-3ఎ	వరి కోయబడినది, బీడు
112	172-6బి	0.15	0.03	మాగాణి	దామిశెట్టి ప్రభాకర్ తండ్రి శివయ్య	170	172-3బి	172-7	172-6ఎ	వరి కోయబడినది, బీడు
113	172-7	0.19	0.19	మాగాణి	తోట వెంకటేశ్వర్లు తండ్రి సింహాచలం	169	172-3బి	172-8	172-6బి	వరి కోయబడినది, బీడు
114	172-8	0.21	0.21	మాగాణి	తోట వెంకటేశ్వర్లు తండ్రి సింహాచలం	169	172-9బి	173	172-7	వరి కోయబడినది, బీడు
115	172-9బి	1.01	0.16	మాగాణి	పాయసం రామమ్మ భర్త ఈశ్వరయ్య	172-3బి	172-11బి	173	172-9ఎ	వరి కోయబడినది, బీడు
			0.30	మాగాణి	గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు తండ్రి రమణయ్య	172-3బి	172-11బి	173	172-9ఎ	వరి కోయబడినది, బీడు
116	172-11బి	0.41	0.14	మాగాణి	గుగ్గిళ్ళ తిరుపాలు తండ్రి లక్ష్మయ్య	172-9బి	174	173	172-11ఎ	వరి కోయబడినది, బీడు
			0.13	మాగాణి	గుగ్గిళ్ళ రమణయ్య తండ్రి లక్ష్మయ్య	172-9బి	174	173	172-11ఎ	వరి కోయబడినది, బీడు
117	173-1	0.06	0.06	మాగాణి	పురం బాలకృష్ణయ్య	169	173-6ఎ	173-2	172	వరి కోయబడినది, బీడు
118	173-2	0.08	0.08	మాగాణి	వేముల దశరథనాయుడు తండ్రి పుల్లయ్య	169	173-6ఎ	173-3ఎ	173-1	వరి కోయబడినది, బీడు
119	173-3ఎ	0.15	0.05	మాగాణి	తోట వెంకటేశ్వర్లు తండ్రి సింహాచలం	169	173-6ఎ	173-3బి	173-2	వరి కోయబడినది, బీడు
120	173-6ఎ	1.23	0.92	మాగాణి	అమరావతి ఈశ్వరయ్య తండ్రి పుల్లయ్య	173-2	174	173-6బి	172	వరి కోయబడినది, బీడు
121	174-8	0.06	0.06	మాగాణి	వేముల పాపయ్య తండ్రి తిరుపలయ్య	172	174-9ఎ	174-9ఎ	174-15బి	వరి కోయబడినది, బీడు
122	174-10	0.18	0.18	మాగాణి	వేముల ప్రసాద్ తండ్రి ఈశ్వరయ్య	174-9ఎ	176	174-14	174-9ఎ	వరి కోయబడినది, బీడు
123	174-11	0.10	0.10	మాగాణి	అమరావతి ఈశ్వరయ్య తండ్రి పుల్లయ్య	173	174-13ఎ	174-12	174-9ఎ	వరి కోయబడినది, బీడు
124	174-9ఎ	0.96	0.93	మాగాణి	వేముల చిన్ననగారి ప్రసాద్ తండ్రి ఈశ్వరయ్య	174-15బి	176	174-10	174-9బి	వరి కోయబడినది, బీడు
125	174-12	0.08	0.08	మాగాణి	అమరావతి ఈశ్వరయ్య తండ్రి పుల్లయ్య	173	174-13ఎ	174-13ఎ	174-11	వరి కోయబడినది, బీడు
126	174-13ఎ	0.72	0.36	మాగాణి	వేముల చీలబ్బగారి కృష్ణయ్య తండ్రి సుబ్బనాయుడు	174-12	174-14ఎ	174-14బి	174-10	వరి కోయబడినది, బీడు
127	174-14ఎ	0.70	0.57	మాగాణి	అమరావతి పాపయ్య తండ్రి పుల్లమ నాయుడు	174-13ఎ	176	174-14బి	174-10	వరి కోయబడినది, బీడు
128	174-15బి	0.22	0.07	మాగాణి	అమరావతి పాపయ్య తండ్రి పుల్లమనాయుడు	172	174-9ఎ	174-8	174-15ఎ	వరి కోయబడినది, బీడు
129	176-4బి	0.48	0.30	మాగాణి	వేములజల్లు ఈశ్వరయ్య తండ్రి వెంకట్రామయ్య	174	176-5బి	176-6	176-4ఎ	వరి కోయబడినది, బీడు
130	176-5బి	0.15	0.05	మాగాణి	చేజర్ల ఈశ్వరయ్య తండ్రి శానయ్య	176-4బి	178	176-6	176-5ఎ	వరి కోయబడినది, బీడు
131	176-6	0.36	0.36	మాగాణి	వేములజల్లు ఈశ్వరయ్య తండ్రి వెంకట్రామయ్య	174	178	176-7	174-4బి	వరి కోయబడినది, బీడు
132	176-7	0.33	0.33	మాగాణి	చేజర్ల ఈశ్వరయ్య తండ్రి శానయ్య	174	178	176-8ఎ	176-6	వరి కోయబడినది, బీడు
133	176-8ఎ	0.31	0.27	మాగాణి	వేములజల్లు ఈశ్వరయ్య తండ్రి వెంకట్రామయ్య	174	176-9	176-8బి	176-7	వరి కోయబడినది, బీడు
134	176-9	0.30	0.30	మాగాణి	వేములజల్లు ఈశ్వరయ్య తండ్రి వెంకట్రామయ్య	176-8ఎ	178	179	176-7	వరి కోయబడినది, బీడు
135	178-1	0.24	0.24	మాగాణి	వేములజల్లు ఈశ్వరయ్య తండ్రి వెంకట్రామయ్య	176	178-2బి	179	178-2ఎ	వరి కోయబడినది, బీడు
136	178-2బి	2.31	0.55	మాగాణి	వేములజల్లు ఈశ్వరయ్య తండ్రి వెంకట్రామయ్య	176	వెల్లం పల్లి	179	178-2ఎ	వరి కోయబడినది, బీడు
			0.64	మాగాణి	పులకంటి అంకమ్మ	176	వెల్లం పల్లి	179	178-2ఎ	వరి కోయబడినది, బీడు
137	179-1బి	0.60	0.03	మాగాణి	వేముల పుల్లయ్య తండ్రి పెంచలయ్య	179-1ఎ	179-2ఎ	179-1ఎ	176	వరి కోయబడినది, బీడు
138	179-2ఎ	0.20	0.13	మాగాణి	వేములజల్లు ఈశ్వరయ్య తండ్రి వెంకట్రామయ్య	176-1బి	179-3	179-2బి	178	వరి కోయబడినది, బీడు

ఈ భూముల ప్లాను శ్రీ సబ్ కలెక్టర్, గూడూరు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన ఎవ్వరూ నిర్వాసితులు కారు.

ఈ భూసేకరణ వలన ప్రభావిత కుటుంబములు ఏమియును లేవు బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలోగాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుటగాని చేయవలెను.

సం/- ముత్యాల రాజు రేవు ఐ.ఎ.ఎస్.,
జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

సేంద్రీయ పొగాకు రైతులకు ప్రోత్సాహం

● పొగాకు బోర్డు ఇన్‌చార్జ్, చైర్‌పర్సన్ సునీత వెల్లడి

అమరావతి, ఆంధ్రప్రభ: తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడంతోపాటు నాణ్యమైన ఉత్పత్తులకు ఎక్కువ ఆదాయం వస్తున్న నేపధ్యంలో సేంద్రియ వ్యవసాయ విధానంలో పొగాకుపండించే రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలని శుక్రవారం గుంటూరులో జరిగిన పొగాకు బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో కీలక నిర్ణయం తీసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ విధానంలో పొగాకు పండించేలా రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమానికి హైదరాబాద్ ఎన్ఐపిహెచ్‌ఎం సంస్థ డైరెక్టర్ జనరల్ జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు ఇన్‌చార్జి ఛైర్మన్ సునీత మాట్లాడుతూ, తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తులను సాధించినప్పుడే రైతులకు లాభాలు వస్తాయన్నారు. పొగాకు ఉత్పత్తిలో భారత దేశం ప్రపంచంలో మూడోస్థానంలో ఉన్నా పురుగుమందుల వాడకంలో ప్రథమస్థానంలో ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు.

పొగాకు రైతులకు మెరుగైన సేవలందించడంతోపాటు ఉత్పత్తులకు మద్దతు ధర లభించే అంశంపై బోర్డు ప్రధానంగా దృష్టిసారించిందన్నారు. ఎగుమతులకు అవరోధంగా మారిన పొగాకు ఉత్పత్తులను పురుగుమందుల నివారణకు రైతుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు విస్తృత ప్రచారాన్ని ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ హైదరాబాద్ జాతీయ పంటల సంరక్షణా సంస్థల సహకారంతో పురుగుమందుల



నివారణపై రైతుల్లో అవగాహన తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. లక్ష్యాల మేరకు పొగాకు ఉత్పత్తిని సాధించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పొగాకు బ్యారన్లలో ఇంధనానికి వినియోగించే కలపకు బదులుగా మొక్కలను అంతర్గత పంటలుగా వేసేందుకు రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు.

పొగాకు ఉత్పత్తుల తయారీలో సౌరశక్తిని వినియోగించేందుకు ప్రోత్సహిస్తామని, దీనికి ప్రాథమికంగా రూ. 35 లక్షలు కేటాయించామన్నారు. తద్వారా 24 శాతం ఇంధనం ఆదా అవుతుందన్నారు. గతేడాది ముడి పొగాకు ఎగుమతులు 4 శాతం పెరగ్గా, నాణ్యమైన పొగాకు ఎగుమతులు 13 శాతం తగ్గాయన్నారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ తగ్గడంతో పొగాకు ఎగుమతులపై ప్రభావం చూపింది. ముడి పొగాకు దేశం నుండి బెల్జియం, ఫిలిప్పీన్స్, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, ఈజిప్టు, నేపాల్, రష్యా, జర్మనీ, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్, టర్కీ తదితర 69 దేశాలకు ఎగుమతి అవుతుంది. పొగాకు రైతుల సంక్షేమానికి బోర్డు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

ఉత్పత్తి దారులకు రుణాలతోపాటు కుటుంబాలకు విద్య, వైద్య సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆదుకునేందుకు ప్రత్యేక నిధులు ఏర్పాటుచేశామన్నారు. గత ఏడాదితో ఈ నిధులు రూ. 56.12 కోట్లు ఉన్నట్లు తెల్చారన్నారు. ఈ ఏడాది మార్చి ఆఖరు నాటికి రైతుల సంక్షేమానికి రూ. 5.98 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పొగాకు బోర్డు కార్యదర్శి శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు చెందిన రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, అనుబంధ పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులు, వ్యాపారులు, అనుబంధ పరిశ్రమల యజమానులు, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

మెరుపు సమ్మెకు దిగుతాం

● ఆర్టీసీ కార్మికులకు 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాల్సిందే ● 13లోగా నిర్ణయించాలి ● కార్మిక సంఘాల సంయుక్త సమావేశాల వెల్లడి



అమరావతి, ఆంధ్రప్రభ : వేతన సవరణ, ఇతర సమస్యల పట్ల ఆర్టీసీ యాజమాన్యం సానుకూలంగా స్పందించకపోతే ఈనెల 13 తర్వాత ఎప్పుడైనామెరుపు సమ్మెకు దిగాలని శుక్రవారం విజయవాడ బస్ భవన్‌లో జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో రాష్ట్ర నేతలు ఏకగ్రీవంగా నిర్ణయించారు. యాజమాన్యం ప్రతిపాదించిన 15 శాతం ఫిట్‌మెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోను ఆమోదించేది లేదని, ఉద్యోగులు కోరుకుంటున్నట్లు 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాల్సిందేనని ,అందుకోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధపడాలని తీర్మానించారు. ఏపీఎస్ ఆర్టీసీని ఆర్థికంగా ఆదుకోవాలని, కార్మికులకు మెరుగైన వేతన సవరణ చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఆర్టీసీలోని అన్ని కార్మిక సంఘాలతో కలిసి అతి త్వరలో జేఏసీని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఎన్ఎంయు మినహాదాదాపుగా అన్ని కార్మికసంఘాల రాష్ట్ర నేతలు ఈ సమావేశానికి హాజరై, కార్మికోద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.కలసి వచ్చే అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని అతి త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును,సంస్థ వీసీ,ఎండీ సురేంద్రబాబును ప్రత్యేకించి కలసి చర్చించాలని నిర్ణయించామని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు తెలిపారు. గుర్తింపు సంఘం ఇచ్చిన సమ్మె నోటీస్‌కు మద్దతుగా మిగిలిన కార్మిక సంఘాలు కూడా యాజమాన్యానికి లేఖలు అందజేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. జేసీసీతో కలిసి రావాలని ఎన్ఎంయును కోరామని, సమ్మెకు మద్దతుగా ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడుతున్నట్లు ఎన్ఎంయు తెలియజేయడం అభినందనీయమని అన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి ఎన్ఎంయు,మిగతా కార్మిక సంఘాలకు లేఖలు రాయనున్నామని దామోదర రావు తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్.డబ్ల్యు.ఎఫ్,కార్మిక పరిషత్, వైఎస్ఆర్‌సీపీ., యునైటెడ్ వర్కర్స్ యూనియన్, బహుజన వర్కర్స్ యూనియన్, వర్కర్స్ యూనియన్, ఓస్వా, ఎంప్లాయిస్ యూనియన్‌ల రాష్ట్ర నాయకులు సి.హెచ్.సుందరయ్య, వి.వరహాలనాయుడు, సి.బి.యస్. రెడ్డి, ప్రకాశ్, పాల్, జి.శ్రీనివాసరాజు, యం.వి.కొండారెడ్డి, యం.హనుమంతరావు, ఆవుల ప్రభాకర్, జి.వి.నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

● వైసీపీ నేత ఉమ్మారెడ్డి



హైదరాబాద్,ఆంధ్రప్రభ: ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెంపపెట్టు వంటిదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పార్టీ కేంద్రకార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఉమ్మారెడ్డి మాట్లాడుతూ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును హైకోర్టు జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. హత్యాయత్నం కుట్రలో ఎవరున్నారో తేలాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి కనువిప్పు కావాలని, వాస్తవాలు బయటకు వస్తే అసలు కుట్రదారులు ఎవరో తెలుస్తుందన్నారు. ప్రతిపక్షనేతపై దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే ప్రజలు భావించారన్నారు. దాడి జరిగిన గంటలోపే డీజీపీ ఆర్పీ ఠాకూర్ ఎలాంటి విచారణ చేయకుండా కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేయటం దారుణమన్నారు. బాధ్యతగల సీఎం, డీజీపిలు ప్రతిపక్షనేత జగన్‌ను కనీసం పరామర్శించకపోవటం సిగ్గుచేటన్నారు. అలిపిరిలో చంద్రబాబుపై దాడి జరిగితే అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ దాడిని ఖండించి , విచారణకు డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం తీరు చూస్తుంటే బాధ్యులను రక్షించాలని చూస్తున్నారని ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

వామపక్ష నేతలపై లాఠీచార్జి

● మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను కల్పించడంతోపాటు విభజన చట్టంలో పొందుపరిచిన హామీలన్నింటినీ అమలు చేయాలని న్యూఢిల్లీలో నిరసన ప్రదర్శన నిర్వహించిన వామపక్షనేతలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులపై పోలీసులు జులుం ప్రదర్శించడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలకు చెందిన నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల్లోని నగరాలు, ప్రధాన కేంద్రాల్లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మలను కార్యకర్తలు తగులబెట్టారు. పలు చోట్ల ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేసి కొంతమంది వామపక్షనేతలను అరెస్టు చేశారు. కాగా వివిధ జిల్లాల్లో తమ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలపై పోలీసులు అమానుషంగా లాఠీచార్జి చేసి వారిని అరెస్టు చేశారని సీపీఐ, సీపీఎం రాష్ట్ర నాయకులు జె.విసత్యనారాయణమూర్తి, వై.వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పోతిన మహేష్ మండిపడ్డారు. తమ నిరసనను, ఆందోళనను శాంతియుతంగా నిర్వహించినప్పటికీ పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.

బీజేపీని గద్దె దింపాలి

● సీపీఐ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి
● ఏపీకి కేంద్రం దగా చేసింది: నారాయణ





న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలను నెరవేర్చని బీజేపీని గద్దె దింపాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. హోదా ఇస్తామన్న బీజేపీ హామీని అమలు చేయలేదన్నారు. శుక్రవారం జంతర్‌మంతర్‌లో ఏపీ ప్రత్యేక హోదా సాధన సమితి రెండో రోజు ధర్నా నిర్వహించింది. ధర్నాకు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు రాఘవులు, చలసాని శ్రీనివాస్, విద్యార్థి నేతలు హాజరయ్యారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్రానికి అన్యాయం చేసిందని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. బీజేపీ ఏ హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టుకు సరైన నిధులు ఇవ్వడం లేదన్నారు. చట్టంలో ఉన్న అంశాలను సైతం పట్టించుకోవడం లేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, హోదా సహా విభజన హామీలు నెరవేర్చే వారికి తమ మద్దతని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా విషయంలో ఏపీని కేంద్రం దగా చేసిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. కనీసం విభజన చట్టంలోని అంశాలను కనీసం కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. మోడీ నిరంకుశ పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.

ఏపీ ప్రత్యేక హోదా సాధన సమితి జైట్లీతో భేటీ

ధర్నా అనంతరం ఏపీ ప్రత్యేక హోదా సాధన సమితి నేతల బృందం కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీని కలిసింది. ఏపీకి ప్రత్యేకహోదా, విభజన హామీలు నెరవేర్చాలని కోరింది. ఈ బృందంలో సీపీఐ ఎంపీ డి.రాజా, సీపీఐ రామకృష్ణ, ప్రత్యేకహోదా సాధన సమితి నేత చలసాని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ బిల్లు సవరణ సహించం

● జేసీసీ కన్వీనర్ వేదవ్యాసరావు

అమరావతి, ఆంధ్రప్రభ: విద్యుత్ సంస్థల్లో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ యాక్టు - 2003ను కేంద్ర ప్రభుత్వం సవరించాలని చూడటం అన్యాయమని ఏపీ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఎం. వేదవ్యాసరావు పేర్కొన్నారు. ఆయన శుక్రవారంమాట్లాడుతూ ఏపీ విద్యుత్ రంగంలో ఏర్పాటైన 20 ఉద్యోగ సంఘాలు, కాంట్రాక్టు ఉద్యోగి నుండి చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారి వరకూ ఈ సవరణను వ్యతిరేకిస్తోందన్నారు. ప్రజావసరాలు, రాష్ట్రప్రభుత్వాల అవసరాల నేపథ్యంలోనే ఈ యాక్టుకు సవరణ చేస్తున్నట్లు కేంద్రం చెప్పడం దారుణమన్నారు. దీనిని జనవరి 8, 9 తేదీల్లో పార్లమెంటు ముందుకు తీసుకొచ్చి ఆమోదించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని, జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటైందన్నారు. ఈ సవరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమౌతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కో డిస్కంలలోని అన్ని ప్రాజెక్టులు, డివిజనల్ కార్యాలయాలు, సర్కిల్ కార్యాలయాలు, జోనల్ కార్యాలయాల్లో తమ ఆందోళనలు చేపట్టనున్నట్లు వివరించారు. ర్యాలీలు, నిరాహార దీక్షలు, ప్రజలకు కూడా ఈ సవరణపై అవగాహనా కార్యక్రమాలు వంటి వాటిని నిర్వహిస్తామని చెప్పారు.

అగ్రిగోల్డ్ బాధితుల ఉసురు బాబుకు తగులుతుంది: బొత్స



హైదరాబాద్,ఆంధ్రప్రభ: అగ్రిగోల్డ్ ఆస్తులు కాజేయాలని చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అయన తనయుడు లోకేష్‌లకు బాధితుల ఉసురు తగులుతుందని వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ హెచ్చరించారు. శుక్రవారం పార్టీ కేంద్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బొత్స మాట్లాడుతూ సీఎం స్థాయిలో ఉండి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాల్సిందిపోయి తన బినామీదార్లకు, బంధువులకు దోచిపెట్టాలని చూడటం సిగ్గుచేటన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేవరకూ తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలంలో కొనడానికి ముందుకు వచ్చిన సంస్థతో ముందస్తుగా ఢిల్లీలో మంతనాలు చేసిన నీచ చరిత్ర చంద్రబాబుది అని ఆరోపించారు. అన్ని వ్యవస్థలను నాశనం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారని విమర్శించారు.జగన్‌పై హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు బదిలీ చేయడం శుభపరిణామం అన్నారు. మరో వందరోజులు ఆగితే చంద్రబాబు పాలనకు తెరపడుతుందని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

జాతీయ ప్రాజెక్టులపై కేంద్రం నిర్లక్ష్యం


• మంత్రి శిద్దా రాఘవరావు



అమరావతి, ఆంధ్రప్రభ: జాతీయ ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, అయితే పోలవరం, నర్మదా ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో కేంద్రంలోని ఏన్డీయే ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. కేంద్రం సహకరించకపోయినా పోలవరంతోపాటు పలు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి, వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న 6వ విడత 'జన్మభూమి - మాఊరు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ఆయన ప్రకాశం జిల్లా దొనకొండలో జరిగిన గ్రామసభలో పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన 25 మంది పాస్టర్లకు ఇంటి నివేశ పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నదుల అనుసంధానంతో సహా పలు ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయిస్తున్న చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వానికి మున్ముందు కూడా ప్రజలు ఆశీస్సులందించాలని అభ్యర్థించారు. ప్రకాశం జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన దర్శి నియోజకవర్గంలోని గత నాలుగు సంవత్సరాల్లో రూ. 3000 కోట్ల రూపాయల ఖర్చుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, దొనకొండలో త్వరలో రూ.1000 కోట్ల నిధులు కేటాయించి మధ్య చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు చైనా పెట్టుబడులతో ఇదే ప్రాంతంలో ప్రీఫ్యాబ్రికేటెడ్ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నామని మంత్రి వివరించారు.

ప్రభుత్వ సిబ్బందికి సొంతిళ్ళు

• విధివిధానాలు ఖరారు చేయండి • సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 6వ 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ప్రశంసించారు. శుక్రవారం సాయంత్రం సీఎం గ్రామసభల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. గ్రామసభల్లో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి సిబ్బంది విశేషంగా కృషి చేస్తున్నారని, ఇది భవిష్యత్ తరాలకు ఎంతో మార్గదర్శకంగా నిలుస్తుందని కితాబునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు గత నాలుగున్నరేళ్లుగా తనతో కలిసి పనిచేస్తూ నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని అభినందించారు. గృహవసతి లేని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ సత్వరం సొంత ఇల్లు సమకూర్చాలని సీఎం నిర్ణయించారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలలో అవసరమైన భూమిని అపార్టుమెంట్ కాంప్లెక్సులు నిర్మించి ఉద్యోగుల స్థాయిని బట్టి ఫ్లాట్లను కేటాయించాలని, ఇందుకు సంబంధించిన విధి విధానాలను త్వరితగతిన ఖరారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్రామసభల్లో రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్లస్థలాలపై వచ్చే అర్జీలు, ఫిర్యాదులను ఏరోజుకు ఆరోజే విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకునే అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నిర్ణీత సమయానికి 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి హాజరు కావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ రాకపోయినా వారికోసం నిరీక్షించకుండా గ్రామసభలు అనుకున్న సమయానికి ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారులతో గ్రామసభల్లో మాట్లాడించాలని, ప్రతీ ఒక్కరూ స్ఫూర్తి పొందే విధంగా విజయగాథలను వినిపించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను సానుకూల దృక్పథంతో విని, వాటి పరిష్కారానికి అక్కడిక్కడే ప్రయత్నించాలని అధికారులకు సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సిబ్బంది బాగా పనిచేస్తున్నారని, గ్రామసభలను విజయవంతం చేస్తున్నారని సీఎం కితాబునిచ్చారు.

27న కన్యాకుమారిలో శ్రీవారి ఆలయం ప్రారంభం

• స్థానిక ఆలయాల సేవా టిక్కెట్లు ఆన్‌లైన్‌లో • 100 కోట్ల నిధులతో ఒంటిమిట్ట ఆలయం అభివృద్ధి • టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

తిరుమల, ప్రభ న్యూస్: కన్యాకుమారిలో జనవరి 27న శ్రీవారిఆలయ విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంబాభిషేకం జరుగుతుందని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం తిరుమలలో డయల్ యువర్ కార్యక్రమం అనంతరం ఇఓ విలేకరు లతో మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకు మారిలో 22.50 కోట్లతో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈ మహా వేడుకను నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం, అప్ప లాయ గుంటలోని శ్రీ ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుచా నూరులోని పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాస ఆల యం, శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయాలలో ఆర్జితసేవా టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే అవకాశం కల్పించామని, వీటి వలన భక్తుల లో విశేష స్పందన వస్తుందని ఇఓ తెలిపారు. అలాగే కడపజిల్లా ఒంటి మిట్టలోని శ్రీ కోదండరామాలయాన్ని 2015 సెప్టెంబర్ 9 న టీటీడీ పరిధిలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు 100 కోట్లతో మాస్టర్‌ప్లాన్ రూపొందించామన్నారు. ఇందులో 60.65 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టామని, ఆలయంలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటి వరకు 15.70 కోట్లు ఖర్చు చేశామన్నారు. 9 కోట్లతో ఆలయం వద్ద వాహన మండపం, మహారథం



మరమత్తులు, టికెట్లు కౌంటర్లు, నూతన ధ్వజస్తంభం, కార్యాలయ భవనం, వసతి భవన నిర్మాణ పనులు జరుగుతు న్నాయన్నారు. 36 కోట్ల వ్యయంతో శాశ్విత కల్యాణ వేదిక నిర్మాణం తో పాటు అక్కట మరుగుదొడ్లు, వంట గదులు, పార్కింగ్ స్థలాలు, ప్రహరి నిర్మాణం, ప్రవేశ ఆర్చి, నీటి వసతి, లైటింగ్ తదితర పనులు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా మార్చి 13 న హైదరాబాద్‌లో శ్రీవారి ఆలయాన్ని ప్రారంభిస్తామన్నారు. శ్రీవారి ఆలయంలో శ్రీవారి సేవకులకు లక్కీడిప్ విధానంలో డ్యూటీలు కేటాయిస్తామని ఇఓ తెలిపారు. వైకుంఠ ఏకాదశిన 75 వేలు, ద్వాదశినాడు 92 వేలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని ఈ పర్వదినాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు.

తక్కువ వ్యవధిలో ఎక్కువ ఏర్పాట్లు

• ఇక్కడవారి ఆత్మీయత భేష్
• హైకోర్టు 'బార్' అధ్యక్షుడు రామన్నదొర



అమరావతి, ఆంధ్రప్రభ: హైదరాబాద్‌తో మూడు దశాబ్దాల అనుబంధాన్ని వదులుకుని బాధాతప్త హృదయంతో వచ్చిన తమను విజయవాడ ప్రజలు ఆత్మీయంగా ఆదరించినట్లు ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కెబి రామన్న దొర అన్నారు. తొలుత తాము ఆందోళన చెందిన విషయం నిజమేనని చెబుతూ ఇక్కడి ఆత్మీయత చూసి ఎంతో ముగ్ధులయ్యామన్నారు. హైకోర్టుకు సెలవులను ఇచ్చిన నేపథ్యంలో విజయవాడలోని ఇరిగేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామన్న దొర మాట్లాడుతూ మూడు రోజుల పాటు పండుగ వాతావరణంలో కోర్టు పని చేసిందని చెబుతూ ప్రభుత్వపరంగా ఏర్పాట్లు బాగున్నాయంటూ కితాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు హైకోర్టు తరలి రావడం చరిత్ర అని చెపుతూ ఆ చరిత్రలో తాము కూడా భాగస్వాములం కావడం ఆనందాన్నిచ్చిందన్నారు. తాము లేని లోటు తెలంగాణా వాసులకు తెలిసొస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికిప్పుడు రోజుకు మూడు నుంచి ఐదొందల మంది న్యాయవాదులు హైదరాబాద్ నుంచి వచ్చి విధులకు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అతి తక్కువ వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని, తాము ఊహించిన దానికంటే కూడా ఎక్కువ సౌకర్యవంతంగా తీర్చిదిద్దారన్నారు. ప్రభుత్వం చేసిన ఏర్పాట్ల వలన కక్షిదారులు కూడా ఏ విధమైన ఇబ్బందులకు గురి కాలేదని ఆయన పేర్కొన్నారు. చిన్నపాటి సమస్యలున్నా సర్ధుకు పోతామని చెపుతూ నెల రోజుల వరకు ఏ విధమైన డిమాండ్లు పెట్టబోమంటూ ప్రభుత్వానికి, హైకోర్టు రిజిస్ట్రార్‌కు తెలియజేశామన్నారు. విలేకరుల సమావేశంలో కార్యదర్శులు కె.సురేష్ కుమార్ రెడ్డి, ఎంవీకె చక్రవర్తి, సభ్యురాలు అరిగెల సుఖవేణి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కాపాడేందుకు

మోడీ కొత్త కుట్ర

• మంత్రి లోకేష్ ట్వీట్స్



అమరావతి, ఆంధ్రప్రభ : ప్రజాధనాన్ని నిలువునా దోచిన ప్రతపక్ష నాయకులు జగన్‌కు కేసుల నుండి విముక్తిని కలిగించి ఆంధ్రప్రదేశ్‌ను దెబ్బతీయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరో కుట్రకు తెరలేపిందని రాష్ట్ర ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారాలోకేష్ ధ్వజమెత్తారు. ఆంధ్రా మోడీని కాపాడడానికి ప్రధాని మోడీ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్ట్ గేషన్‌ను బిజేపీ బ్యూరో ఆఫ్ ఇన్వెస్ట్ గేషన్‌గా మార్చేశారని శుక్రవారం ట్విటర్‌లో పేర్కొన్నారు. బిజెపి భారతీయ జోకర్స్ పార్టీగా మారిందని, ఆంధ్రప్రదేశ్‌కు నీరు, మట్టి ఇచ్చి చేతులు దులుపుకున్న మోడీ ఇంటి ముందు ధర్నా చేసే దమ్ము, ధైర్యం లేని బిజేపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును అడ్డుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన రాష్ట్రాలకు ఉపాధి హామీ పథకం ద్వారా అధిక నిధులు రావడం చట్టం ద్వారా వచ్చిన హక్కని ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టం తప్ప బిజేపీ బిక్ష ఏమీలేదని ఆయన స్పష్టం చేశారు. నవ్యాంధ్రకు ఉపాధి హామీ పథకం కింద అధిక నిధులు కేటాయించామని అర్ధం పర్ధం లేని చర్చ చేస్తున్న రాష్ట్ర బిజేపీ నాయకులు బిజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఉపాధి హామీ పథకంలో ఎందుకు వెనుకబడి ఉన్నాయో చెప్పగలరా అని లోకేష్ నిలదీశారు. కోడి కత్తి కేసు అంతర్జాతీయ విచారణ సంస్థకు అప్పగించినా నిజం మారదని, ఢిల్లీ మోడీ, ఆంధ్రా మోడీ కోడి కత్తితో యుద్ధానికి కాలుదూస్తున్నారని, తుస్సుమన్న కోడికత్తి డ్రామాకు కొత్త డైరెక్టర్లను పెట్టినంతమాత్రాన అది రక్తి కట్టదని లోకేష్ స్పష్టంచేశారు.

వేతన సవరణకు

ఆర్టీసీ హామీ

అమరావతి, ఆంధ్రప్రభ: ఆర్టీసీ కార్మికులకు మెరుగైన వేతన సవరణ చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక పరిషత్ నేతృత్వంలో శుక్రవారం సంస్థ వీసీ,ఎండీ సురేంద్రబాబును కలిసి, వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్మిక పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వర హాలనాయుడు విలేకరులతో మాట్లాడుతూ కార్మికులకు మెరుగైన వేతన సవరణతో పాటు ఇతర సమస్యలు పరిష్కారం విషయంలో ఎండీ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఆర్టీసీ ఎదుర్కొంటున్న కష్టాలు,నష్టాలు గురించి ,సంస్థ మనుగడ గురించి కార్మికులు ఆలోచించాలని ఎండీ గుర్తు చేశారని అన్నారు. సీఎం చంద్రబాబునాయుడుతో చర్చించి,న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారని పేర్కొన్నారు. కార్మిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జనవరి నెలకు ప్రకటించిన కరవు భత్యాన్ని ఫిబ్రవరి జీతంతో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎండీ వెల్లడించారని చెప్పారు. సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారని తెలిపారు. తమ ప్రతిపాదనలపై ఆయన ఎంతో సానుకూలంగా స్పందించిన ఎండీకి కార్మిక పరిషత్ తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వరహాలనాయుడు పేర్కొన్నారు.

రికార్డు సమయంలో రాఫ్ట్ ఫౌండేషన్ పూర్తి

• 55 గంటల్లో వందలాది మంది కార్మికులతో
• మూడు షిఫ్టులో పూర్తయిన ఫౌండేషన్

అమరావతి ఆంధ్రప్రభ: అమరావతి రాజధాని నగరంలో నిర్మాణంలో ఉన్న సెక్రటేరియట్, హెచ్‌ఓడి, జీఏడి టవర్ల రాఫ్ట్ ఫౌండేషన్ రికార్డు సమయంలో పూర్తయింది. శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో 55 గంటల రికార్డు సమయంలో ఫౌండేషన్ పూర్తయిందని సైట్‌లో సిఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రకటించారు. రాఫ్ట్ ఫౌండేషన్ పనుల తుది దశను దగ్గర ఉండి పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ జీఏడి టవర్‌కు మొత్తం 11వేల 236 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌ను నిరాటంకంగా 55 గంటల్లో వేయడం జరిగిందని, దేశంలో ప్రభుత్వ భవనాలకు సంబంధించి ఏకమొత్తంలో ఇలా చేయడం రికార్డు అని చెప్పారు. ఈ నెల 2వ తేదీ మధ్యాహ్నం తర్వాత జీఏడి టవర్ రాఫ్ట్ ఫౌండేషన్ పనులను కాంట్రాక్ట్ సంస్థ ఎన్సీసి ప్రారంభించిందని, 500 మంది కార్మికులు, ఇంజనీర్లు మూడు షిఫ్టుల్లో నిరాటంకంగా పనులు సాగించి విజయవంతంగా పూర్తి చేశారని కార్మికులను కమిషనర్ ఈ సందర్భంగా అభినందించారు. రికార్డు సమయంలో పనులు పూర్తి చేసిన కార్మికులు, అధికారులతో కలసి విజయసంకేతం చూపుతు సైట్‌లో కమిషనర్ అందరిని అభినందించారు. సెక్రటేరియట్, హెచ్‌ఓడికి సంబంధించి టవర్--3 రాఫ్ట్ ఫౌండేషన్‌ను ఈ నెల 1వ తేదీ సాయంత్రం ప్రారంభించిన ఎల్ అండ్ టి కాంట్రాక్ట్ సంస్థ 58 గంటల్లో శుక్రవారం ఉదయానికి పూర్తి చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్డీయే అదనపు కమిషనర్ సగిలి షణ్మోహన్, సిఈ ఎమ్వీరావు, ఎస్ఈ జాన్‌బాషా, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు విడుదల

తిరుమల, ప్రభన్యూస్: శ్రీవారి ఆర్జిత సేవల కు సంబంధించి ఏప్రిల్ నెల కోటాలో మొత్తం 63,311 టికెట్లను శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్ లో విడుదల చేసినట్లు టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. ఆన్‌లైన్ డిప్ విధానంలో 10,061 సేవా టికెట్లు విడుదల చేశామని ఇందులో సుప్రభాతం 7, 836, తోమాల 130, అర్చన 130, అష్టదళపాద పద్మారాధన 240, నిజపాద దర్శనం 1,725 టికెట్లు ఉన్నాయని ప్రకటించారు. ఆన్‌లైన్ జనరల్ కేటగిరి లో 53,250 సేవా టికెట్లు ఉండగా వీటిలో విశేష పూజ 2,500, కల్యాణం 11,875, ఊంజల్‌సేవ 3,750, అర్జిత బ్రహ్మోత్సవం 6,875, వసంతోత్సవం 12,650, సహస్రదీ పాలంకార సేవ 15,600 టికెట్లు ఉన్నాయని వివరించారు.

ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిలివ్వండి

• సీపీఎం కార్యదర్శి మధు



అమరావతి, ఆంధ్రప్రభ : వైద్య సేవలందించినందుకుగాను తమకు ప్రభుత్వం నుండి రూ.500 కోట్లు వెంటనే విడుదల చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మెకు ఉపక్రమించిన ప్రైవేట్ యాజమాన్యాలతో తక్షణమే చర్చించి సమ్మెను ఉపసంహరింపచేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విజయవాడలో ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ నెల 2 నుండి వైద్య సేవలు నిలిచిపోయాయని, దీనివల్ల పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ యాజమాన్యాలకు బకాయిపడిన రూ.500 కోట్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి వారు సేవలను పునరుద్ధరించేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి మధు విజ్ఞప్తి చేశారు.

ఆతిథ్య రంగంపై 10న సదస్సు

• టూరిజం సీఈవో హిమాన్షు శుక్లా



అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఆతిథ్యరంగ పెట్టుబడి అవకాశాలపై ఏపీ పర్యాటక ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సును విజయవాడలో నిర్వహించనున్నారు. ఆతిథ్య రంగంలో ఉన్న వారితో పాటు ఆసక్తి ఉన్న ఔత్సాహికులకు ఉపయోగపడే విధంగా సదస్సు నిర్వహణకు కార్యాచరణ రూపొందించినట్లు సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. నగరంలోని హరిత బెరం పార్కులో 10వ తేదీ గురువారం రెండు విభాగాలుగా సదస్సు నిర్వహించనున్నామన్నారు. మొదటి సెషన్‌లో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిలో భాగంగా పర్యాటక మౌలిక ప్రాజెక్టులు, పర్యాటక ప్రాధికార సంస్థ అందిస్తున్న సేవలపై సదస్సు ఉంటుందని, రెండో భాగంలో సదస్సు భాగస్వామిగా వ్యవహరిస్తున్న వి రిసార్ట్స్ ఈ రంగంలో అందుబాటులో ఉన్న ఉత్తమ పద్దతులు నిపుణులు వివరించనున్నారని పేర్కొన్నారు. ఈ రంగానికి సంబంధించి పెట్టుబడి అవకాశాలపై పూర్తి అవగాహన కలిగించే విధంగా కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొంటూ హోటల్ పరిశ్రమకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని వినియోగించుకోవాలన్నారు. తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో వివిధ స్థాయి అధికారులు అందుబాటులో ఉండి పెట్టుబడి దారుల సందేహాలను వ్యక్తిగతంగా కూడా నివృత్తి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పర్యాటకుల పరంగా ఇప్పటికే జాతీయ స్థాయిలో మూడో స్థానం ఉన్న ఏపీకి కీలక సమయాల్లో అతిథి గృహాల కొరత నెలకొంటోందని, దీనిని అధిగమించేందుకు సదస్సు కీలక పాత్ర పోషించనుందని ఆయన తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధిలో మౌలిక సదుపాయాల కల్పన ముఖ్యపాత్ర పోషించేందుకు తమ సంస్థ పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సదస్సులో పాల్గొనే వారు 91987 36617 నంబర్‌లో సంప్రదించాలని శుక్లా సూచించారు.

12 మంది డీఎస్పీలు బదిలీ

• ఇరువురు ఐపీఎస్‌లకు పోస్టింగ్

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఇద్దరు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్వతీపురం ఎఎస్పీగా గరుడ సుమిత్ సునీల్, చింతపల్లి ఎఎస్పీగా ఎస్.సతీష్‌కుమార్‌ను నియమించారు. 12 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ ఆర్పీ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేశారు. వెయిటింగ్ డీఎస్పీ కె.రమేష్ బాబును విజయవాడ నార్త్ ఏసీపీగాను, సిఐడీ డీఎస్పీ కె.శ్రీహరిబాబును గురజాల డీఎస్పీగాను బదిలీ చేశారు. గురజాల డీఎస్పీ కెవివిఎన్‌వి ప్రసాద్‌ను పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఏసీబీ డీఎస్పీలు ఎస్‌వివి ప్రసాదరావును అనకాపల్లి డీఎస్పీగాను, జి.పూర్ణచంద్రరావును విశాఖపట్టణం సిటీ తూర్పు ఏసీపీగాను బదిలీ చేశారు. రాజమండ్రి నార్త్ డీఎస్పీ ఎ.శ్రీనివాసరావును బాపట్ల డీఎస్పీగాను, కర్నూలు ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ కె.ఎస్.వినోద్ కుమార్‌ను తిరుపతి వెస్ట్ డీఎస్పీగాను బదిలీ చేశారు. గుంటూరు అర్బన్ వెస్ట్ డీఎస్పీ కె.సౌమ్యలతను పుత్తూరు డీఎస్పీగా బదిలీ చేసి, ఇక్కడున్న బి.శ్రీభవానీ హర్షను పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గుంతకల్ డీఎస్పీ పి.ఎన్.బాబును అనంతపురం డీఎస్పీగా బదిలీ చేసి, ఇక్కడున్న జె.వెంకటరావును పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఒంగోలు పీటీసీ డీఎస్పీ ఎం.ఖాసిం సాహెబ్‌ను గుంతకల్‌కు బదిలీ చేస్తూ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేశారు.

చంద్రబాబుకు మోడీ ఫోబియా


• కేంద్ర సాయంలేకుండా రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలి: జీవీఎల్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మోడీ ఫోబియా పట్టుకుందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అన్నారు. శుక్రవారం ఆయన ఎంపీ హరిబాబుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కేంద్ర సాయం లేకుండా తన పరిపాలనలో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకేం మేలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టుకు రెండంతస్తుల బిల్డింగ్ కట్టలేని చంద్రబాబు ప్రచార ఆర్భాటాలకు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు పట్టినగతే ఏపీలో టీడీపీకి పడుతుందని అన్నారు. చంద్రబాబును చూసి మోడీ భయపడుతున్నారని అనడం హాస్యాస్పదమన్నారు. యూసీలు అడిగితే గుమస్తాలమా అని సీఎం అనడం ప్రభుత్వ అధికారులను అవమానపరచడమే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా, మేనిఫెస్టోనే మాయం చేశారని విమర్శించారు. ఏ రాష్ట్రానికి ఇవ్వని నిధులు ఏపీకి కేంద్రం ఇచ్చినా, తమపై నిందలేస్తూ జనాన్ని మభ్యపెడుతున్నారని అన్నారు.ఏపీ అభివృద్ధికి కేంద్రం చేయాల్సినంత చేస్తోందని బీజేపీ ఎంపీ హరిబాబు అన్నారు. 2018-19 గాను ఉపాధిహామీ పథకం కింద నిధులు 6243 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని అన్నారు. కేంద్రం చేస్తున్న సహాయాన్ని చిన్నదిగా చూపే ప్రయత్నం మంచిది కాదన్నారు. ధర్మపోరాట దీక్షలు, నవ నిర్మాణ దీక్షలు, కలెక్టర్ల కాన్ఫరెన్స్ లలో సీఎం చంద్రబాబు ప్రధానిపై విమర్శలు చేయడం తగదన్నారు.

2019లో బీజేపీ ప్రభావం ఉండదు

• కేసీఆర్ గిఫ్ట్ అంటే బాబు గెలుపేనేమో • తెలంగాణలో కాంగ్రెస్‌కు బాబు, ఆంధ్రలో టీడీపీకి కాంగ్రెస్ నష్టం • మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్

విశాఖపట్నం, ప్రభన్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ తానిచ్చిన రూ.20 వేల కోట్లు ఏం చేశారని ప్రశ్నించడం బాధాకరమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. కేంద్రం ఇచ్చే నిధులకు నిర్దిష్ట విధి విధానాలు ఉంటాయని, ఇవ్వకుండా నోటి మాటతో చెప్పే ప్రధాని విశ్వసనీయత కోల్పోవడమేనని అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో వైజాగ్ జర్నలిస్టు ఫోరం నిర్వహించిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఉండవల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని, ప్రతిపక్షంలో ఉన్న జగన్, కొత్త పార్టీ పవన్ కల్యాణ్ తీరునూ ఎండగట్టారు. రాఫెల్ డీల్ విషయంలో ప్రధాని కోర్టుని సైతం మేనేజ్ చేసినట్లుగా ఆ అంశాన్ని మార్చేసారని, విశ్వసనీయతను కోల్పోయారని విమర్శించారు. 2019లో బీజేపీ ప్రభావం ఏమీ ఉండదని ఆయన చెబుతూ తప్పుడు అఫిడవిట్‌తో కోర్టుని కేంద్రం తప్పుదారి పట్టించి, తనకు అనుకూలమైన ఆదేశం వచ్చేలా చేసుకున్నది నిజమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ బాబుకు ఆంధ్రలో ఇస్తానన్న గిఫ్ట్ అంటే బాబుని గెలిపించడమేనేమోనని, ఎందుకంటే, బొటాబొటిగా టీఆర్ఎస్ సీట్లు సాధించుకుంటుందని అనుకుంటే, చంద్రబాబు నాయుడు అక్కడ ప్రచారానికి వెళ్లి ఓట్లను పెంచాడని అన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల చేసిన శ్వేత పత్రంలో నిజమెంత అని ఆయన అనుమానం వ్యక్తం చేస్తూ, వాటిపై



తాను బహిరంగ సభకు సిద్ధమేనని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్నవన్నీ మైండ్ గేమ్ రాజకీయాలనేనని చెబుతూ, వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధి గెలిచినా ఆంధ్రకు ప్రత్యేక హోదా వస్తుందనే నమ్మకం తనకు లేదన్నారు. పవన్‌కళ్యాణ్ ప్రభావం రేపటి ఎన్నికల్లో ఉండకపోవచ్చని ఉండవల్లి అభిప్రాయపడ్డారు. పోలవరం, ఇరిగేషన్, ఆదరణ పథకాల్లో చంద్రబాబు నాయుడు అవినీతి చేసారని నేను అనను కానీ, జరుగుతున్నది అవినీతియేనని, చేస్తున్న వారిని నివారించకపోవడం కూడా తప్పేనని చెప్పారు. ఆరు వందల రూపాయల విలువైన ఎల్ఈడీ బల్బులకు ఆరు వేల రూపాయలను వసూలు చేస్తుంటే చంద్రబాబు ఎందుకపట్టించుకోవడం లేదన్నారు. అవినీతి విచ్చలవిడిగా జరిగిపోతుంద న్నారు. ఇసుక అవినీతి రేపు ఎన్నికలయ్యాక అధికారికంగా ఎమ్మెల్యేల అడ్డాలోకి వెళ్లిపోయినా ఆశ్చర్యం లేదన్నారు. కరప్షన్ పీకనొక్కాలని కేరళలో ఏ ప్రభుత్వం ఉన్నా, ప్రజలు కరప్షన్‌కు అనుమతించరని, ఇక్కడ మాత్రం ప్రజలే కరప్షన్‌ను ప్రోత్సహిస్తునారని ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని చెబుతూ, ప్రతి సారీ హైదరాబాద్ అభివృద్ధి తానే చేశానని చంద్రబాబు చెప్పుకోవడం వల్ల విలువను కోల్పోతున్నారని, అది అక్కడి వాళ్ళు ఆ విషయం చెబితే గౌరవం పెరిగేదని అన్నారు. ప్రస్తుతం వైకాపా గాలి వీస్తోందని, అయినా, చంద్రబాబు నాయుడు బోర్న్ ఫైటర్ అని అతన్ని తక్కువగా అంచనా వేయకూడాదని ఉండవల్లి అన్నారు. చంద్రబాబు నాయుడు చెబుతున్న రూ.1.145 కోట్లతో పరిశ్రమలు వస్తున్నాయని చెప్పిన చంద్రబాబు నాయుడు మాటలో నిజం చూసేందుకు తన పరిసర ప్రాంతాల్లో చూస్తే, ఒక్కటీ లేదన్నారు.శ్వేత పత్రాల విషయంలో రిటైర్డు ఐఏఎస్ అధికారులతో చర్చకు చంద్రబాబు అనుమతించి తన నిజాయితీని నిలబెట్టుకోవాలన్నారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశంలోని జర్నలిస్టుల సంఘాల్లో వీజేఎఫ్‌కు ఉన్న ప్రత్యేకతను వివరించారు. వీజేఎఫ్ ద్వారా జర్నలిస్టుల సంక్షేమానికి చేస్తున్న కృషినీ వివరించారు. ప్రస్తుతం జర్నలిస్టుల అంతర్ క్రికెట్ అథ్లెటిక్సు పోటీలు నిర్వహిస్తున్నామని, ఇటీవలే రాష్ట్రస్తాయిలో పోటీలు ముగిసాయని చెప్పారు. కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ వీజేఎస్ ద్వారా ప్రముఖులతో మీట్‌ద ప్రెస్‌లను నిర్వహించి సమాజానికి అనేక అంశాలు తెలియజేసామని చెప్పారు

రైల్వేలో 13,487 ఉద్యోగాల ప్రకటన

హైదరాబాద్, ఆంధ్రప్రభ : వివిధ విభాగాల్లో నియామకాలకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ 13,487 ఉద్యోగాల భర్తీకై ప్రకటనను విడుదల చేసింది. జూనియర్ ఇంజనీర్లు (జెఇ), జూనియర్ ఇంజనీర్లు (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), డిపో మెటీరియల్ సూపరింటెండెంట్ (డిఎంఎస్), కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్ (సిఎంఎ) ఉద్యోగాలలో 13,487 ఖాళీల నియామకం కోసం ఉద్యోగ ప్రకటన ఇచ్చింది. దేశం నలుమూలల నుంచి ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులు పంపుకోవడానికి ఈనెల 31 చివరి తేదీగా రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పేర్కొంది. దరఖాస్తుదారుల వయస్సు 2019 జనవరి 1 నాటికి 18 నుంచి 33 మధ్య ఉండాలి. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి రైల్వే ప్రత్యేకంగా సూచించిన సబ్జెక్టుల్లో మూడేళ్ళ ఇంజనీరింగ్ డిప్లొమా లేదా వివిధ రకాల సబ్జెక్టులలో ప్రాథమిక ఇంజనీరింగ్ డిప్లొమా. మరిన్ని వివరాలకు ఇండియన్ రైల్వేస్ డాట్ జివోవి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని రైల్వే శాఖ పేర్కొంది.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వంద అడుగుల జాతీయ జెండాను రైల్వేశాఖ ఆవిష్కరించింది. ఏ -1 కేటగిరి స్టేషన్లలో జాతీయ జెండాలను ఆవిష్కరించడంలో రైల్వేబోర్డు మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా దక్షిణమధ్య రైల్వే ఈ కార్యక్రమం చేపట్టింది. వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరించబడిన స్టేషన్లలో కాచిగూడ 2వ స్థానంలో, హైదరాబాద్ స్టేషన్ 3వ స్థానాల్లో నిలిచాయి. ఆకాశంలో ఎగురుతున్న త్రివర్ణ పతాకం రైల్వే ప్రయాణికుల్లో జాతీయ స్ఫూర్తిని నింపుతుందని రైల్వే అధికారుల వెల్లడించారు.

క్రీడాప్రభ

పరుగులు పారించారు

ఆస్ట్రేలియాతో చివరి టెస్ట్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. రెండో రోజు భారత బ్యాట్స్‌మెన్ పరుగుల వరద పారించారు. పుజారా 193 పరుగులు చేసి ఇప్పటివరకు ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. పుజారా డబుల్ సెంచరీ మిస్‌కాగా, జడేజా కూడా 81 పరుగులు చేసి సెంచరీని మిస్ అయ్యాడు. రిషభ్ పంత్ టెస్టుల్లో తన రెండో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. భారత్ 622/7 పరుగులు చేసి డిక్లేర్ చేసి ఆతిథ్య జట్టుపై ఒత్తిడి పెంచింది. ఆస్ట్రేలియాలో భారత్ చేసిన రెండో అత్యధిక స్కోరు ఇది.

- భారత్ తొలి ఇన్నింగ్స్ 622/ డిక్లేర్
- పుజారా డబుల్ సెంచరీ మిస్
- సెంచరీతో కదం తొక్కిన పంత్
- ఆస్ట్రేలియా 24/0 బ్యాటింగ్

సిడ్నీ: ఆస్ట్రేలియాతో చివరిటెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ విశ్వరూపం చూపారు. తొలి రోజు మయాంక్, పుజారాలు రెచ్చిపోగా, రెండోరోజు పుజారాతో పాటు, వికెట్ కీపర్ రిషభ్ పంత్, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా, హనుమ విహారీ తమ ప్రతాపాన్ని చూపారు. శుక్రవారం రెండో రోజున భారత్ తన తొలి ఇన్నింగ్స్ ఓవర్ నైట్ స్కోరు 303/4తో ఇన్నింగ్స్‌ను కొనసాగించి 622/7 పరుగులకు డిక్లేర్ చేసింది. ఆస్ట్రేలియా గడ్డపై ఆడుతూ భారత్ నమోదు చేసిన రెండో అత్యధిక స్కోరు ఇది. 2004లో ఇదే వేదికపై భారత్ 705/7 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. నాటౌట్‌గా ఉన్న పుజారా, విహారీలు తమ జోరును కొనసాగించారు.

విహారీ 42(96బంతులు, ఫోర్లు-5)పరుగులు చేసి నాథన్ లియాన్ బౌలింగ్‌లో మార్నస్‌కు క్యాచిచ్చి ఐదో వికెట్‌గా వెనుదిరిగాడు. ఎడమచేతి వాటం ఆటగాడు రిషభ్ పంత్ క్రీజులోకి వచ్చాడు. పుజారా, పంత్‌లు ఆసీస్ బౌలర్లకు సవాలుగా నిలిచారు. లంచ్ సమయానికి భారత్ 389/5 పరుగులు చేసింది. పుజారా దాటిగా ఆడుతూ.. రెండో సెంచరీ వైపు దూసుకుపోతున్న సమయంలో.. ఆ మైలురాయికి కేవలం ఏడు పరుగుల దూరంలో వ్యక్తిగత స్కోరు 193(373 బంతులు, ఫోర్లు-22) వద్ద నాథన్ లియాన్ వేసిన బంతిని డ్రైవ్ చేయ బోయి అతనికే రిటర్న్ క్యాచిచ్చాడు. ఆస్ట్రేలియాలో అత్యధిక పరుగులు చేసిన ఐదో భారత బ్యాట్స్ మన్‌గా నిలిచాడు. క్రీజు లోకి వచ్చిన రవీంద్ర జడేజా, పంత్‌లు కలిసి దూకుడుగా ఆడుతూ స్కోరులో వేగం పెంచారు.

దూకుడుగా ఆడుతున్న పంత్ తన అర్ధ సెంచరీని 85 బంతులో పూర్తి చేసుకున్నాడు. టీ సమయానికి భారత్ 6 వికెట్ల నష్టానికి 491 పరుగులు చేసింది. పంత్ రెండో టెస్ట్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఇందుకు పంత్ 137 బంతు లను ఎదుర్కొన్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై టెస్టుల్లో సెంచరీ చేసిన తొలి భారతీయ వికెట్ కీపర్‌గా పంత్ చరిత్ర సృష్టించాడు. అంతేకాక తక్కువ వయసులో ఆస్ట్రేలియా లో ఆడు తూ టెస్టుల్లో సెంచరీ సాధించిన మూడో బ్యాట్స్‌మన్‌గా పంత్ నిలిచాడు. గతంలో సచిన్ టెండూల్కర్ 1992లో 18 ఏళ్ల 256 రోజుల వయసులో సిడ్నీలో 148 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అదే ఏడాదిలో సచిన్ 18 ఏళ్ల 285రోజుల వయసులో పెర్త్‌లో 114 పరుగులు చేశాడు. 1948లో దత్తు ఫాడ్కర్ 22 ఏళ్ల 46రోజుల వయసులో 123 పరుగులు చేసి రెండో బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. తాజాగా పంత్ 21 ఏళ్ల 92రోజుల వయసులో 159 పరు గులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు.

123వ ఓవర్లో 400 పరుగుల మార్కును దాటిన భారత్ 149వ ఓవర్లో 500 పరుగులను అధిగమించింది. జడేజా టెస్టుల్లో పదో అర్ధశతకాన్ని 89 బంతుల్లో పూర్తిచేసుకున్నాడు. అనంతరం జడేజా సెంచరీ దిశగా సాగుతూ తన వ్యక్తి గత స్కోరు 81(114 బంతులు, ఫోర్లు-7 సిక్స్1) పరు గుల వద్ద నాథన్‌కు దొరికిపోయాడు. బంతిని క్రీజును దాటి షాట్‌ను కొట్టబోగా బంతి లైన్‌ను మిస్సయి క్లీన్ బౌల్డ్‌గా వెనుదిరిగాడు. అప్పటికి భారత్ స్కోరు 622/ 7. కోహ్లీ భారత్ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయడంతో పంత్ 159 నాటౌట్‌గా పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. పంత్, జడేజాలు కలిసి 221 బంతుల్లో 200పరుగులను జట్టు స్కోరుకు జోడించారు. ఆసీస్ బౌలర్లలో స్పిన్నర్ నాథన్ లియాన్ 4 వికెట్లు, హేజిల్‌వుడ్ రెండు, స్టార్క్ ఒక వికెట్‌ను పడగొట్టారు. ఆస్ట్రేలియా తన తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించి రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 24పరుగులు చేసింది. మార్కస్ హ్యారిస్ 19 పరుగులు, ఉస్మాన్ ఖవాజా5 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు.





స్కోరు బోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: మయాంక్ అగర్వాల్ (సి)స్టార్క్ (బి)లియాన్ 77, కెఎల్ రాహుల్ (సి) షువాన్ మార్ష్, (బి) హేజిల్‌వుడ్ 9, చటేశ్వర్ పుజారా సిఅండ్ బి లియాన్ 193, కోహ్లీ (సి) టిమ్‌పైన్ (బి)హేజిల్‌వుడ్ 23, రహానే (సి)టిమ్ పైన్ (బి) స్టార్క్ 18, హనుమ విహారీ (సి) మార్నస్ (బి) లియాన్ 42, రిషభ్ పంత్ నాటౌట్ 159, రవీంద్ర జడేజా (బి) లియాన్ 8 1

ఎక్స్‌ట్రాలు 20 మొత్తం: 622/7(167.2 ఓవర్లు)

బౌలింగ్: మిచెల్ స్టార్క్ 26-0-123-1, హేజిల్‌వుడ్ 35-11-105-2, కమిన్స్ 28-5-101-0, నాథన్ లియాన్ 57.2-8-178-4, మార్నస్ 16-0-76-0, ట్రావిస్ హెడ్ 4-0-20-0, ఖవాజా 1-0-4-0.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: మార్కస్ హ్యారిస్ బ్యాటింగ్ 19, ఉస్మాన్ ఖవాజా బ్యాటింగ్ 4 ఎక్స్‌ట్రాలు 0 మొత్తం 24/0(10 ఓవర్లు)

బౌలింగ్: మహ్మద్ షమి 3-0-9-0, బుమ్రా 3-0-12-0, జడేజా 2-1-1-0, కుల్దీప్ యాదవ్ 2-1-2-0

పంత్ 159*

ఆస్ట్రేలియాలో అత్యధిక పరుగులు చేసిన ఆసియా బ్యాట్స్‌మెన్2004లో సిడ్నీలో సచిన్ టెండూల్కర్ 241నాటౌట్, 2003లో అడిలైడ్‌లో రాహుల్ ద్రవిడ్ 233 పరుగులు, 1992లో సిడ్నీలో రవిశాస్త్రి 206, 2016లో మెల్‌బోర్న్‌లో అజహర్ అలీ (పాకిస్తాన్) 205 నాటౌట్, 2003లో మెల్‌బోర్న్‌లో వీరేంద్ర సెహ్వాగ్ 195, 2019లో సిడ్నీలో చటేశ్వర్ పుజారా 193

ఆసియా వెలుపల సెంచరీ చేసిన భారత వికెట్ కీపర్లు1959లో వెస్టిండీస్‌పై వి మంజ్రేకర్ 118, 2002లో విండీస్‌పై ఎ రాట్రా 115 నాటౌట్, 2016లో విండీస్‌పై వృద్ధిమాన్ సాహ 104, 2018లో ఇంగ్లండ్‌పై పంత్ 114, 2019లో ఆస్ట్రేలియాలో రిషభ్ పంత్ 153

Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and Printed at Andhra Prabha Publications Ltd., Part no 75, Opp: Time Hospital, Ashok Nagar, Vijayawada - 520010.
Editor: Mootha Goutam, Responsible for News selection under PRB ACT. RNI Regd No. 3464/59.

హరిత చందనం!



ఆమె బుర్రనిండా బుద్ధులే...... అందులో బోలెడంత సృజనాత్మకత.... సమాజానికి ఏదో చేయాలనే తపన. ప్రకృతిని మనం ప్రేమిస్తే....అది మనల్ని చల్లగా బతకమని దీవిస్తుందని విశ్వసించి... ..పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. ..తోటి అధికారులకంటే విభిన్నంగా ఆలోచిస్తూ... దేశంలోనే ప్రతిభావంతులైన 10 మంది ఐఏఎస్ అధికారులలో ఒకరిగా గుర్తింపుపొందారు. ఆమె వృత్తిని, ప్రవృత్తిని మేళవించి...వ్యర్థం అనే పదానికి అర్థం మార్చేశారు. నిజం చెప్పాలంటే ఆమె పేరే కాదు... మనసూ హరిచందనమే!..... మనవతా పరిమళాలు వెదజల్లుతుంది.. ప్రజా సంక్షేమం కాంక్షిస్తుంది.. హరిత హితం కోరుకుంటుంది. ఆమె.. సమాజంలో మార్పు రావాలంటే..ముందు మన పరిసరాలు మారాలి... ఆ మార్పు మనతోనే మొదలవ్వాలి అంటారు....పదిమందికి మేలు చేసినప్పుడు లభించే సంతృప్తి....కోట్లు వెచ్చించినా దొరకదంటారామె. అందుకే కోట్లు ఆర్జించి పెట్టే ఉద్యోగాన్ని వదిలి సివిల్ సర్వీస్‌లోకి వచ్చానంటూ చిరునవ్వు చిందిస్తూ సెలవిస్తారు. ఆమె ఎవరో కాదు... జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ (వెస్ట్‌జోన్) దాసరి హరిచందన. ఓవైపు ఐఏఎస్ అధికారిణిగా..మరో వైపు సాధారణ గృహిణిగా.. ఇంకోవైపు బిడ్డల్ని ప్రేమించే అమ్మగా.... త్రిపాత్రాభినయం చేస్తున్న... హరిచందన సక్సెస్ వెనుక కారణాలేంటి? ఇటు జీవితంలో ..అటు ఉద్యోగంలో ఎదుర్కొన్న సవాళ్లేంటి? పూర్తి వివరాలు ఆమె మాటల్లోనే...!

వ్యర్థాలకు అర్థం మార్చిన ఐఏఎస్ అధికారిణి | థీమ్ పార్కుల ఏర్పాటు | 150 చెరువుల పునరుద్ధరణ

నేను హైదరాబాదీనే.. కానీ పుట్టింది ఖమ్మం జిల్లా అమ్మమ్మవాళ్ల ఊరిలో ..నాన్న దాసరి శ్రీనివాసులు విశ్రాంత ఐఏఎస్ అధికారి. నాన్న ఉద్యోగ రీత్యా ....నా చదువు మాత్రం కరీంనగర్,మెదక్, ఆదిలాబాద్, పాడేరు, కాకినాడ, ప్రకాశం, హైదరాబాద్ ఇలా 14ప్రాంతాల్లో సాగింది. ఆదిలాబాద్‌లో మాత్రం నాలుగున్నర సంవత్సరాలు ట్రైబల్ స్కూల్‌లో చదువుకున్నాను. 10తరగతి ప్రకాశం జిల్లాలో పూర్తిచేశాను. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో బీఏ ఎకనామిక్స్ చదివాను. వివిధ ప్రాంతాలలో చదవడంవల్లో..ఏమో కాని నాకు అందరితో కలిసిపోవడం అలవాటు. అంతేకాదు నేను చదువులో చాలా చురుకు. సైన్స్ గ్రూపో, మ్యాథ్స్ గ్రూపో కాకుండా ఎకనామిక్స్ చదవడంవల్ల అంతా చులకనగా చూసేవారు. పెళ్లినాటికి ఏదో డిగ్రీ చదవాలి కాబట్టి చదువుతుందని అవహేళనతో గుసగుసలాడుకునేవారు బంధువులు. కాని నేను డిగ్రీలో గోల్డ్ మెడల్ సాధించా. ఆ తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో పీజీలో సీటురావడం ..స్కాలర్‌షిప్‌తో చదువుకునే ఛాన్స్ దక్కడంతో అవహేళన చేసిన నోర్లు మూతపడ్డాయి. అందుకే నేను నేర్చుకుంది ఒక్కటే..ఎవరో గుర్తిస్తారని ఏదీ చేయవద్దు. సాధించగలను అనే ఆత్మవిశ్వాసంతో ముందుకుపోతే చాలు గుర్తింపు అదేవస్తుంది. ఏ మంచి పని మొదలు పెట్టినా ఆదిలో అవమానాలు, అవహేళనలు తప్పవు. నేను ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రక్రియ మొదలు పెట్టించినప్పుడు..ఇది సాధ్యం కాదంటూ పెదవి విరిచినవారున్నారు. కాని అదే నేడు నాకు మంచి పేరును తెచ్చిపెట్టింది.



జీవితం అంటే ఇతేనా?

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కాలేజీలో చేరి ఎన్విరాన్‌మెంటల్ అర్థశాస్త్రంలో పీజీ పూర్తిచేశాను. కార్బన్ క్రెడిట్స్‌పై పరిశోధన చేశాను. ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో నడిచే ఓ ఉన్నత సంస్థలో ఉద్యోగం వచ్చింది. కోటి రూపాయల జీతం. ఏసీ గదుల్లో,ఏసీ కార్లలో బతుకు బండి హైస్పీడ్‌లో సాగిపోతోంది. కానీ ఏదో వెలితి. జీవితం అంటే ఇంతేనా? అనే ప్రశ్న బుర్రను తొలిచేది. జీవితం యాంత్రికంగా మారింది. దీంతో ఇంకేదో చేయాలనే తపన మొదలైంది. చదువులు ఉద్యోగాల కోసం విదేశాల్లో ఉంటున్నాం. కాని ఇది అసలైన జీవితం కాదనిపించింది. ఐఏఎస్ అధికారిగా నాన్న ప్రజలకు చేరువై చేస్తున్న సేవలు..నేను ఐఏఎస్ కావాలనే కోరిక చిన్ననాటి నుంచే ఉండేది. ఆ కోరిక మళ్లీ చిగురించింది. అంతే ఉద్యోగానికి రాజీనామా చేసి స్వదేశం చేరుకున్నాను. సివిల్స్ రాసాను. మొదటిసారే ఐఆర్ఎస్ వచ్చింది. నాన్న స్ఫూర్తితో సివిల్స్ బాట పట్టినదాన్ని. రాజీ పడలేదు.2009లో రెండోసారి ఐఏఎస్ సాధించాను. శిక్షణ పూర్తిచేసిన తర్వాత 2010లో సమైక్యాంధ్రప్రదేశ్‌లో వైజాగ్ అసిస్టెంట్ కలెక్టర్‌గా విధుల్లో చేరాను. ఆ తర్వాత విజయవాడ సబ్‌కలెక్టర్‌గా పనిచేశాను. జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్నాను.



ఏదో చేయాలన్న తపనతో..

రోజుకు 25,940 టన్నుల ప్లాసిక్ వ్యర్థాలను పోగేస్తున్నామని గతేడాది సెంట్రల్ బోర్డు ఇచ్చిన నివేదిక నన్ను ఆవేదనకు గురిచేసింది. సమాజానికి ఏదో చేయాలన్న నా తపనకు మార్గనిర్దేశం చేసింది. దీంతో వ్యర్థాలను పుడమి తల్లి గుండెలపై మేటవేస్తూ.. పుట్టెడు దుఃఖం మిగిలిస్తున్నాం ..దానికి ఫుల్ స్టాప్ పెట్టాలని నిర్ణయించుకున్నాను. అందుకే ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయించడం, పార్కుల్లో పచ్చదనం కాపాడడం, చెరువులు, జలాశయాల పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టాము. అవి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. గచ్చిబౌలి పరిధిలోని గోపనపల్లి జర్నలిస్టు కాలనీలో పంచతంత్ర పార్కును అభివృద్ధి చేశాము.అందులో అమర్చిన కుర్చీలు,విగ్రహాలు, అలంకరణ వస్తువులన్నీ... వ్యర్థాలతో,రీసైకిల్డ్ ప్లాస్టిక్‌తో తయారు చేసినవే. రకరకాల కథలను వివరించే విధంగా బొమ్మలను పచ్చిక బయళ్లలో ఏర్పాటు చేశాము. నిరుపయోగంగా ఉన్న ఎకరా స్థలంలో డాగ్ పార్క్ ఏర్పాటు చేశాము. ఇది దేశంలోనే మొదటిది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని 3.5 ఎకరాల డంపింగ్ యార్డును ప్లేపార్క్‌గా తీర్చిదిద్దాము. అందులో బీచ్‌వాలీబాల్, పికెట్‌బాల్ తదితర ఆటలకు స్థానం కల్పించాం. వెదురు కర్రలు, ప్లాస్టిక్ పేపర్లతో తయారైన రేకులతో క్రీడాకారులకు విశ్రాంతి గదులు నిర్మించాము. ప్లేపార్క్‌లో కాలిబాటలు కూడా ప్లాస్టిక్‌తో నిర్మించాము.కబ్జాలు కోరల్లో చిక్కినవి, నిర్లక్ష్యానికి గురైనవి దాదాపు 10 పార్కులను పునరుద్ధరించాము. హరితహారంలో భాగంగా 2లక్షలకు పైగా మొక్కలు నాటించాము. వెస్ట్ జోన్ కార్యాలయాన్ని హరితమయంగా తీర్చిదిద్ది,ఐఎస్ఓ గుర్తింపు పొందాము. ఇక చెరువుల సంరక్షణ విషయానికి వస్తే.. దుర్గం చెరువు సుందరీకరణ గురించి చెప్పుకోవాలి. అందులో పిల్లల పార్కును ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాము. పార్క్‌లో నేలను కురిసిన ప్రతి వర్షపు నీటి చుక్కా భూమిలోకి ఇంకే విధంగా ఫోరస్ కాంక్రీట్‌తో నిర్మించాము. నిరుపయోగంగా ఉన్న కొండరాళ్లను రాక్‌హిల్ క్లైంబింగ్ స్పాట్‌గా తీర్చిదిద్దాము. దుర్గం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు లేజర్‌షో లాంటి వినోద కార్యక్రమాలు ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తున్నాము. మరో వైపు మురుగు నీరు, గుర్రపుడెక్క ఆకుతో నిండిన, ఆక్రమణలకు గురైన దాదాపు 150 చెరువులను పునరుద్ధరించాము. జలాశయాల చుట్టూ సైక్లింగ్ ట్రాక్‌లు, ఉద్యానవనాలు నిర్మించి, అవి కాలుష్యం బారినపడకుండా చర్యలు తీసుకున్నాము. ఈ పనులన్నీ కార్పోరేట్ సంస్థలు ఇచ్చే సీఎస్ఆర్ నిధులతోనే చేస్తున్నాము. రెండు సంవత్సరాల కాలంలో ఇప్పటి వరకు 100కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులు వసూలు చేశాము.

సవాళ్లకు వెనుదీయను

చెప్పానుగా చిన్నప్పటి నుంచి నాన్నతో పాటు ప్రాంతాలు మారడం వల్ల సర్దుకుపోవడంతో పాటు సవాళ్లను ఎదుర్కొనే మనస్తత్వం అలవడింది.అధికారిణిగా ఎంతటి సవాల్‌నైనా స్వీకరిస్తా. నేను విజయవాడ సబ్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అమ్మాయి,అబ్బాయి ప్రేమించి మతాంతర వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత అమ్మాయి పుట్టింటికి వచ్చింది. దాంతో అబ్బాయి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అబ్బాయి బంధువులు..వారు విడిపోవడానికి కారణం పోలీసులే అన్న ఆగ్రహంతో స్టేషన్‌పై దాడిచేసి, ధ్వంసం చేశారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ కాల్పులు జరపడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితి చేయిదాటింది. లా అండ్ ఆర్డర్ సమస్యగా మారింది. దీంతో నేను స్పాట్‌కు వెళ్లాను. ప్రజలు రాళ్లు రువ్వుతున్నారు. కాల్చిన ఇన్‌స్పెక్టర్ పారిపోయాడు. చేసేది లేక అక్కడే మహిళల మధ్య ఉండి. సమస్యను పరిష్కరించాను. నేను ఏమాత్రం వెనకడుగువేసినా,సహనంకోల్పోయినా ఆ సంఘటన మతఘర్షణకు దారితీసేది. వైజాగ్‌లో పనిచేసినప్పుడు నక్సల్స్ సమస్య తీవ్రంగా ఉన్న పాడేరుకు వెళ్లాను. అది తెలిసిన జిల్లా ఎస్పీ వచ్చి నన్ను అక్కడి నుంచి బలవంతంగా తీసుకెళ్లారు. లేదంటే పరిస్థితి మరోలా ఉండేది.

అందరి సహకారంతో..

జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలో నిత్యం సేకరించే తడి,పొడి చెత్తనుంచి ప్లాస్టిక్ వేరుచేసి, రీసైక్లింగ్ చేసి..టైల్స్ తయారుచేయిస్తున్నాము. ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేసి,టైల్స్‌గా వినియోగించుకుంటున్న మొదటి రాష్ట్రం మనదే. అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్‌ను తిరిగి ఎలా వాడుకోవచ్చో ప్రజలకు చూపించాలన్నదే మాలక్ష్యం.మరోవైపు ఆహార పదార్థాల వ్యర్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే యూనిట్‌ను చందానగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నాము. అదే డివిజన్‌లో పాత వాహనాలను అందంగా అలంకరించి,కొత్తతరహా ట్రాన్స్ పోర్ట్ పార్క్ నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. నా ఆలోచనలు ఆచరణలోకి రావడానికి ఉన్నత అధికారులు, ఉద్యోగుల సహకారం,ప్రోత్సాహం ఎంతగానోఉంది.. అందరి సహకారంతో నేను చేస్తున్న ప్రయత్నానికి గాను దేశవ్యాప్తంగా 2018కి గాను బెటర్ ఇండియా మ్యాగజైన్ నిర్వహించిన సర్వేలో ...ప్రతిభావంతులైన 10మంది ఐఏఎస్ అధికారుల జాబితాలో స్థానం లభించడం ఎంతో ఆనందంగా ఉంది. అదే సమయంలో నాబాధ్యత పెరిగిందని భావిస్తున్నా!





చెప్పడం కాదు..


చెప్పడం కాదు ఆచరించి చూపించాలనేది నా సిద్ధాంతం. అందులో నేను అధికారికంటే ముందు గృహిణిని. ఇళ్లళ్లలో తడిచెత్త, పొడిచెత్త వేరుచేయమని ప్రజలకు చెప్పే అధికారులం మన ఇండ్లలో కూడా ఆచరించినప్పుడే దానికి విలువ.అందుకే నేను మా ఇంట్లో చెత్తవేరుచేసి, ఎరువుగా మార్చుకుంటా. పెరట్లో మొక్కలకు వాడుతాను. చెప్పాగా నేను ఓ బిడ్డకు తల్లినని. మావారు జీఎస్టీలో జేసీ గా పనిచేస్తారు. సివిల్స్ సర్వీస్. అయినా మా పాపకు తల్లిప్రేమను పూర్తిగా పంచుతున్నాను.అమ్మగా అది నా ధర్మం కూడా. డ్యూటీ నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత టైం అంతా పాపకే. టీవీ చూడను. ఫోన్ వాడను. పాపతోనే గడిపేస్తా. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. దంపతులు ఇద్దరు ఉద్యోగులైతే పిల్లలు షార్ప్ గా ఉంటారు. అమ్మానాన్నలు లేనప్పుడు పిల్లలు స్వంతంగా నిర్ణయాలు తీసుకుంటారు.మైండ్ షార్ప్ అవుతుంది. కాకపోతే ఇంటికి చేరిన తర్వాతపూర్తిసమయం వారికే కేటాయించాలి. అలాకాకుండా సంపాదన మోజులో పడి ఇంటికి వచ్చిన తర్వాత అదే గొడవలో ఉంటే మాత్రం పిల్లల భవిష్యత్తుకు తీరని అన్యాయం జరుగుతుంది.

- చొల్లేటి వేంకటేశ్వరా చారి

అందమైన బంధం కోసం!

☞ ప్రతి బంధానికి ఓ భాష ఉంటుందంటారు. బంధానికి భాషేంటి అనుకుంటున్నారా? నిజమే బంధం ఏర్పడిన తర్వాత వారిరువురు ఓ అవగాహనతో సాగిపోతుంటారు. అలా మానసికంగా ఒకరిని ఒకరు అర్థం చేసుకునే తీరే భాష. చీటింగ్ చేయడం,తిట్టడం లాంటివి మినహాయిస్తే..బంధంలో ఇది తప్పు ఇది ఒప్పు అని చెప్పడం మాత్రం సులభం కాదు. కొన్ని సార్లు మంచి అనుకున్నది ఇంకొన్ని సందర్భాల్లో చెడుగా పరిణమించవచ్చు. నిత్యం చేసే చిన్నచిన్న విషయాలే....బాధాకరంగా మారి బంధాన్ని బలహీనపరిచేవిగా మారుతుంటాయి. ఉదాహరణకు...మీరు సినిమాకు వెళ్లిన ప్రతిసారి భాగస్వామితో కలిసి వెళ్లడం, కలిసే ప్రయాణాలు చేయడం, ప్రతి రోజు కలిసి అల్పాహారం భుజిస్తున్నారు అనుకోండి. అలా చేయడం అనేది గొప్ప విషయమే. కాని అది రాను రాను విసుగు పుట్టిస్తుంది. బంధాన్ని నిస్సారంగా మారుస్తుంది. అందుకే అప్పుడప్పుడు,కలిసి వెళ్లేందుకు వీలుకానప్పుడు.. విడివిడిగానే టిఫిన్ చేసిరండి. ఏదైనా ఫంక్షన్‌కు ఇద్దరు వెళ్లడం కుదరకపోతే ఒక్కరే వెళ్లండి. ఒక్కరే వెళ్లి సినిమా చూసిరండి. వచ్చిన తర్వాత మీ అనుభూతులను పంచుకోండి. ప్రతిదీ ఇద్దరు కలిసి చేయడం మంచిదే అయినా .. జీవితం మెకానికల్‌గా మారుతుంది. బంధాన్ని నిస్తేజంగా మారుస్తుంది.

అందమైన బంధం..ఆరోగ్యకరంగా హాయిగా ముందుకు సాగాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. లేదంటే బంధానికి ముప్పు తప్పదు. కొన్ని విషయాలు మనకు చాలా చిన్నవిగా..పట్టించుకోవాల్సినవి కానివిగా కనిపిస్తాయి. ఆశ్చర్యం అనిపించినా చిన్నచిన్న విషయాలే బంధాలను బీటలు వారుస్తాయి. అందుకే దాంపత్య బంధం హాయిగా నిండు నూరేళ్లు వర్థిల్లాలంటే మనం తేలికగా తీసుకునే కొన్ని పనులు ఎట్టిపరిస్థితిలోనూ చేయకూడదు. తెలిసో తెలియకో మనం చేసే చిన్న పనులే బంధాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. అందుకే చేయకూడని పనులేంటో ఇప్పుడు తెలుసుకుందాం!



☞ సాఫీగా సాగుతున్న దాంపత్యంలో ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు గతంతో పోల్చుకోవద్దు. మీ భాగస్వామి లేదా మీ స్వంత, లేదా మీ దాంపత్య బంధానికి సంబంధించిన గతంతో సరిపోల్చుకోవడం వల్ల చిక్కులు తలెత్తే ప్రమాదం ఉంది. అంటే గతంలో అలా జరిగింది..ఇప్పుడెందుకు ఇలా.. అప్పుడు అలా ఉన్నావు,.ఇప్పుడెందుకిలా? అంటూ పోల్చుకుంటూ పోతే దంపతుల మధ్య ...అపోహలు,అనర్థాలు తలెత్తుతాయి. అది చర్చకు దారితీస్తుంది. సామరస్య పరిష్కారం లభించకపోతే....కలతలు పొడసూపుతాయి. దానివల్ల దాంపత్యంలో ప్రతికూల పరిస్థితులు తలెత్తవచ్చు. అందుకే ఎప్పుడూ సరిపోల్చుకునే దిశలో మీ ఆలోచనలను వెళ్లనీయవద్దు. అలాంటి పరిస్థితి వస్తే..మీ ఆలోచనలను నియంత్రించుకోండి. లేదంటే మీ ఆలోచనలు చెడు దారి పట్టవచ్చు. ఆలోచనలు కంట్రోల్ తప్పితే.. మీ జీవితంలో లేదా మీ దాంపత్యంలో జరిగిన మంచి సంఘటనలవైపు మనసును మళ్లించండి. గతంలో మీరు ఏదైనా మిస్ అయ్యానని భావిస్తే.,.ప్రస్తుత మీ భాగస్వామి ద్వారా వాటిని పొందే ప్రయత్నం చేయండి. ఆమె/ అతని జీవితంలో సరిపోల్చి.. పొందే ప్రయత్నం చేయడం కూడా సరైంది కాదు.

☞ మనం భాగస్వామి ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకుంటాం. మొదట మనం కలిసినప్పుడు ఎంతో ప్రేమగా మాట్లాడుతాం.. చింతలు,చీకాకులు పక్కన పెట్టి మసలుకుంటాం. దంపతులు అయిన తర్వాత మాత్రం.. వాళ్లు మనవాళ్లు..ఇక ఎక్కడికి పోరు అనే ధోరణి మనలో ఏర్పడుతుంది. ఆవిడ లేదా అతను మన ఆస్తి కాబట్టి అజమాయిషీ చెలాయించడం హక్కుగా భావిస్తాము. కాని అది వందశాతం తప్పు..అలా చేయకూడదు. ..మనం మన భాగస్వామి తొలిసారి కలిసినప్పుడు ఎలా మసలుకున్నామో జీవితాంతం అలాగే భాగస్వామిపట్ల ప్రవర్తించాలి. లేదంటే బంధం బీటలు వారుతుంది.


✻ రంగవల్లిక ✻



23 చుక్కలు
11 వచ్చే వరకు
మధ్యచుక్క



సృజన
సిరిసిల్ల



27 చుక్కలు 11 వరుసలు
అటు ఇటు 4 చుక్కలు వదిలి
11 చుక్కలు 4 వరుసలు



సత్య,
పెద్దాపురం

ముగ్గుని ఎ4 సైజున్న మందపాటి పేపరుమీద వేయాలి. ఔట్ లైన్‌ని, చుక్కలను బ్లాక్ స్కెచ్ పెన్నుతో వేసి లోపల రంగులు నింపాలి. ఎన్ని చుక్కలు ఎన్ని వరుసలు అనే వివరాలను స్పష్టంగా రాయాలి.

మీరూ ముగ్గులు పంపొచ్చు

అడ్రసు: లైఫ్ c/o ఆంధ్రప్రభ, 8-2-293/82/ఎ/75, ఫ్లాట్ నెం:75, రోడ్ నెం:9, జూబ్లీహిల్స్, హైదరాబాద్-28

lifepage2012@gmail.com

మీరు వన్యప్రాణి ప్రేమికులా?

మీరు సాహస ప్రేమికులా? సెలవు దినాలలో ఉత్కంఠభరితమైన అనుభూతిని పొందాలంటే ఇష్టపడతారా? వన్యప్రాణులను చూడడం.. రోజంతా ప్రకృతి మధ్యలో వాటితో గడపాలన్న కోరిక మీలో ఉందా? అయితే మీ కోరిక తీర్చే విధంగా దేశంలో ఎన్నో వన్యప్రాణి అభయారణ్యాలు, జాతీయ పార్కులు ఉన్నాయి. సెలవు దినాల్లో అక్కడికి వెళితే వన్యప్రాణుల మధ్య సంచరిస్తూ...ఉద్విగ్న భరితమైన మధురానుభూతిని పొందవచ్చు. అక్కడ సింహాలు, రాయల్ బెంగాల్ టైగర్‌లు, బ్లాక్‌బక్‌లు, ఎర్రని పాండాలు తదితర జంతువులను దగ్గరగా చూసి ఆనందించవచ్చు. వన్యప్రాణుల జీవన శైలిని తెలుసుకోవచ్చు. అందుకు అనువైన, దేశంలో ఉన్న ప్రముఖ నేషనల్ పార్క్‌లపై ఓ లుక్కేద్దాం!

జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్

మీరు బెంగాల్ టైగర్‌ను చూడాలను కుంటున్నారా? అయితే ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్ జిల్లా, రామ్‌నగర్‌లో ఉన్న జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్‌కు టూర్ ప్లాన్ చేసుకోండి. ఈ పార్క్ చాలా పురాతనమైంది. దీనిని 1936లో ఏర్పాటు చేశారు. జంతు సంరక్షకునిగా మారిన వేటగాడు జిమ్ కార్బెట్ ఈ పార్క్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించినందున దీనికి ఆ పేరు వచ్చింది. ఇక్కడ బెంగాల్ టైగర్‌తో పాటు...చిరుతపులులు, హిమాలయన్ నల్ల ఎలుగుబంటి, హాగ్ డీర్ తదితర వన్యప్రాణులను చూసి ఎంజాయ్ చేయవచ్చు.



కజిరంగా నేషనల్ పార్క్

మీరు ఒంటి కొమ్ము ఉన్న ఖడ్గమృగాన్ని చూడాలంటే మాత్రం తప్పకుండా కజిరంగా నేషనల్ పార్క్‌కు వెళ్లాల్సిందే. దేశంలో మరెక్కడా ఇవి కనిపించవు. ఇది అస్సాంలో గౌహతి-జోర్హాత్ జాతీయ రహదారి 37 మీద జోర్హాత్ కు సమీపంలో ఉంది. ఈ పార్క్ సందర్శకులకు పచ్చని ప్రకృతి కనువిందు చేస్తుంది. ఇక్కడ ఖడ్గమృగంతో పాటు ఏనుగుల గుంపులు, ఇతర వన్యప్రాణులతో పాటు రకరకాల అందమైన పక్షులను చూడవచ్చు.

గిర్ ఫారెస్ట్ నేషనల్ పార్క్

అడవికి రారాజు సింహాలను చూసి ఎంజాయ్ చేయాలనుకుంటే తప్పకుండా గిర్ ఫారెస్ట్ నేషనల్ పార్క్ ను సందర్శించాల్సిందే. ఆసియా సింహరాజాలకు ప్రసిద్ధమైన ఈ పార్క్ గుజరాత్‌లోని తలాలా(గిర్) సమీపంలో గిర్ అభయారణ్యంలో ఉంది. ఇందులో సింహాలే కాకుండా చిరుతపులులు, హైనాలు, అడవి పిల్లులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వలసవచ్చిన పక్షులు పర్యాటకులకు కనువిందు చేస్తాయి.


సుందర్‌బన్స్ నేషనల్ పార్క్

సుందర్‌బన్స్ నేషనల్ పార్క్ కూడా బెంగాల్ టైగర్లకు ప్రసిద్ధి. ఇది వెస్ట్ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు సమీపంలో ఉంది. ఇది గంగాడెల్టా ప్రాంతంలోని సుందర్ బన్స్‌లో భాగంగా, బంగ్లాదేశ్‌లోని సుందర్‌బన్స్ రిజర్వు ఫారెస్టు సరిహద్దుల్లో ఉంది. మరోవైపు గంగా డెల్టా ప్రాంతమంతా దట్టమైన మడ అడవులతో పర్యాటకులను అలరిస్తుంది. ఇందులో బెంగాల్ టైగర్‌తో పాటు ముంగిసలు,ఫ్లైయింగ్ ఫాక్స్ (గబ్బిలాలు), ఉప్పునీటి మొసళ్లు, వలస పక్షులు కనువిందుచేస్తాయి. అలాగే సముద్ర జంతువులను కూడా చూడవచ్చు. అయితే సముద్ర జంతువులను చూడాలంటే స్థానికంగా ఉండే బోట్లలో ప్రయాణం తప్పనిసరి. పర్యాటకులకు అదో అందమైన అనుభూతి.

బాంధవ్‌గర్ నేషనల్ పార్క్

ఇది భారతదేశ నడిబొడ్డున ఉన్న పార్క్. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉమారియా జిల్లాలో ఉంది. పులులు అధిక సంఖ్యలో ఉన్న పార్క్.... .బాంధవ్‌గర్ నేషనల్ పార్క్‌లో ముఖ్యంగా తెల్లపులులు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. చిరుత పులులు, మనుబోతులు,దేశీయ నక్కలు, మొరిగే జింకలకు, జీవవైవిధ్యానికి నిలయంగా ఈ పార్క్ ప్రాచుర్యం పొందింది.

గురుప్రసాదం



1944-45 ఆ ప్రాంతంలో ఒకనాడు మధ్యాహ్నం రెండు దాటిన వెనుక నిదానంగా ఆశ్రమానికి వెళ్లాను. భక్తులంతా ఏదో నములుతూ తిరుగుతున్నారు. ఏమది? అని అడిగితే కొబ్బరిచెట్లు కొన్ని గాలికి పడిపోయినవనీ ఆ చెట్లకున్న కాయలు బాగా ముదిరితే కొన్ని పగులకొట్టామనీ, అందులో పెద్దపెద్ద పూవులు వచ్చాయనీ, ఆ పూవులు తెల్లగా వుండి చాలా తియ్యగా ఉంటవనీ, అవి తింటున్నామని చెప్పారు. అల్లాగా? అని భగవాను సన్నిధికి వెళ్లాను. భగవాన్ ఆ పూవులోని కొంత భాగం ఎడమచేతిలో పెట్టుకుని కుడిచేతితో కొంచెం కొంచెం తుంపి ఎత్తి నోట్లో వేసుకుని తింటూ వున్నారు. నన్ను చూస్తూనే ''అదిగో నాగమ్మ వచ్చిందయ్యా, దానికి గూడా ఇవ్వండి''అన్నారు. ''అయ్యో అంతా

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

అయిపోయిందే'' అన్నారు సమీపవర్తులు.

సాధారణంగా ఏదైన మధ్యాహ్న సమయంలో వచ్చే ఈ ఫలహారాలు నేను వచ్చేసరికి అందరికీ పంచటం అయిపోతే భగవాన్ తమ చేతిలోనిది ఇస్తామని అనేవారు. వారు తీసు కొనేదే చాలా తక్కువ. ఆ కొంచెం వారి కడుపులో పడకుండా అడ్డుపడటమెందుకని పాకశాలకు వెళ్లి తెచ్చుకుంటానని చెప్పి లోపలకు వెళ్లి తినేదాన్ని. ఈసారిన్నీ అలాగే చేద్దామని పాకశాలవైపు చూచాను. నా చూపటు తిరిగిందో లేదో భగ వాన్ అందుకొని, ''సరి సరి. ఇది అక్కడ ఉండదు. ఇక్కడే అంతా అయిపోయింది. ఇల్లారా, కొబ్బరిలాగా ఎంతో తియ్యగా వుంటుంది'' అని పిలిచారు. భగవదాజ్ఞ మీరలేక దగ్గరకు వెళ్లాను. తాము తినగా మిగిలినదంతా నా దోసిట్లో పెట్టారు. ''అయ్యో అంతా ఎందుకు'' అన్నాను నేను. ''ఉండనీ, ఉండనీ. నేను చాలా తిన్నాను. నీవంతే మిగి లింది'' అన్నారు భగవాన్. మహా ప్రసాదంగా గ్రహించి, అమృతతుల్యంగా ఆర గించాను. ఆవిధంగా శ్రీవారిచేత ప్రసాదం అయాచితంగా లభించినందుకు ఎంత ఆనందం గలిగిందో చెప్పేందుకు వశంగాదు. - **''గురోరుచ్ఛిష్ట భోజనం''** అన్నదానికి యిదే సరిగానీ, ఎంగి లాకులో తినటం కాదని భగవాన్ ఈవి ధంగా చూపి బోధించారని నేనూహించాను.

కొండమీద వుండగానూ ఇప్పటి ఆశ్రమం ఏర్పడ్డ కొత్తలోనూ భగవాన్ వంటలో పాల్గొనేవారు గనుక ఆనాటి వారందరికీ వారి చేతిప్రసాదం లభించిందేమోగాని నేను వచ్చిన వెనుక అదేమీ లేదు. అందువల్ల ఆనాడా కొబ్బరిపూవు ప్రసాదం అందులో వారు తింటూ తింటూ ఇచ్చినది లభించటం నా పూర్వపుణ్య విశేషమేనని అంతా వింతగా అన్నారు.

- సూరి నాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu website http://www.sriramanamaharshi.org/tel/

పిపీలికా భక్తే అత్యుత్తమమా?



భక్తి అనే పదం అందరికీ తెలిసిందే. దేవుని ఆరాధనలో భక్తే ముఖ్యం అంటారు. భగవంతుడు వెన్నలాంటివాడు. సుతిమెత్తగా ఉంటాడు. భక్తి అనే చిన్న వేడి జోడిస్తే కరిగిపోయి అనుగ్రహం అనే నెయ్యిని ప్రసాదిస్తాడు. మనం చూపే చిన్న పాటి భక్తికి భగవంతుడు లొంగిపోతాడు. అనంతమైన అనుగ్రహాన్ని నిండుగా, దండిగా, మెండుగా భక్తుని మీద కురిపిస్తాడు. అంతటి అనంత కరుణాంతరంగం భగవంతునిది.

పరోక్షంగా భక్తి కున్న శక్తిని చెప్పకనే చెబుతుందిది. భక్తి, కర్మ, రాజ, జ్ఞానయోగాల గురించి మనం వింటున్నాం. నవ విధ భక్తి తొమ్మిది విధాలైన భక్తుల గురించి చెబుతుంది. వారివారి విధానాలు వేరుగా ఉన్న అందరి అభిమతం భగవంతుని చేరుకోవడమే! అలాగే భక్తి మార్గాలు, అందులో నుంచే న్యాయాలు. ఇలా ఎన్నో ఎన్నెన్నో. అయితే అంతగా ప్రచారంలో లేని మూడు భక్తి విధానాలు కూడా ఉన్నాయి. అవి విహంగ భక్తి, మర్కట భక్తి, పిపీలికా భక్తి. వాటి కథా కమామిషు తెలుసుకుందాం.

'రమ'ణీయం

విహంగ భక్తి

విహంగం అంటే పక్షి. పక్షి ఎక్కడెక్కడో ఆకాశం ఎత్తుల్లో ఎగురుతూంటుంది. గగనంలో గిరికీలు కొడుతుంది. ఆ క్రమంలో కింద ఎక్కడో పళ్లతో నిండిన తోట కనిపిస్తుంది. పళ్లు తినాలనిపిస్తుంది. అదే వేగంతో పండ్ల చెట్టు కొమ్మ మీద వాలుతుంది. ఆ వేగానికి కొమ్మ ఊగిపోయి ఆరముగ్గిపోయి రాలడానికి సిద్ధంగా ఉన్న పళ్లు రాలిపోతాయి. దానితో మరొక కొమ్మ మీద వాలుతుంది. ఆ వేగానికి ఆ కొమ్మకున్న పళ్లూ రాలిపోతాయి. ఇలా అన్ని కొమ్మలకున్న ఆరముగ్గిన పళ్లు రాలిపోతాయి. దానితో మిగిలిన పండ్లలో ఏవి పండాయో తెలుసుకునేందుకు వాటిని ముక్కుతో కొట్టి, వాసన చూసి తెలుసుకోవాలనుకుంటుంది. వాటిని నిర్ధారించుకునే లోపల కాపలాదారు రానేవస్తాడు. తరిమేస్తాడు. చివరకు ఏమయింది. కొమ్మల మీద అటూ ఇటూ తిరిగింది. అక్కడక్కడా పొడిచి కొంత దక్కించుకుంది తప్ప పూర్తి ఫలం దక్కదు. ఈ భక్తితో వచ్చే భగవదనుగ్రహమూ అంతే. ఇక్కడ మనం గమనించాల్సిన అంశం ఒకటుంది. పరిపూర్ణంగా అనుగ్రహం దక్కించుకోవాలంటే మన సాధన స్థిరంగా, నిశ్చలంగా, నిదానంగా సాగించాలి. ఆదరా బాదరా వేగంతో కాక నెమ్మదిగా, జాగరూకతతో కూడిన విధానంతో ముందుకు సాగాలి. ఇది ఆ విషయాన్ని తెలియజేస్తుంది.

మర్కటభక్తి

మర్కటం అంటే కోతి. కోతి చంచలమైనది. నిలకడగా ఉండదు. కింద పడుతుంది, దూకుతుంది. గెంతులు వేస్తుంది. కోతి చేష్టలు అంటారుగా! చిలిపి చేష్టలు చేస్తుంది. తనకు కావాల్సిన పండును సూటిగా అందుకోకుండా పండ్లున్న కొమ్మలను విరిచేస్తుంది. అంతలోనే ఆ పండ్లను విసిరేస్తుంటుంది. కొన్నిటిని కొరికి పడేస్తుంది. ఇది అంతా చూసి కాపలాదారు వస్తాడు. కర్ర విసురుతాడు. కోతికి దెబ్బ తగులుతుంది, ఒక్క పండూ దానికి దక్కదు. దీని ద్వారా గ్రహించవలసిందికూడా స్థిరత్వం గురించే. కొందరు దైవానుగ్రహం కోసం ఆ గుళ్లూ, ఈ గుళ్లూ అంటూ తిరిగి కొన్నాళ్ళ తర్వాత అవి మానేసి వ్రతాలు, అర్చనలు మొదలెడతారు. ఇలా ఏ ఒక్క స్వరూపం పైనా, విధానంపైనా దృష్టినిలపకుండా చపల చిత్తంతో అందరు దేవుళ్ళను ఎవరేది చెబితే అది చేస్తుంటే నిశ్చలంగా, స్థిరంగా ఏ రూపాన్ని పట్టుకోలేరు. దీని వల్ల కూడా ఫలితం ఉండదు.

పిపీలికా భక్తి

పిపీలికం అంటే చీమ. చీమ మెల్లగా చెట్టు మొదటన బయలుదేరి కొమ్మమీద నుంచి, రెమ్మ మీద నుంచి తిన్నగా తనకి కావలసిన పండు వద్దకు వెళుతుంది. ఏమాత్రం చడిచప్పుడు చేయకుండా పండుకి చిన్న రంధ్రం చేస్తుంది. తను ఆ పండు రసం బిందు పరిమాణంలో ఆస్వాదించి మళ్లీ వెనక్కి వచ్చి తన వాళ్ళందరికీ చెబుతుంది. వాళ్లు కూడా ఆ రసాన్ని ఆస్వాదించాలని. విషయం తెలుసుకున్న చీమలు బారులు కడతాయి. ఇక్కడ మనం చూడవలసింది చీమ వ్యవహరించిన తీరు. చీమ తొందరపడలేదు, చిందరవందర చేయలేదు, ఊగిపోలేదు. ఊపెయ్యను లేదు, కాయల్ని, పండ్లని నేలపాలు చేయలేదు. తాను ఒక్కతే కాకుండా తన వాళ్ళందరికీ ఈ రసం దక్కేలా చేసింది. అంటే నిదానంగా శోధన చేసి సాధనలతో మెల్లగా తనకు కావలసిన అమృతాన్ని పొందింది చీమ. అందుకే పిపీలికా భక్తి విధానం అత్యుత్తమమైనది. మనం కూడా హంగూ ఆర్భాటాలు లేకుండా మెల్లగా భగవంతునిపై దృష్టిపెట్టి భక్తితో ఆరాధిస్తే భగవదనుగ్రహాన్ని పొందవచ్చు. దానిని నలుగురికీ పంచవచ్చు.



- రమాప్రసాద్ ఆదిభట్ల
9348006669

చింతన

తిరుప్పావై

పాశురం 21

ఏత్తకలఙ్గళ్ ఎదిర్ పొఙ్గి మీదళిప్ప
మాత్తాదే పాల్ శొరియుమ్ వళ్లల్ పెరుమ్ పశుక్కళ్
ఆత్తప్పడైత్తాన్ మగనే! అఱి వుఱాయ్
ఊత్తముడైయాయ్! పెరియాయ్! ఉలగినిల్
తోత్తమాయ్ నిన్ఱశుడరే! తుయిలెళాయ్;
మాత్తారునక్కు వలితులైన్దు ఉన్ వాశఱ్కణ్
ఆత్తాదు వన్దు ఉన్నడి పణియు మాపోలే
పోత్తియామ్ వన్దోమ్ పుగళ్ న్దు ఏలోరెమ్బావాయ్

తాత్పర్యం




అభిముఖురాలై వచ్చి గోష్ఠిలో చేరిన శ్రీనీళాదేవితో కలసి అంతా శ్రీకృష్ణుని లేపుట, ఎత్తిపెట్టిన కుండలు పెట్టుటయే తడవుగ పైపైకి పొంగి పొరలి పోతున్ననూ ఆపుట అనేది లేక ఏకధారగపాలను కురిపించు ఔదార్యం గల గొప్ప పశువుల సమూహములనేకములు గల నందుని ముద్దు బిడ్డడైన శ్రీకృష్ణా తెలివి తెచ్చుకోవయ్యా! దృఢమైన వేద ప్రతిపాద్యుడా! ఇంత మాత్రమే అని చెప్ప వీలుకాని అపరిచ్ఛేద్యుడవే అయినా మా కొరకై లోకంలో ఒక రూపాన్ని ధరించి కన్పట్టుచూ నిలిచిన తేజో విశిష్టుడా! నిదుర లెమ్మా! శత్రువులు నీ బలము ముందు నిర్వీర్యులై నీ వాకిటను విడువలేక వచ్చి నీ పాదసేవకుద్యమించినట్లే మేమున్నూ నీ గుణముల ముందు ఓడిపోయి స్త్రీత్వాహంకారము వదలి నిను కీర్తింప, మంగళమాలా పింపవచ్చి పడియుంటిమయ్యా! లేచి రమ్మా!.



- జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సౌజన్యంతో

అహంకారం వీడితేనే ఉన్నతికి ప్రకాశం



జ్ఞేయః స నిత్య సన్న్యాసీ
యోనద్వేష్టి న కాంక్షతి
నిర్ద్వంద్వోహి మహాబాహో
సుఖం బంధాత్ ప్రముచ్యతే

(అర్జునా! ఎవరినీ ద్వేషించనివాడు, దేనినీ ఆశించనివాడు, నిత్య సన్న్యాసి అయినవాడు ద్వంద్వాలను అధిగమించి అనాయాసంగా బంధవిముక్తుడవుతాడు)

ఇది భగవద్గీతలోని శ్లోకం. తనకెంత ప్రాప్తమవుతుందో దానితోనే సంతృప్తి చెందాలి గాని వేటిని ఆశించరాదు. తనకనవసరమైనవి కేవలం తన గొప్పతనం చాటుకోవడానికి అసలు ఆశించరాదనేది దాని అర్థం. నడమంత్రాన వచ్చిన అధికారాలను, ఆడంబరాలను చూసుకుని చాలా మంది మిడిసిపడుతుంటారు. కాని వారంతా తర్వాత భంగపడక తప్పదు. వెల్లుల్లి రసం ఉంచిన గిన్నెను ఎన్నిసార్లు కడిగినా ఆ వాసన పోదు. అజ్ఞానంతో నిండిన మనస్సు నుంచి అహంకారం తొలగడం కూడా అంతే కష్టం. ప్రతి వ్యక్తి, తనలోని అహంకారాన్ని తొలగించుకోవాలి. ముఖ్యంగా దుష్ట అహంకారాన్ని త్యాగం చేయాలి. ఈ అహం, జీవాత్మ, పరమాత్మల మధ్య వ్యత్యాసాన్ని కల్పిస్తుంది. 'నేనెవరో తెలియదా? నా శక్తులేమిటో తెలియదా?' ఇలా చాటుకోవడం దుష్ట అహంకారానికి ఉదాహరణ. ఎంతటి తపశ్శాలి అయినా అహంకారానికి బానిస కారాదు. అటువంటి లక్షణాలు ఉన్న సన్న్యాసి భంగపడక తప్పదు.

ఇలాంటి దుష్ట అహంకారి, గర్విష్ఠి అయిన ఒక ఋషిని భగవంతుడు ఎలా సన్మార్గంలో పెట్టాడో తెలియజేసే కథ ఒకటుంది. చూద్దాం. ఒక దట్టమైన అడవిలో ఋష్యాశ్రమం ఉండేది. అక్కడి ఋషి ముప్పై, నలభై సంవత్సరాలు కఠోర తపస్సు చేశాడు. రెండు అద్భుత శక్తులను సాధించాడు. ఆ అద్భుత శక్తుల్లో ఒకటి ప్రాణం తీసే శక్తి కాగా మరొటి ప్రాణం పోసే శక్తి. ఈ అద్భుత శక్తులతో అతను అహంకారి, గర్విష్ఠి అయ్యాడు. అందరినీ గేలి చేసేవాడు. అతనికి ఉన్న శక్తులకు భయపడి ఎవరూ అతనిని ఎదిరించేవారు కాదు. గర్వంతో అతనిలో ఋషీశ్వరునికి, జ్ఞానికి ఉండాల్సిన లక్షణాలు పోయాయి. జ్ఞానులకు ఉండాల్సిన లక్షణాలను శాస్త్రం పేర్కొంది. తనను తాను పొగుడుకోకూడదు. ఇతరులు తనను పొగడాలనుకోకూడదు. ఇతర ప్రాణులను పీడించకూడదు. డాంబికాచారాలను అనుసరించకూడదు. నిర్వికార చిత్తంతో ఉండాలి. సరళ స్వభావం అలవరచుకోవాలి. ముఖ్యంగా మోక్షం యందు ఏక నిష్ఠ కలిగి ఉండాలి. వీటికి విరుద్ధ లక్షణాలున్నవాడు అజ్ఞాని . ఆ ఋషిలో అజ్ఞాని లక్షణాలే ఉన్నాయి. అతనికి గల శక్తులు పరోపకారానికే కాక పర అపకారానికే ఉపయోగించేవాడు.

సర్వాంతర్యామి అయిన భగవంతుడు ఈ దురహంకారికి బుద్ధి చెప్పాలనుకున్నాడు. సాధువు వేషం ధరించి ఆ ఋషి ఉంటున్న ఆశ్రమానికి వెళ్లాడు. ఆ ప్రాంతం ప్రజలు ఆ ఋషి వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. అయితే తాను అతని శక్తులు, అహంకారం గురించి విన్నానని, చూడడానికి వచ్చానని, తన ప్రాణానికి ముప్పు లేదని ఆ ఋషి వద్దకు వెళ్ళాడు. 'మీ శక్తుల గురించి లోకం కోడై కూస్తోంది అది నిజమా?' అని ప్రశ్నించాడు. దానికి ఋషి సంతోషించి, 'నీవు విన్నది నిజమే ముప్పై సంవత్సరాలు తపస్సు చేసి ఎవరినైనా చంపగల, అలా చనిపోయిన వారిని బ్రతికించగల శక్తిని పొందేను' అన్నాడు. ఆ సమయంలో ఆశ్రమం దగ్గర నుంచి ఒక ఏనుగు వెడుతోంది. సాధు వేషధారి అయిన భగవంతుడు దానిని చంపమని ఋషిని అడిగాడు. అతను అలాగే చేశాడు. వెంటనే సాధువు, 'అనవసరంగా ఏనుగు ప్రాణం తీయించాను. ఆ పాపం నాకు అంటకుండా దానిని బతికించండి అన్నాడు. దానికి ఋషి తన శక్తి చూపాలనే ఉబలాటంతో 'నేనూ అనవసరంగా జీవహింస చేయను, ఆ ఏనుగు నాకు అపకారం చేయలేదు కనుక దానిని బతికిస్తానని నీరు అభిమంత్రించి దానిపై చల్లాడు. అది నిద్ర నుంచి లేచినట్లు లేచి వెళ్లిపోయింది. అప్పుడు సాధువు 'స్వామీ మీ ప్రతిభ విలక్షణమైంది. మీరు మీ అద్భుత శక్తులతో ఏనుగును తృటిలో సంహరించారు. దానికి తిరిగి జీవం పోయడానికి అంతే సమయం పట్టింది' అన్నాడు. ఋషి పొంగిపోయాడు. సాధువు కొనసాగించాడు 'అయితే ముప్పై సంవత్సరాలు కఠోర తపస్సుకు వినియోగించి, మీరు సాధించిన ఆ శక్తుల వల్ల మీకు కాని ఇతరులకు కాని ఏమి లాభం కలిగింది. ఇన్ని సంవత్సరాలు తపస్సు చేసి గారడీ వాని మాదిరి ప్రవర్తించారు. ఇవి కాక సత్కర్మలు చేస్తే అవి పురాకృత పాపాలను నశింపజేస్తాయి. మీ తోటి వారిని ప్రేమించండి, వారి కష్టాలు, కడగండ్లు తీర్చే సాధన చేయండి. అహంకారం వీడండి' అని బోధించి తన దారిన తాను వెళ్లిపోయాడు. సాధువు రూపంలో ఉన్న భగవంతుని మాటలతో ఋషికి కనువిప్పు కలిగింది.

- గుమ్మా ప్రసాదరావు
(భిలాయ్)
09755110398

దిన ఫలాలు

మేష రాశి: కుటుంబ సఖ్యత పెరుగుతుంది. విద్యాప్రయత్నాలు లాభిస్తాయి. అధికారులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆధ్యాత్మిక కార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో శుభపరిణామాలు చోటు చేసుకొంటాయి. ఆదాయంలో మెరుగైన వాతావరణం ప్రారంభమవుతుంది.

వృషభ రాశి: ఆరోగ్య పరీక్షలు మేలును కలిగిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యంలో ఖర్చులు పెరుగుతాయి. రాజకీయ వత్తిడులు పెరుగుతాయి. ఆదాయంలో ఇబ్బందులను నెట్టుకురాగలుగుతారు.

మిథున రాశి: గృహకార్యాలు, కార్య క్రమాలు అనుకూలం. అసహన పరిస్థితులు ఆర్థికంగా కొనసాగుతాయి. ఆరోగ్యం పర్వాలేదు. శ్రమతో కూడిన కార్యాలు, అసంతృప్తి ఉంటాయి. ఆదాయంలో గట్టి ప్రయత్నాలు తప్పనిసరి.

కర్కాటక రాశి: ఆరోగ్య పరీక్షలు ఉపశమనం కలిగి స్తాయి. స్థిరాస్తి విషయాలు అనుకూలం. మానసిక ధైర్యం పెరుగుతుంది. నిర్ణయాలు అమలు పరచగలుగుతారు. రాజకీయ వ్యవహారాల్లో చుక్కెదురు ఉంటుంది. పనులపై ఒత్తిడి అధిగమించగలుగుతారు. ఆదాయంలో అనుకూలత పెరుగుతుంది.

సింహ రాశి: ఆర్థికలావాదేవీలు ఊరట కలిగిస్తాయి. స్థిరాస్తి విక్రయాలు/ వాహన విక్రయాలు లాభిస్తాయి. రుణ ఒత్తి డులు కొనసాగుతాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆందోళన పరిస్థితులను అధిగమించలేకపోతారు. ఆదాయంలో అయోమయ పరిస్థితులున్నా అధిగమించగలుగుతారు.

కన్యా రాశి: సాహస నిర్ణయాలు లాభిస్తాయి. వాహన విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. ప్రభుత్వ జరిమానాలు పెరుగుతాయి. ఆదా యంలో ఆశించిన ఫలితాలు పొందగలుగుతారు.


తులా రాశి: స్థిరాస్తి కొనుగోళ్లు ఉపకరిస్తాయి. ఆరోగ్య పరీక్షలు ఉపకరిస్తాయి. విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. వేగవంతమయిన నిర్ణ యాలు తీసుకోలేకపోతారు. ఆరోగ్యం ప్రతికూలత తగ్గుతుంది. పొరపాట్లను విస్మరించటం ద్వారా సమస్యలు ఎదురవుతాయి. ఆదాయంలో ప్రోత్సాహక పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

వృశ్చిక రాశి: రాజకీయ నిర్ణయాలు అనుకూలం. నూతన ఒప్పందాలు కలసి వస్తాయి. పరీక్షలు ఆరోగ్యపరంగా ఉపకరి స్తాయి. శ్రమ అధికమవుతుంది. ఆరోగ్యంలో జాగ్రత్తలు పాటించాలి. పనులలో ఆలస్యం ఉంటుంది. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: విదేశీ సంభాషణలు/ లావాదేవీలు లాభిస్తాయి. ఒత్తిడులని వేగవంతంగా ఎదుర్కోలేక పోతారు. ఆరోగ్యంలో అనుకూలత పెరుగుతుంది. వృత్తిలో పోటీ పెరుగు తుంది. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: వ్యాపార ఒప్పందాలు ఊరట కలిగిస్తాయి. అవమానకర పరిస్థితుల్ని ఎదుర్కోలేకపోతారు. ఆరోగ్యం ప్రతికూలత ఉంటుంది. మంచి కార్యాలలో కూడా విమర్శలకు గురవుతారు. ఆదాయంలో ఆటంకాలని చవిచూస్తారు.

కుంభరాశి: విదేశీ లావాదేవీలు ఉపకరిస్తాయి. ఆనందకర సంఘటనలు గృహంలో ఏర్పడతాయి. శ్రమ అధికంగా ఉన్నా, విజయాలు సాధ్యపడతాయి. ఆరోగ్యంలో శ్రద్ధ పెరుగుతుంది. స్థిరాస్తి విషయాల్లో శ్రద్ధ తప్పనిసరి. నూతన ప్రణాళికలు వృత్తిలో లాభిస్తాయి. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.



మీనరాశి: విదేశీ ప్రయాణాలు కలసి వస్తాయి. అలసత్వం పెరుగుతుంది.అవకాశాలను సద్వినియోగ పరచుకోగలుగుతారు. ఆరోగ్యం ప్రతికూలత ఉంటుంది. ఉద్యోగ వ్యవహారాల్లో అనుకూల పరిస్థితులు ఉంటా యి. ఆదాయంలో అనుకూల మార్పులు గోచరిస్తాయి.

శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com



తలపొగరు



ఒక అడవిలోని గుహలో చాలా బలిష్టమైన సింహం ఉండేది. తనకంటే బలమైన జంతువు ఈ సృష్టిలో లేదని సింహం తల పొగరుతో జీవించేది. సింహం గుహవైపుకు ఏ ప్రాణి వెళ్లినా దానికి ఆహారం కాక మానదు. ఈ విషయం తెలిసిన ఏ జంతువు సింహం నివసిస్తున్న గుహవైపుకు వెళ్లేవి కావు. దాంతో సింహానికి ఆహారం దొరక్క ఆకలితో అలమటిస్తూ నీరసించ సాగింది. ఈ విషయం తెలిసిన నాలుగు నక్కలు సింహం వద్దకు వెళ్లాయి.

''మృగరాజా! మనం ఒక ఒప్పందం చేసుకుందాము. మేము మాయమాటలు చెప్పి జంతువులను నీ వద్దకు తీసుకుని వస్తాము. వాటిని చంపిన పిదప మా నలుగురికీ కొంత భాగం ఆహారాన్ని ఇచ్చి మిగిలింది నువ్వు తినాలి'' అన్నాయి నక్కలు.

నాకు సమ్మతమే అంగీకరించాడు మృగరాజు.

ఆ రోజు నుండి రోజుకో జంతువుకు మాయమాటలు చెప్పి సింహం వద్దకు నక్కలు తెచ్చేవి. సింహం ఆ జంతువుపై పడి పీక కొరికి చంపేసి మెత్తటి మాంసాన్ని తినేసి కేవలం ఎముకల్ని మాత్రమే నక్కలకు మిగిల్చేది. కొంతకాలం ఆ ఎముకలనే నక్కలు తిన్నాయి. మంచి మాంసం సింహం తిని ఎముకలను తమకు మిగల్చడం నక్కలకు నచ్చలేదు. వాటికి బాగా కోపం వచ్చింది. తమ వల్లే సింహానికి ఆహారం దొరుకుతుందని భావించి తల పొగరు తలకెక్కించుకున్నాయి. ఇతర జంతువులను మాయమాటలు చెప్పి సింహానికి ఆహారంగా అందించి పాపం చేస్తున్న సంగతిని నక్కలు మరిచిపోయాయి. తామెంతో ఉత్తమోత్తములని భ్రమలో జీవిస్తున్నాయి.

''మేము ఆహారంలో భాగాన్ని కోరాము. కానీ ఈ సింహం తాను తినగా మిగిలిన ఎముకల్ని మాత్రమే మాకు ఇస్తుంది. దీని అంతు తేల్చాలి'' అని నక్కలు తన పొగరుతో ప్రగల్భాలు పలికాయి.

దీన్ని చావ గొట్టిందాకా నాకు మనశ్శాంతి లేదు అంది ఒక నక్క. మనం జంతువులన్ని తేవడం వల్లనే దీనికి ఆహారం లభిస్తుంది. దీన్ని నాశనం చేసిందాకా నాకు తృప్తి లేదు అంది ఇంకో నక్క.

చాటుగా ఉన్న సింహం ఈ మాటలు విని ఇప్పుడు నేను మీ అంతు చూస్తాను అంటూ నక్కలను వెంబడించింది.

చాలా దూరం నక్కలు పరుగెత్తాయి. అయినా సింహం వాటిని వెంబడించింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నక్కలు పరుగెత్తాయి. శరవేగంతో పరుగెత్తే నక్కలు గమనించక ప్రాచీన కోట గోడ ప్రక్కనే శత్రువుల నుండి రక్షణార్థం నిర్మించిన పది అడుగుల కందకంలో పడిపోయాయి. నీళ్లలో పడటం వల్ల వాటికి దెబ్బలు తగలలేదు. సింహం కూడా అంతే వేగంతో పరుగెత్తుకొని వచ్చి కందకంలో పడింది. అన్నీ ఈదుకుంటూ వెళ్లి చిన్నపాటి మట్టి దిబ్బ ప్రదేశానికి చేరాయి. చుట్టూ పది అడుగుల గోడ ఉండటంతో అవి పైకి రావడానికి అవకాశం కలుగలేదు. కోపంతో రగిలి పోయిన సింహం నక్కలను పీక కొరికి చంపేసింది. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు ప్రభుత్వ అధికారులు దృష్టికి ఈ సంఘటన గురించి తెలియజేశారు. వాళ్లు మందీ మార్బలంతో వచ్చి సింహాన్ని బంధించి జంతు ప్రదర్శనశాలకు తరలించాయి. తల పొగరుతో నక్కలు ప్రాణాలు కోల్పోగా, సింహం మిగిలిన జీవితాన్ని జంతు ప్రదర్శనశాలలో జీవచ్ఛవంలా గడిపింది.

- షేక్ అబ్దుల్ హకీం జాని

అరుణాచల్ ప్రదేశ్‌లో మొదటి సూర్య కిరణాలు



పిల్లలూ! మన దేశంలో మొట్ట మొదటిసారిగా సూర్య కిరణాలు పడే ప్రాంతం ఎక్కడో మీకు తెలుసా? అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిరోజు మొట్టమొదటి సూర్యకిరణాలు పడతాయని శాస్త్రవేత్తలు చాన్నాళ్ల క్రితమే కనుగొన్నారు. ఈ విషయం చాలామందికి తెలియదు. ఈ అపురూప దృశ్యాన్ని చూడటానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు డాంగ్ పట్టణానికి వస్తున్నారు. డాంగ్ అనేది అండమాన్, నికోబార్ ఐలాండ్స్ వద్ద ఉంది. చైనా, మయన్మార్ మధ్య ఉంటుంది. సముద్ర మట్టానికి 1,240 మీటర్ల ఎత్తులో ఉంది. ఇక్కడికి రావడానికి రోడ్డు మార్గం లేదు. కనీసం బైక్ మీద కూడా చేరుకోలేం. ఇంత అందమైన దృశ్యాన్ని చూడాలంటే కొంత కసరత్తు చేయాల్సిందే మరి. ఈ సంవత్సరం జనవరి 5వ తేదీన(శనివారం) సూర్యోదయం టైమింగ్స్ గూర్చి తెలుసుకోవాలనుకుంటున్నారా? ఉదయం ఐదుగంటల 54 నిమిషాలకు సూర్యోదయం అలాగే సూర్యాస్తమయం నాలుగు గంటల 25 నిమిషాలకు ఉంది.





పక పక

టైం ఎంతయ్యిందో చూడు




సన్నీ: ఇంట్లోవాళ్లతో పెద్ద పరేషాన్ ఉంది
భూషణ్ : ఎందుకు?
సన్నీ: వాళ్లకి గడియారంలో టైమ్ చూడటం కూడా రావడం లేదు
భూషణ్ : అంటే?
సన్నీ: పొద్దు పొద్దున్నే నన్ను జబర్దస్తీ లేపుతారు. ఒరేయ్ నిద్రలే, చూడు టైం ఎంతయ్యిందో చూడు అంటారు

ప్లాన్ ఏంటి?




నిఖిల్‌కాంత్ ఎయిర్‌టెల్ ఆఫీస్‌కి ఫోన్ చేశాడు.
నిఖిల్ కాంత్: నా ఫోన్ బిల్లు చాలా ఎక్కువగా వచ్చింది ఇంతలా నేను మాట్లాడనే లేదు
ఎయిర్‌టెల్ ఆఫీస్ ఉద్యోగి: సరే మీ ప్లాన్ ఏంటి?
నిఖిల్ కాంత్: ఇప్పుడైతే మార్కెట్‌కి వచ్చాను సాయంత్రం డిన్నర్‌పార్టీ ఉంది వెళ్లాలి. మరి మీ ప్లాన్ చెప్పండి.

బ్రతికిపోయింది



రవి: నేను అరెస్ట్ అవబోతున్నాను.
నర్సింహ: ఎందుకు నువ్వేం చేశావు?
రవి: నేను నా భార్య నెత్తిమీద కట్టెతో గట్టిగా కొట్టాను.
నర్సింహ: అయితే పాపం ఆమె చచ్చిపోయిందా
రవి: లేదు బ్రతికిపోయింది. ఇప్పుడామె నన్ను చంపేస్తుంది.

రజనీకాంత్



రజనీకాంత్ ఫోన్ చేశాడు
రజనీకాంత్: హల్లో నేను రజనీకాంత్ మాట్లాడుతున్నాను
తేజ: అవును నాకు తెలుసు. చెప్పండి
రజనీకాంత్: నీకెలా తెలుసు. నేను రజనీకాంత్ అని
తేజ: నా మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ అయింది భాయ్
మొబైల్ స్విచ్ఛాఫ్ అయితే కాల్ వచ్చిందంటే రజనీకాంత్ అని అర్థం కదా!

బంగారు పలుకు



గొప్ప పనులు చెయ్యాలని నాకూ ఉంటుంది. కానయితే ముందుగా చిన్న పనులు పూర్తి చెయ్యాలి కదా! గొప్ప గొప్ప వాళ్లు సాధించిన గొప్ప కార్యాల వల్ల ఈ ప్రపంచం ఎంత ముందుకి నడుస్తుందో, నాలాంటి చిన్నవాళ్లు అనేకులు చేసే పనుల వల్ల కూడా అంతే ముందుకు నడుస్తుంది

- హెలెన్ కెల్లర్

రంగేసుకోండి



ఇక్కడ ఉడతలు ఉన్నాయి. మీ ఇష్టం వచ్చిన రంగులు వేసుకుని బొమ్మను హుషారెత్తించండి.

జనరల్ నాలెడ్జ్




దేశంలో అతిపెద్ద బ్రిడ్జి


దేశంలో అతిపెద్దదైన బ్రిడ్జి అస్సాం అరుణాచల్ రాష్ట్రా లను కలుపుతూ నిర్మించారు. బ్రహ్మపుత్ర నది మీద ఈ వంతెన నిర్మాణం జరిగింది. చైనాకు సరిహద్దు ప్రాంతంలో ఇటువంటి బ్రిడ్జి నిర్మాణం జరగడం హర్షణీయం.

అరుణాచల్ ప్రదేశ్ నుంచి అస్సాం వెళ్లాలంటే గతంలో దూరం ఉండేది. కానీ ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఈ దూరం బాగా తగ్గింది. దాదాపు నాలుగు గంటల వరకు సమయం ఆదా అవుతుంది. దీన్ని బోగిబిల్ బ్రిడ్జి అని అంటారు. 1997లో ప్రధాని దేవగౌడ ఈ బ్రిడ్జికి పునాది రాయి వేశారు. అటల్ బిహారి వాజ్‌పేయి దీన్ని ప్రారంభించారు.

120 ఏళ్ల వరకు బ్రిడ్జికి ఎటువంటి ఢోకాలేదు. ఐదువేల తొమ్మిది వందల కోట్ల రూపాయల ఖర్చుతో దీన్ని నిర్మించారు. అనుకున్నదానికంటే ఈ బ్రిడ్జి నిర్మాణఖర్చులు మూడు రెట్లు పెరిగిపోయాయి. ప్రపంచంలో ఇటువంటి బ్రిడ్జిలు అరుదుగా ఉన్నాయి.



స్లిప్పరీ కార్డ్ బోర్డు




కావాల్సిన పదార్థాలు
- ఒక కాఫీ మగ్
- ఒక చిన్న కార్డ్‌బోర్డ్ ముక్క
- ఒక రబ్బర్ బాల్

ఇలా చేయాలి

1. కాఫీ మగ్‌ని టేబుల్ మీద ఉంచాలి. దీనిమీద కార్డ్‌బోర్డ్ ముక్కను పెట్టాలి. మళ్లీ దీనిమీద రబ్బర్‌బాల్‌ని పెట్టాలి.
2. ఇప్పుడు నెమ్మదిగా కార్డ్‌బోర్డ్ ముక్కని లాక్కోవాలి. ఏం జరుగుతుందో చెప్పుకోండి. బాల్ క్రింద పడిపోతుంది.
3. ఈసారి మాత్రం కార్డ్‌బోర్డ్ ముక్క మీద రబ్బర్ బాల్ పెట్టాలి.
4. కార్డ్‌బోర్డ్ ముక్కను చటుక్కున మీ చూపుడువేలుతో చాలావేగంగా కొట్టాలి.

పరిశీలించండి. ఈ సారి రబ్బర్‌బాల్ నేలమీద పడలేదు. కప్పులో పడిపోయింది.



ఓ సారి ఆలోచించండి

రబ్బర్ బాల్ కప్పులో పడిపోవడానికి కారణమేంటో తెలుసుకుంటే చాలా సింపుల్ ఫార్ములా ఉందని మనకర్థమవుతుంది. మీరెప్పుడైనా న్యూటన్ సైంటిస్ట్ గూర్చి విన్నారా? అయితే వినండి. న్యూటన్స్ ఫస్ట్ లా మోషన్ ప్రకారం ఒక విషయం అర్థం చేసుకోవాలి. నిలకడగా ఉన్న రబ్బర్‌బాల్ నిలకడగానే ఉండటానికి ప్రయత్నిస్తుంది. అది బయటినుంచి ఒత్తిడి లేనప్పుడే. మీరు కారులో ప్రయాణిస్తున్నారనుకోండి. అదే స్పీడుతో మరో కారు మీ పక్క నుంచి వెళుతుంది అనుకోండి. కారు స్పీడు ఎంతో తెలుసుకోవడం కష్టం. ఎప్పుడైతే సడెన్‌గా బ్రేక్ వేస్తే కారు ఆగిపోతుంది. కానీ మీరు మాత్రం కొంచెం ముందుకు వెళతారు. సీట్ బెల్ట్ పెట్టుకుంటే మరీ ముందుకు వెళ్లకుండా ఆగిపోవచ్చు. ఎప్పుడైతే కార్డ్‌బోర్డ్ ముక్క నెమ్మదిగా కదిపితే మాత్రం రబ్బర్‌బాల్

2నెమ్మదిగా కదులుతుంది. రబ్బర్‌బాల్‌కి కార్డ్‌బోర్డ్‌కి మధ్య ఒకలాంటి ఒత్తిడికి గురై రబ్బర్‌బాల్ కార్డ్‌బోర్డ్ ముక్క రెండూ ఒకేసారి కదులుతాయి.

కార్డ్‌బోర్డ్ ముక్కను వేగంగా చూపుడువేలుతో కొడితే కార్డ్‌బోర్డ్ ముక్క క్రింద పడిపోతుంది. కానీ కార్డ్‌బోర్డ్ ముక్క మీద ఉన్న బాల్ మాత్రం నేరుగా కప్పులో పడిపోతుంది. రబ్బర్‌బాల్ మీద ఉన్న గురుత్వాకర్షణశక్తి(గ్రావిటీ) ఎక్కువై రబ్బర్‌బాల్ క్రిందే ఉన్న కప్పులో పడిపోతుంది.



పదాల అల్లిక (పజిల్)

1	ప		ప	
2	చ		చ	
3	ట		ట	
4	గ		గ	
5	ద		ద	
6	ట		ట	
7	ద		ద	
8	త		త	
9	జ		జ	
10	గ		గ	
11	గ		గ	
12	వ		వ	

పిల్లలూ... ఈ రోజు పదాల అల్లికలో ఇస్తున్న పదాల్లో ఒక గమ్మత్తు ఉంది. ఇవన్నీ నాలుగు అక్షరాలున్న పదాలే అయినా...మొదటి రెండు అక్షరాల పదమే తిరిగి మరోసారి వస్తుంది. గళ్లలో మొదటి మూడవ అక్షరాలు ఉన్నాయి...మీరు రెండు నాల్గవ అక్షరాలను నింపండి. ఈ రెండు గళ్లల్లో ఒకే అక్షరం వస్తుందని గుర్తుంచుకోండి-

ఆధారాలు

1. గట్టిగా హాయిగా ఇలా నవ్వండి
2. ఇలా నడిస్తే త్వరగా గమ్యం చేరతాం... ఇలా చేస్తే పనులు త్వరగా పూర్తవుతాయి.
3. వేగంగా ఆపకుండా చదివితే ఇలా అంటారు....చప్పుడుకి కూడా ఈ పదాన్ని వాడతారు
4. భయపెడితే......ఇలా ఆడించేశారు...అంటారు
5. తలుపులను ఇలాగే గట్టిగా బాదుతాం...
6. ఆకులపైనుండి మంచు చినుకులు ఇలాగే రాల్తాయి.
7. గుండెకొట్టుకునే వేగం పెరిగితే...ఇలా అంటాం
8. ఆకాశంలో నక్షత్రాలు ఇలా మెరుస్తాయి
9. ముత్యాలు కిందపడితే... ఇలా రాలాయంటారు.
10 టైమ్ అయిపోతుంటే...ఏ పనయినా ఇలాగే చేస్తాం
11. చలికి ఇలాగే వణుకుతాం...ఒక భారీ జంతువు పేరు కూడా ఇందులో ఉంది.
12 ఆపకుండా ఏడ్చే ఏడుపుని ఇలా అంటారు.

నిర్వహణ: వి. దుర్గ

ఒక భాషకు మాత్రమే పరిమితం కాను

- కైరా అద్వాని



నా సినీ కెరీర్‌లో ఇంత పెద్ద మాస్, కమర్షియల్ సినిమా చేయడం ఇదే తొలిసారి అని అందాల భామ కైరా అద్వాని ఆనందంతో వెల్లడించింది. రామ్‌చరణ్‌కు జోడీగా ఆమె నటించిన చిత్రం వినయ విధేయ రామ. బోయపాటి దర్శకత్వంలో డి.వి.వి.దానయ్య నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో కథానాయిక కైరా అద్వాని హైదరాబాద్‌లోని పాత్రికేయులతో కొద్దిసేపు ముచ్చటించారు.

విభిన్నమైన అనుభవం

ఇప్పటివరకు నా కెరీర్‌లో కొన్ని సినిమాలు చేశాను. అయితే ఇంత పెద్ద మాస్, కమర్షియల్ సినిమా ఎప్పుడూ చేయలేదు. దాదాపు పదిహేను మంది ప్రముఖ నటీనటులతో కలిసి ఈ చిత్రం చేయడం విభిన్నమైన అనుభవం. చిత్రానికి సంబంధించి సెట్స్ పాటలు, ఫైట్స్ మొదలుకుని ప్రతీ అంశం భారీగా అనిపించింది.

పాత్ర గురించి

ఈ చిత్రంలో నా పాత్ర పేరు సీత. కుటుంబంలో అందరి ముందు వినయంగా కనిపిస్తూ...రామ్ ఏది చెబితే దానినే అనుసరిస్తుంటాను. ఇల్లు దాటి బయటకు వస్తే...పాత్రోచితంగా చాలా డామినేటింగ్‌గా ఉంటాను. రామ్‌చరణ్‌కు, నాకు మధ్య వచ్చే సన్నివేశాలన్ని చాలా ఆసక్తికరంగా ఉంటాయి. అంతేకాదు మా ఇద్దరి కెమెస్ట్రీ భలే ఉంటుంది. దీని గురించి ఎక్కువ చెప్పడం కంటే విజువల్ పరంగా తెరపై చూసి ఆనందిస్తే మరింత బావుంటుంది. స్వతహాగా డ్యాన్స్ అంటే నాకు చాలా ఇష్టం. అందుకే నటిగా మారాను. కామెడీతో పాటు మంచి డ్యాన్స్, అలాగే నటనకు మంచి అవకాశం ఉన్న ఇలాంటి సినిమాలో అవకాశం దొరికినందుకు మహదానందంగా ఉంటుంది. ఈ సినిమా కోసం రామ్‌చరణ్‌తో స్టెప్స్ వేసినపుడు అలాంటి ఆనందమే కలిగింది. నేను ఇప్పటివరకు చేసిన పాటలలో రామా లవ్స్ సీత...అనే పాట నాకు అత్యంత ఇష్టం దాదాపు 800 మంది డ్యాన్సర్లతో ఆ పాటను ఎంతో అద్భుతంగా చిత్రీకరించారు.

చక్కటి కుటుంబ కథ

దర్శకుడు బోయపాటి శ్రీను ఈ చిత్రకథను వినిపించినపుడు సినిమా చూశాననే అనుభూతి కలిగింది. చాలాకాలం తర్వాత ఒక చక్కటి కుటుంబ కథను విన్నానని అనుకున్నాను. దాంతో ఎంతమాత్రం ఆలోచించకుండానే వెంటనే సినిమాలో నటించేందుకు అంగీకరించేశాను. సహజ సిద్ధమైన అంశాలను తెరపైకి తీసుకుని రావడం వేరు. అయితే నమ్మశక్యం కాని అంశాలను కూడా నమ్మేలా చిత్రీకరణ జరపడం చాలా చాలా కష్టం. దానిని సాధ్యం చేయడం బోయపాటి లాంటి దర్శకులకే కుదురుతుంది.

క్వాలిటీకి ప్రాధాన్యమిస్తా

సినిమాలో నేను ఎంత సేపు కనిపిస్తాను. నా పాత్ర నిడివి ఎక్కువగా ఉందా? తక్కువగా ఉందా? వంటి అంశాలకు కాకుండా నా పాత్ర క్వాలిటీ పరంగా బావుందా? లేదా? అన్న అంశాలకే ప్రాధాన్యమిస్తాను. నా పాత్ర తెరపై చూసినపుడు ప్రేక్షకులు ఎలా ఫీలయ్యారన్న అంశాన్ని ఎక్కువగా ఆలోచిస్తాను.

ఏ భాష అయినా ఫర్వాలేదు

నా మటుకు నాకు ఒక భాషకు చెందిన సినిమాలకు పరిమితం కావాలని లేనే లేదు. ఏ భాషకు చెందిన సినిమా అయినా గ్లోబల్ ప్రేక్షకులకు వినోదాన్ని పంచాలన్నదే నా అభిప్రాయం. స్క్రిప్టు చాలా బావుందని అనిపిస్తే...డిజిటల్ సినిమా అయినా చేస్తాను. భరత్ అనే నేను సినిమాకు ముందు నమ్రత నన్ను వేరే సినిమాల కోసం సంప్రదించారు. అయితే అప్పుడు డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల కుదరలేదు. ఆ తర్వాత భరత్ అనే నేను అవకాశం ఎప్పుడైతే వచ్చిందో మరో ఆలోచన లేకుండా ఎలాగైనా నటించాలని అనుకున్నా.

అర్జున్‌రెడ్డి రీమేక్‌లో నటిస్తున్నా

తెలుగులో విజయవంతమైన అర్జున్‌రెడ్డి హిందీ రీమేక్ నిర్మాణంలో ఉంది. హిందీ నేటివిటికీ తగ్గట్టుగా అనేక మార్పులు, చేర్పులు చేసి ఈ రీమేక్‌ను నిర్మిస్తున్నారు. చివరి సన్నివేశాల చిత్రీకరణతో షూటింగ్‌ను ఆరంభించారు. ఢిల్లీ నేపథ్యంలో కథ సాగుతుంది అంటూ ముగించారు.

మళ్లీ ఏం మాయ చేస్తారో...



అల్లు అర్జున్

అల్లు అర్జున్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో మళ్లీ సినిమా అనగానే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వారిద్దరి కలయికలో వచ్చిన సన్నాఫ్ సత్యమూర్తి మంచి విజయాన్ని సాధించడం ఇందుకు కారణం. వైవిధ్యభరితమైన పాత్రలు చేయాలని పరితపించే కథానాయకుడిగా అల్లు అర్జున్‌కు, ఎమోషన్, వినోదం వంటి ఎలాంటి రసాన్ని అయినా అద్భుతంగా తెరపై పండించగల దర్శకుడిగా త్రివిక్రమ్‌కు పేరుంది. అలాంటి వీరిద్దరూ రెండోసారి సినిమా చేయబోతున్నారనగానే మళ్లీ ఎలాంటి మ్యాజిక్ చేస్తారోనన్న అంచనాలు ప్రేక్షకలోకంలో ఏర్పడ్డాయి. గీతా ఆర్ట్స్, హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించే ఈ చిత్రం తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో ఉంటుందన్న మాటలు పరిశ్రమలో వినిపిస్తు న్నాయి. అయితే ఇందులో వాస్తవం ఎంతవరకు ఉందో ఇంకా తెలియక పోయినప్పటికీ... సన్నాఫ్ సత్యమూర్తి కూడా ఈ తరహా నేపథ్యంలోనే వచ్చి విజయవంత మైంది. అందుకే ఆ సెంటిమెంట్‌తో ఈ నేప థ్యాన్ని ఎందుకు న్నారని పరిశ్రమలో చెప్పు కుంటు న్నారు. ఇదిలావుండ గా...సంక్రాంతి అనగానే పెద్ద పండగగా పిలుస్తారు. దీనిని పల్లెల్లో ఎంతో బాగా చేస్తారు. ఈ తడవ అల్లు అర్జున్ తమ స్వస్థలమైన పాలకొల్లులో కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతిని జరుపుకోను న్నారట. ఆ పండుగ సంబరా లు పూర్తయిన తర్వాత ఇదే నెలలో త్రివిక్రమ్ దర్శకత్వం లో మొదలయ్యే చిత్రం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం.

మణికర్ణిక నిర్మాణంలో సవాళ్లు ఎదుర్కొన్నా

- కంగనారనౌత్

మణికర్ణిక చిత్రీకరణ సమయంలో నా నుదుటికి గాయమైంది. ఎన్టీఆర్ బయోపిక్ చిత్రం కోసం క్రిష్ వెళ్లడంతో నేను దర్శకురాలిగా మారాల్సి వచ్చింది. దాంతో సినిమాను తెరకెక్కించే విషయంలో చాలా కంగారు పడ్డాను. ఇలా ఈ చిత్ర నిర్మాణంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నాను అని ఆ చిత్రం టైటిల్ పాత్రధారిణి కంగనారనౌత్ పేర్కొన్నారు. క్రిష్ జాగర్లమూడి, కంగనారనౌత్ దర్శకత్వంలో రూపొందిన మణికర్ణిక చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తెలుగు ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా కంగనారనౌత్ మాట్లాడుతూ, తెలుగులో ఇప్పుడు మాట్లాడలేను కానీ అర్థం చేసుకుంటాను. రచయిత విజయేంద్రప్రసాద్ నా కోసం ఓ మంచికథను రాస్తున్నారు. ఆ చిత్రం సమయానికి నేను తెలుగులో తప్పకుండా మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. లక్ష్మీబాయ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను ఎంతోబాగా అలరింపజేస్తుందన్న నమ్మకం ఉంది అని అన్నారు. అతిథిగా పాల్గొన్న ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ, మణికర్ణిక టైటిల్స్‌లో తెలుగువాళ్లు విజయేంద్రప్రసాద్, క్రిష్ జాగర్లమూడి పేర్లు చూసి తానెంతో గర్వించానని అన్నారు. ఎన్టీఆర్ బయోపిక్ అవకాశం క్రిష్‌కు రాగానే....ఆ సినిమా చేయమని మనస్ఫూర్తిగా చెప్పిన మంచి నటి కంగనా. అంతేకాదు సినీ పరిశ్రమలో మీటూ అన్యాయాలను నిలదీసే వీర వనిత అయిన కంగనాను అందరూ అభినందించాలి అని అన్నారు.

రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ, కంగనా నూతన చిత్రం కోసం ఓ కథ రాస్తున్నాను. ఆ సినిమాకు ఆమే దర్శకత్వం వహించనున్నారు. అందులో తెలుగు భాషకు ఏదైనా అవకాశం ఉంటుందో చూడాలి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన పనులు మొదలు కానున్నాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు మామిడి హరికృష్ణ, నిర్మాత కమల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.





నాగచైతన్య
సమంత

దేర్ ఈజ్ లవ్... దేర్ ఈజ్ పెయిన్

నాగచైతన్య, సమంత జంటగా నటిస్తున్న తాజా చిత్రానికి 'మజిలి' అనే టైటిల్ నిర్ణయించారు. 'దేర్ ఈజ్ లవ్... దేర్ ఈజ్ పెయిన్' అనేది ఉప శీర్షిక. 'నిన్ను కోరి' ఫేమ్ శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. వైజాగ్ నేపథ్యంలో కథనం జరుగుతుంది. దివ్యాంశ కౌశిక్ మరో హీరోయినగా నటిస్తోంది. రావు రమేష్, పోసాని కృష్ణమురళి, సుబ్బరాజు కీలక పాత్రధారులు. గోపీ సుందర్ సంగీతం, విష్ణు వర్మ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. సాహు గరపాటి, హరీష్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

అప్పుడు అమిర్... ఇప్పుడు షారుక్

సినిమాలు చేతులు మారడం సహజమే. బాలీవుడ్‌లో ఇలాంటివి తరుచూ జరుగుతూనే ఉంటాయి. అయితే స్టార్ హీరోల సినిమాలు చేతులు మారితేనే ఆసక్తికరంగా ఉంటుంది. తాజాగా ఇలా అమిర్ షారుక్ చిత్రాల మధ్య జరిగింది. ఆ సినిమానే రాకేష్ శర్మ జీవిత కథా చిత్రం. ఈ చిత్ర రచయిత రాజబలి ఆమిర్‌కు మంచి మిత్రుడు. దాంతో కథ సిద్ధమయ్యాక ఆమిర్‌కు వినిపించాడు. సారే జహాసే



అచ్ఛా పేరుతో చెప్పిన ఈ కథ బాగా నచ్చింది. అయితే థగ్స్ ఆఫ్ హిందూస్థాన్, మహాభారత అనే రెండు చిత్రాలకు ఎక్కువ కాలం డేట్స్ ఇచ్చాడు దాంతో రాకేష్ శర్మ బయోపిక్ చేయడం ఆమిర్ వల్ల కాలేదు. దాంతో తన మిత్రుడు షారుక్‌కు ఫోన్ చేసి కథ వినమని చెప్పాడు. కథ విన్న షారుక్ అద్భుతంగా ఉందంటూ మెచ్చుకున్నాడు. ఈ సినిమా చేస్తాననీ మాటిచ్చాడు. దాంతో తొలి భారతీయ వ్యోమగామి రాకేష్ శర్మ జీవిత కథా చిత్రం షారుక్‌కు దక్కింది. సెల్యూట్ అనే పేరును ఖరారు చేశారు. ఈ చిత్రానికి సిద్దార్థ్ రాయ్ కపూర్, రోనిత్ స్క్రీన్‌వాలా నిర్మాణ బాధ్యతలు వహిస్తుండగా...మహేష్ మతాయి దర్శకత్వం వహిస్తున్నారు. భూమి ఫడ్నేకర్ నాయికగా ఎంపికైనట్లు సమాచారం. ఫిబ్రవరి నుంచి సెట్స్ మీదక ు వెళ్లనుందీ చిత్రం.



మోదీ బయోపిక్‌కు సన్నాహాలు

బయోపిక్ చిత్రాల ట్రెండ్ అప్రతిహతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్‌ను వెండితెరకెక్కించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ విషయాన్ని ప్రముఖ సినీ ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ సోషల్‌మీడియాలో ట్వీట్ చేశారు. ఒమంగ్ కుమార్ దర్శకత్వంలో సందీప్‌సింగ్ ఈ చిత్రాన్ని నిర్మించనుండగా...మోదీ పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ నటించనున్నారు. సాధారణ స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి...ఆ తర్వాత ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన మోదీ జీవితచరిత్రను సినిమాగా రూపొందిస్తే...ఎంతో స్ఫూర్తిగా ఉంటుందని భావించి ఈ చిత్రం రూపకల్పనకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ నెల 7న ఫస్ట్‌లుక్‌ను విడుదలచేసి...ఇదే నెల రెండోవారంలో చిత్రం షూటింగ్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం.

యదార్థ కథతో...

రక్షిత్ (లండన్ బాబులు ఫేమ్), నక్షత్ర జంటగా నటిస్తున్న చిత్రం 'పలాస 1978'. తమ్మారెడ్డి భరద్వాజ సమర్పకులు. కరుణ కుమార్ దర్శకత్వంలో అప్పారావు బెల్లన, అట్లూరి వరప్రసాద్ నిర్మిస్తున్నారు.

దర్శకుడు మాట్లాడుతూ "యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిస్తున్నాం. రచన, దర్శకత్వం విభాగాల్లో పనిచేసిన నేను దర్శకునిగా పరిచయం అవుతున్నాను" అని చెప్పారు.

"ఫిబ్రవరి 9న చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టు" నిర్మాతలు తెలిపారు. "పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లో చిత్రీకరణతో పాటుగా నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకునే తొలి చిత్రమిది. ప్రముఖ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ గారు ఈ చిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు" అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం: రఘు కుంచె, ఛాయాగ్రహణం: విన్సెంట్ అరుల్, ఫైట్స్: రామ్ సుంకర.



రక్షిత్
నక్షత్ర